ప్రారంభోత్సవ ఆఫర్
జనవరి 19 - ఫిబ్రవరి 28
అన్ని బంగారు నగలపై మార్కెట్ కంటే మా తక్కువ తరుగులో ఇంకా 2% తగ్గింపు
వజ్రాభరణాలు క్యారెట్‌కు రూ. 6000 తగ్గింపు
1 Carat = 200 Milligrams
బంగారు నాణేలు: 0% తరుగు
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

www.visalaandhra.com
స్థాపితం : 1952

విశాలాంధ్ర

VISALAANDHRA Regd No.VJ/042/2021-23
అక్షరాక్షరం అభ్యుదయం

ఆదివారం 19-1-2025 | హైదరాబాద్ ప్రచురణ | Simultaneously published from Hyderabad, Vijayawada, Visakapatnam, Tirupathi, Kurnool, Karimnagar, Khammam | సంపుటి : 09, సంచిక : 118 పేజీలు : 8, వెల: రూ.6.00

ప్రారంభోత్సవ ఆఫర్
జనవరి 19 - ఫిబ్రవరి 28
అన్ని బంగారు నగలపై మార్కెట్ కంటే మా తక్కువ తరుగులో ఇంకా 2% తగ్గింపు
వజ్రాభరణాలు క్యారెట్‌కు రూ. 6000 తగ్గింపు
1 Carat = 200 Milligrams
బంగారు నాణేలు: 0% తరుగు
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

57th SHOWROOM

మీ ఆశీస్సులతో హన్మకొండ, వరంగల్‌లో !

Lalithaa®
బంగారం • వజ్రం • వెండి

బ్రహ్మాండమైన ప్రారంభోత్సవం

ఇకపై వరంగల్‌లో అధిక తరుగులో నగలు కొని డబ్బులు వృధా చేయకండి!

లలితాలో తక్కువ తరుగుకే నగలు కొని లబ్ధి పొందండి!

ఈరోజు (19-01-2025) ఉ॥ 9.30 గం.లకు

3-1-424, రాయ్‌పుర హన్మకొండ మెయిన్‌రోడ్. ఫోన్: 89258 48144 / 45

స్వాగతం.. సుస్వాగతం!

— షోరూంను ప్రారంభించువారు —

శ్రీమతి. కడియం కావ్య గారు,
ఎంపీ, తెలంగాణ.

శ్రీ. నాయిని రాజేందర్ రెడ్డి గారు,
ఎమ్మెల్యే, వరంగల్ వెస్ట్.

శ్రీమతి. గుండు సుధారాణి గారు,
మేయర్, వరంగల్.

శ్రీ. తోట వేంకటేశ్వర్లు గారు,
వార్డు కార్పొరేటర్, హన్మకొండ.

కాస్త వినండి.. రెండు ముక్కలు మీతోటి..!

వరంగల్, హనుమకొండ మరియు చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు నమస్కారం. ఈ సంతోషకరమైన సమయంలో మీ కుటుంబ సభ్యుడిగా మీతో రెండు ముక్కలు చెప్పాలనుకుంటున్నా. మీకే తెలుసు బంగారం అంటే సాధారణమైన విషయం కాదు. నగలు కొనేటప్పుడు చాలా జాగ్రత్త అవసరం. అచ్చొచ్చిన చోటని, ఎన్నో సంవత్సరాలుగా ఒకే చోట కొంటున్నామనే ఉద్దేశంతో అధిక ధరకు, అధిక తరుగుకు నగలు కొనడం కరెక్టు కాదు. నేను పేదరికంలో పుట్టి పెరిగినందువల్ల డబ్బు విలువ నాకు బాగా తెలుసు. ఎన్నో ఏళ్లపాటు కష్టపడి సంపాదించిన డబ్బుతో మనం నగలు కొంటున్నాం కదండి. మరి అలాంటి డబ్బును వృథా చేయవచ్చా? తెలివైన నిర్ణయంతో నగలు కొనండి.

లలితా జ్యువెల్లరిలోనే నగలు కొనాలని చెప్పడం లేదు. లలితాలో మీకు నచ్చిన నగకు ఎస్టిమేట్ స్లిప్, ఫొటో తీసుకోండి. నాలుగైదు షోరూంలలో ధరలు పోల్చండి. ఎక్కడ ధర తక్కువో అక్కడే కొనండి. ఇలా పోల్చిచూడమని ఇతర నగల షోరూంలు చెప్పిన దాఖలాలు ఉన్నాయా?.. అదే మా పారదర్శకత ! వరంగల్, హనుమకొండ ప్రజలతో నాకు మరింత అనుబంధం ఉంది. తెలుగుతనం ఉట్టిపడే ఈ ప్రాంతంలో మా కొత్త షోరూంను ప్రారంభించడం ఆనందంగా ఉంది. సుస్వాగతం!

డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్

ప్రారంభోత్సవ ఆఫర్

జనవరి 19 - ఫిబ్రవరి 28

అన్ని బంగారు నగలపై
మార్కెట్ కంటే మా తక్కువ తరుగులో ఇంకా **2%** తగ్గింపు

వజ్రాభరణాలు
క్యారెట్‌కు రూ. **6000** తగ్గింపు
1 Carat = 200 Milligrams

బంగారు నాణేలు: **0%** తరుగు

ధరలు పోల్చండి!

నగల ధరలు కంపేర్ చేసేటప్పుడు ఈ డిజైన్ అలా ఉంది.. పనితనం ఇలా ఉంది.. అని మార్కెట్‌లో తికమక పెడుతున్నారా? లలితా జ్యువెల్లరిలో మీకు నచ్చిన నగకు ఎస్టిమేట్ స్లిప్ తీసుకోండి. ఆ నగను మొబైల్‌లో ఫొటో కూడా తీసుకోండి. రెండింటిని పెట్టుకుని నాలుగైదు షోరూంలలో కంపేర్ చేయండి. ఎక్కడ ధర తక్కువగా ఉంటే.. అక్కడే కొనండి!

లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

వరంగల్ • మిర్యాలగూడ • నిజామాబాద్
హైదరాబాద్: సోమాజిగూడ | దిల్‌సుఖ్‌నగర్ | కూకట్‌పల్లి | చందానగర్ | సుచిత్రా సర్కిల్
లక్షలాది డిజైన్లు! | Customer Care: 90 99 999 916 | BIS 916 హాల్‌మార్క్
www.lalithaajewellery.com

చిట్టి గోపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన చాడ

విశాలాంధ్ర - హుస్నాబాద్ : సీనియర్ జర్నలిస్ట్ చిట్టి గోపాల్ రెడ్డి అకాల మరణం కుటుంబానికి తీరని లోటు అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాల్ రెడ్డి పందిల్ల గ్రామంలో వివేకానంద పాఠశాలలను నడుపుతూ, సమాజ చైతన్యం కోసం జర్నలిస్ట్‌గా మంచి పేరు సంపాదించుకున్నారని తెలిపారు. తన పాఠశాలలో అనేకమంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించి, ఉన్నత శిఖరాలకు పంపించిన విద్యావంతుడన్నారు. చిట్టి గోపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్, సీపీఐ సీనియర్ పార్టీ నాయకులు అందే స్వామి, తేరాల సత్యనారాయణ, ఐలేని సంజీవరెడ్డి, జాగిరి సత్యనారాయణ, గూడెం లక్ష్మి, అందే చిన్న స్వామి, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత : ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర - కొత్తగూడెం క్రైమ్: ఒరిస్సా నుంచి ఉత్తరప్రదేశ్ బాండా జిల్లాకు కారులో అక్రమంగా రవాణా చేస్తున్న 31.06 కేజీల గంజాయిని శనివారం భద్రాచలం సమీపంలో ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు పట్టుకున్నారు. ఇన్నోవా కార్లో భాండా జిల్లాకు చెందిన అంజనీ కుమార్, సంజీవ్ కుమార్, అనే ఇద్దరు వ్యక్తులు కారులో గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం మేరకు ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు భద్రాచలం చెక్పోస్ట్ వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో మధ్యప్రదేశ్‌కు చెందిన కారును నిలిపి తనిఖీలు చేయగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. గంజాయితోపాటు కారు, రెండు సెల్‌ఫోన్లు స్వాదినం చేసుకున్నారు. గంజాయిని పట్టుకున్న ఎన్ఫోర్స్మెంట్ సిఐ సిహెచ్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ ఎంఏ కరీం, కానిస్టేబుల్స్ సుధీర్, వెంకటేశ్వర్లు, హరీష్, విజయ్, ఆనంద్, హనుమంతు, ఉపేందర్లను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలహాసన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డిలు అభినందించారు.

గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర - ములుగు జిల్లా బ్యూరో : గణతంత్ర దినోత్సవ వేడుకలకు అంగరంగ వైభవంగా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఆర్డిఓ వెంకటేష్‌లతో కలసి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని వాటికి సంబంధించిన సందేశాలను, స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ గోపాలరావు, డిపిఓ దేవ్ రాజ్, సిపిఓ ప్రకాష్, డిసి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేని, జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డి సి ఓ సర్దార్ సింగ్, డి డబ్లూఓ శిరీష, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దాతలు ఆదుకోండి.. అధికారులు స్పందించండి

విశాలాంధ్ర - పినపాక : పినపాక మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కులపగిరి రాజేష్ తన ఎడమ కాలును కోల్పోయాడు. డాక్టర్లు 85 శాతం అవిటివాడుగా సదరన్ సర్టిఫికెట్ కూడా మంజూరు చేశారు. తన కొడుకు ఏడేళ్ల హిమకేష్ మరుగుజ్జు. కొడుకు శారీరక ఎదుగుదల లేదని నిర్ధారించిన డాక్టర్లు 50 శాతం సదరన్ సర్టిఫికెట్ మంజూరు చేశారు. కాగా రాజేష్ తన ఎడమకాలును కోల్పోవడంతో కుటుంబం మొత్తం దిక్కుతోచని స్థితిలో వుంది. పూట గడవడమే కష్టంగా మారిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. అధికారులు స్పందించి తనకు మూడు చక్రాల ఎలక్ట్రిక్ బండిని అందించాలని వేడుకుంటున్నాడు. సీతారాంపురంలో తనకు గల ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, తనకు తన కొడుకుకి పెన్షన్ మంజూరు చేసి తన కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ సంక్షేమ సమితి అధ్యక్షులు మహమ్మద్ బషీరుద్దీన్ కుటుంబ పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి 25 కిలోల బియ్యం, కొంత నగదును సహాయంగా అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. దాతలు ఎవరైనా ఉంటే వారి కుటుంబానికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు.

ఫిబ్రవరి 7న హలో మాదిగ ఛలో హైదరాబాద్

విశాలాంధ్ర - ములుగుజిల్లా బ్యూరో : ఎస్సీల వర్గీకరనే ఏకైక లక్ష్యం అని యంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ తెలిపారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్లో హలో మాదిగ, చలో హైదరాబాద్, ఫిబ్రవరి 7న వెయ్యి గొంతులు,లక్ష డప్పుల సంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం కోసం సన్నాక సదస్సు యంఎస్పి జిల్లా అధ్యక్షులు మడిపెల్లి శ్యాంబాబు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా కృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం సాగుతున్న పోరాటంలో భాగంగా ఫిబ్రవరి 7న హైదరాబాద్లో నిర్వహించే వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా నుంచి ప్రతి ఒక్కరు డబ్బుతో తరలిరావాలని పిలుపునిచ్చారు.ఇందుకోసం ఎస్సీ వర్గీకరణ డిమాండ్‌తో మూడు దశాబ్దాల రాజీలేని పోరాటా న్ని నిర్వహించామని గుర్తు చేసారు. చతిస్గడ్ రాష్ట్ర ఇంచార్జ్, జాతీయ నాయ కులు ఇరుగు పైడి, బుర్రి సతీష్ మాదిగ, గోల్కొండ బుచ్చన్న, రేలా కుమార్ మాదిగ, రావుల శంకర్ పటేల్, జిల్లా నాయకులు వావిలాల స్వామి మాదిగ, గజ్జల ప్రసాద్ మాదిగ, జిల్లా అధ్యక్షులు పుల్లూరి కర్ణాకర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు పేరాల బలరాం మాదిగ, వావిలాల సాంబాశివరావు మాదిగ, కడపా క శ్యామ్ మాదిగ, మరాతి రవీందర్ మాదిగ,గుగ్గిళ్ల సురేష్ మాదిగ, తోకల రాంబాబు మాదిగ, మండల అధ్యక్షులు కోతి కార్తీక్, దూడపాక రాజు మాదిగ, చంటి, కడారి కిరణ్ మాదిగ, ఎనగందుల మొగిలి, కొయ్యడ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఇంటి తలుపులకు యాంటీ తెఫ్ట్ అలారం వాడండి

విశాలాంధ్ర ప్రతినిధి-పెద్దపల్లి,సింగరేణి: ఇటీవల దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఇంటి తలుపులకు ఆన్టీ తెఫ్ట్ అలారం వాడుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఐ.శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ అలారంపైన ప్రజలకు అవగాహన కల్పించారు. దొంగ లెవరైనా తలుపు తెరిస్తే పెద్ద శబ్దంతో అవి మోగుతాయని వివరించారు. తద్వారా దొంగతనం చేయడానికి వచ్చిన వ్యక్తి భయపడి తన ప్రయత్నం విరమించుకుంటాడన్నారు. నేరాల నియంత్రణలో సాంకేతికత అవసరాన్ని ప్రజలు గుర్తించి వినియోగించుకోవాలని కోరారు. ధర విషయానికొస్తే కంపెనీ బట్టి రూ.300 నుంచి రూ.500లో అందుబాటులో దొరుకుతాయని అన్నారు.

రైతులు ఆదాయం వచ్చే పంటలు వేయాలి

మంత్రి పొన్నం ప్రభాకర్

విశాలాంధ్ర - హుస్నాబాద్ : రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆదాయం వచ్చే పంటలను పండించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు వెన్నుదన్నుగా నిలుస్తుందని, ప్రతి రైతు సహకార సంఘాల్లో సభ్యుడిగా చేరాలని చెప్పారు. మార్క్ ఫెడ్ చైర్మన్‌గా పని చేసినప్పుడు సంఘాల బలోపేతానికి కృషి చేశానని గుర్తు చేశారు. వ్యవసాయ రంగంలో అవినీతికి తావు లేకుండా విత్తనాలు, ఎరువులను అందిస్తున్నామని చెప్పారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. రూ. 2లక్షల పైన రుణాలు తీసుకున్న రైతులకు షెడ్యూలు ప్రకటించి మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈనెల 26వ తేదీన రైతు భరోసా కింద రూ.12వేలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. మహిళలు మారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని రంగాల్లో రాణించేందుకు సాంకేతిక రంగాన్ని ఉపయోగించుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల స్కూల్ యూనిఫార్మ్స్ కుట్టేందుకు మహిళా సంఘాలకు ఇచ్చామని, నెట్ ద్వారా శిక్షణ తీసుకున్న వారికి మండలాల వారిగా యూనిట్‌గా ఏర్పాటు చేసి పనికి ఎల్పిస్తామని చెప్పారు. ఆదాయ మార్గాన్ని అన్వేషించి పని చేసుకుంటూ పోతే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని మహిళలకు పిలుపునిచ్చారు. అనంతరం శిక్షణ పొందిన 30 మహిళలకు సర్టిఫికెట్లు, కుట్టు మిషన్లు అందజేశారు. కేడిసిసి బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీవో రామ్మూర్తి, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, దేవేందర్ రావు, కోహెడ, సైదాపూర్, మార్కెట్ కమిటీ చైర్మన్లు బోయిని నిర్మల, దొంత సుధాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల అభివృద్ధితోనే దేశాభివృద్ధి

విశాలాంధ్ర - గార్ల : భారతదేశంలో 80 శాతం పైగా వున్న ఉత్పత్తి - సేవా కులాల ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధితోనే దేశాభివృద్ధి, రాజ్యాంగ సిద్ధి సాధ్యమవుతుందని ప్రముఖ న్యాయవాది, విశ్వ సమాజం వ్యవస్థాపక రాష్ట్ర నాయకులు విశ్వ జంపాల అన్నారు. శనివారం మండల కేంద్రంలో నాయీ బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ నోపా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధిపత్య, దోపిడి అగ్ర కులాల వారు పాలక వర్గాలుగా వుంటూ కింది కులాలను ఎదగకుండా అణిచి వేస్తున్నారని విమర్శించారు. సమాజానికి కావలసిన ఉత్పత్తి, సేవలను అందిస్తున్న బహుజన ఉత్పత్తి - సేవకులాల ప్రజలను అన్ని రంగాల్లో అణగదొక్కుతూ రాజ్యాంగ ఫలాలు అందకుండా అగ్రకులాలు దేశాన్ని అన్ని విధాల ఖబ్జా చేశారని ఆరోపించారు. బహుజనులను వెనకకు నెట్టి వేయడం మూలంగానే ఈ వర్గాలు అధికారానికి, ఆర్థిక అభివృద్ధికి దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గాల తీరు మారకుంటే అధికార పీడుతులుగా మారిన బహుజనులు పాలకవర్గాలపై ఏదోవొక రోజు తిరుగుబాటు జెండా ఎగురవేయడం ఖాయమని విశ్వజంపాల హెచ్చరించారు. మంగలి సంక్షేమ సంఘం గార్ల మండల అధ్యక్షులు జంపాల సతీష్, మంగళగిరి వెంకటేశ్వర్లు, మంగళగిరి మాధవరావు, మేడిపల్లి దుర్గా ప్రసాద్, మేడేపల్లి సైదులు, జంపాల శ్రీనివాస్, దూదిపాలరఘురాం పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సర్వే పూర్తి చెయ్యాలి : కలెక్టర్

విశాలాంధ్ర - కొత్తగూడెం : రాష్ట్ర ప్రభుత్వం అందించిన నాలుగు సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వేను ఆదివారం సాయంత్రం లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరెట్‌లొ అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, జెడ్పి సీఈవో, ఆర్డీవోలతొ కలిసి మండల అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. సర్వే పురోగతిపై అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల లబ్దిదారుల సర్వే ప్రక్రియను రేపు సాయంత్రం లోగా పూర్తిచేసుకుని గ్రామ సభల నిర్వహణకు సిద్ధమవ్వాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో లబ్దిదారులు కింద మహిళలను నమోదు చేయాలన్నారు. రేషన్‌కార్డ్‌లో కుటుంబ సభ్యుల పేర్లన్ని నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఎంపికను తప్పకుండా పూర్తి చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వేలో ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : కలెక్టర్

విశాలాంధ్ర జిల్లా బ్యూరో- మహబూబాబాద్: అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడానికి అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలుచేయనున్న 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం గూడూరు మండలం నక్కబండ, దామరవంచ గ్రామ పంచాయితీలలో జరుగుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, క్రొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ స్వయంగా పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను నమోదు చేయాలని అన్నారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొని వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేయాలని తెలిపారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆల్-న్యూ బీఎండబ్ల్యు ఆర్ 1300 జీఎస్ అడ్వెంచర్ విడుదల

ముంబయి: ఆల్-న్యూ బీఎండబ్ల్యు ఆర్ 1300 జీఎస్ అడ్వెంచర్‌ను భారతదేశంలో విడుదల చేశారు. ఈ అడ్వెంచర్ మోటార్‌సైకిల్ పూర్తిగా బిల్ట్-అప్ యూనిట్ (సీబీయూ)గా అందుబాటులో ఉంటుంది. డెలివరీలు ఏప్రిల్ 2025 నుంచి ప్రారంభమవుతాయి. బీఎండబ్ల్యు గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్, సీఈవో విక్రమ్ పవా మాట్లాడుతూ, అన్ని కొత్త బీఎండబ్ల్యు ఆర్ 1300 జీఎస్ అడ్వెంచర్ ప్రపంచంలో పెద్ద అడ్వెంచర్ మోటార్‌సైకిళ్లలో కొత్త బెంచ్‌మార్క్‌ని సృష్టిస్తుందన్నారు. కొత్త అడ్వెంచర్ జీఎస్, 'ది రాక్', అతిపెద్ద ట్రావెల్ ఎండ్యూరోస్ పోర్ట్‌ఫోలియోలో అధిగమించలేనిదిగా ఉంటుందని చెప్పారు. బీఎండబ్ల్యు ఆర్ 1300 జీఎస్ అడ్వెంచర్ (బేస్) ధర రూ.22,95,000గా ఉంది. ఇది మూడు ఆప్షన్ స్టైల్స్ ట్రిపుల్ బ్లాక్, స్టైల్ జీఎస్ ట్రోఫీ, 719 కరాకోరంలో అందుబాటులో ఉన్నాయన్నారు.

'మీర్‌ఖాన్‌పేట'లో పునరుద్ధరించిన ప్రాజెక్టులు ప్రారంభం

హైదరాబాద్: అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట గ్రామంలో పునరుద్ధరించిన పలు ప్రాజెక్టులను అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ డేటా సెంటర్ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ సెర్జియో లోరెయిరో, ఏషియా పసిఫిక్, మధ్యప్రాచ్యం, ఆఫ్రికా డేటా సెంటర్ ఆపరేషన్స్ డైరెక్టర్ సాజీ పీకే, ఇండియా డేటా సెంటర్ ఆపరేషన్స్ డైరెక్టర్ అదిత్య చౌదరి సమక్షంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఇక్కడ ప్రారంభించిన వాటిలో పబ్లిక్ పార్కు, వాటర్ ప్యూరిఫయర్ సిస్టమ్, పునర్నిర్మాణం చేసిన ఆరోగ్య ఉపకేంద్రం భవనాలు, స్వయం సహాయక సంఘ సమావేశ మందిరం ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు 'సెర్ప్' సహకారంతో అమెజాన్ అభివృద్ధి చేసింది. అమెజాన్ పని చేస్తున్న ప్రాంతాల్లో సమాజంపై సానుకూల ప్రభావం చూపడం దీని ప్రధాన లక్ష్యం.

ఫిబ్రవరి 6 నుంచి 9 వరకు రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

విశాలాంధ్ర బ్యూరో - కొత్తగూడెం : ఫిబ్రవరి 6 నుంచి 9 వరకు నాలుగు రోజులు కొత్తగూడెం బ్యాడ్మింటన్ పోటీలు జరగనున్నాయని సింగరేణి సంస్థ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రెటరీ గుండా శ్రీనివాస్ తెలిపారు. కొత్తగూడెంలోని హనుమాన్ బస్తీలొ గల క్లబ్‌లొ ఈ పోటీలు గుజ్జుల సుధాకర్ రెడ్డి మెమోరియల్ ఆధ్వర్యంలో టెన్త్ మాస్టర్స్ స్టేట్ లెవెల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్స్ లో భాగంగా జరగనుని ఒక ప్రకటనలొ వెల్లడించారు. శనివారం గుండా శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ మహోత్సవం జరిగినది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో అట్టహాసంగా కొత్తగూడెంలొ టోర్నమెంట్స్ నిర్వహించడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన టోర్నమెంట్స్ ఆర్గనైజర్స్ ని అభినందించారు. బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కే. సావిత్రి, ట్రెజరర్ కే. రమేష్, ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ రాసపెల్లి రాజేంద్రప్రసాద్, సాగర్ డిజిటల్ ప్రొప్రైటర్ శ్రీలక్ష్మి, డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు ఈ. రాజరాజకుమార్, ఎస్. శ్రీనివాస్, హుస్సేన్, సుధాకర్, అస్లం, బ్యాడ్మింటన్ క్లబ్ సీఈవో విక్రమ్ జయ సింహ పాల్గొన్నారు.

అజ్ఞాతాన్ని వీడండి.. జనజీవన స్రవంతిలో కలవండి : ఎస్పీ

విశాలాంధ్ర - చర్ల : మావోయిస్టులతో పాటు అన్ని లక్షలు గ్రూపులు ఆయుధాలు, అజ్ఞాతాన్ని వీడి జన జీవన స్రవంతిలో కలవాలని వారి సంక్షేమం, బాధ్యత తాము తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపునిచ్చారు. చత్తీస్గడ్ రాష్ట్రం సుక్మా జిల్లా ఎర్రపల్లి ఆర్పిసి కి చెందిన 22 మంది మావోయిస్టు పార్టీ మిలీషియా సభ్యులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపో యారు. ఈ ఏడాది కాలంలో లొంగిపోయిన వారి కుటుంబాలతోపాటు అజ్ఞాతంలో ఉన్న వారి కుటుంబాలతో చర్ల పోలీస్ స్టేషన్లో ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం ఏర్పాటు చేసారు. ఇందులో భాగంగానే చత్తీస్గడ్ రాష్ట్రం, సుక్మా జిల్లా ఎర్రపల్లి కి చెందిన 22 మంది మావోయిస్టు పార్టీ మిలీషియా సభ్యులు లొంగిపోవడం మంచి పరిణామన్నారు. ఎస్పీ తోపాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పంకజ్ పరితోష్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, కూడా పాల్గొన్నారు. గత సంవత్సర కాలంలో లొంగిపోయిన 36 మంది మావోయిస్టు పార్టీ సభ్యుల కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. గత సంవత్సరంలో జిల్లా నుండి మావోయిస్టు పార్టీలో వివిధ కేడర్లలో అజ్ఞాత జీవనాన్ని గడిపి తమముందు ఈ 36 మంది సభ్యులు లొంగిపోవడం జరిగిందన్నారు. ఇంకా జిల్లా నుండి అజ్ఞాత జీవితాన్ని గడుపుతున్న వారు కూడా లొంగిపోవాలని ఎస్పి కోరారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసిన చర్ల సీఐ రాజు వర్మ, దుమ్ముగూడెం సీఐ అశోక్, ఎస్సై నర్సిరెడ్డి, పోలీసు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

పోరుకు సిద్ధం కావాలి : ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - కొమరం భీం : కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో కార్యకర్తల సమావేశం నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో ప్రజా ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి స్థానిక ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయ్యాలి అని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో వరసంతలో ప్రజా సౌకర్యార్థం 3.5 లక్షలతో టాయిలెట్స్ నిర్మాణానికి భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు అర్షద్ హుస్సేన్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచంలోనే తొలి ఏఐ చాట్‌బాట్ 'డిజిటల్ శ్రీపాల్' ఆవిష్కరణ

ముంబయి: గ్లోబల్ ప్రొఫెషనల్ అకౌంటింగ్ కోర్సుల ప్రదాత సిమంధర్ ఎడ్యుకేషన్, సీపీఏ, సీఎంఏ, ఈఏ, ఏసీసీఏ వంటి హై-స్టేక్స్ అకౌంటింగ్, ఫైనాన్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందిన, ప్రపంచంలోని మొట్టమొదటి ఏఐ-పవర్డ్ చాట్‌బాట్ 'డిజిటల్ శ్రీపాల్'ను ప్రారంభించింది. వాట్సాప్ ద్వారా అందుబాటులో ఉండే సిమంధర్ ఏఐ చాట్‌బాట్ సంక్లిష్ట అంశాలపై తక్షణ మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. విద్యార్థులు ప్రశ్నలను పరిష్కరించడానికి, పరీక్ష ప్రశ్నలను ప్రాక్టీస్ చేయడానికి, వారి భావనాత్మక స్పష్టతను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సర్టిఫికేషన్ల కోసం సిద్ధమవుతున్న విద్యార్థులలో వ్యక్తిగతీకరించిన, నిజ-సమయ సహాయం కోసం పెరుగుతున్న డిమాండ్‌ను ఈ ఆవిష్కరణ పరిష్కరిస్తుంది.

తొలి బీఎండబ్ల్యు ఎక్స్1 లాంగ్ వీల్‌బేస్ ఆల్ ఎలక్ట్రిక్ విడుదల

ముంబయి: ఆటో ఎక్స్‌పో 2025లో బీఎండబ్ల్యు ఇండియా ఫస్ట్-ఎవర్ బీఎండబ్ల్యు ఎక్స్1 లాంగ్ వీల్‌బేస్ ఆల్ ఎలక్ట్రిక్‌ను విడుదల చేసింది. ఈ కారును నేటి నుంచి భారతదేశం అంతటా బీఎండబ్ల్యు డీలర్‌షిప్‌లలో బుక్ చేసుకోవచ్చు. 'మేడ్ ఇన్ ఇండియా'గా బీఎండబ్ల్యు నుంచి మొదటి ఎలక్ట్రిక్ వాహనంగా బీఎండబ్ల్యు ఎక్స్1 లాంగ్ వీల్‌బేస్ ఆల్ ఎలక్ట్రిక్ నిలిచింది. చెన్నైలోని బీఎండబ్ల్యు గ్రూప్ ప్లాంట్‌లో స్థానికంగా ఉత్పత్తి చేసిన బీఎండబ్ల్యు ఎక్స్1 లాంగ్ వీల్‌బేస్ ఆల్ ఎలక్ట్రిక్ ప్రత్యేకంగా ఈడ్రైవ్ 20ఎల్ డ్రైవ్‌ట్రెయిన్‌లో అందుబాటులో ఉంది. బీఎండబ్ల్యు గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్, సీఈవో విక్రమ్ పవా మాట్లాడుతూ, నేడు, బీఎండబ్ల్యు మొట్టమొదటి ఎక్స్1 లాంగ్ వీల్‌బేస్ ఆల్ ఎలక్ట్రిక్‌ను విడుదల చేయడం ద్వారా భారతీయ ప్రీమియం ఆటోమోటివ్ విభాగంలో ఒక విప్లవానికి నాంది పలికిందని చెప్పారు. భారతదేశంలో స్థానికంగా ఉత్పత్తి చేసిన ఫస్ట్-ఎవర్ ఎలక్ట్రిక్ బీఎండబ్ల్యు ఇదేనని తెలిపారు. ఇది 531 కిలోమీటర్ల పరిధి వరకు హాల్‌మార్క్‌గా ఉంటుందన్నారు.

భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో టాటా మోటార్స్ ఆవిష్కరణలు

న్యూఢిల్లీ: ప్రతిష్టాత్మక భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో (ఆటో ఎక్స్‌పో) 2025 ప్రారంభ రోజున, భారతదేశపు అతిపెద్ద ఆటో, మొబిలిటీ సొల్యూషన్స్ కంపెనీ టాటా మోటార్స్, అల్ట్రా-ఆధునిక వాహనాలు, అత్యాధునిక భావనలు, అధునాతన అగ్రిగేట్‌లు, తెలివైన డిజిటల్ సొల్యూషన్‌ల బోల్డ్ శ్రేణిని ఆవిష్కరించింది. 50కి పైగా ప్రదర్శనలతో కూడిన అతిపెద్ద ప్రదర్శనతో, టాటా మోటార్స్ వ్యక్తిగత చలనశీలత, వాణిజ్య రవాణా ప్రతి విభాగాన్ని మార్చడం కోసం తన దార్శనికతను ప్రదర్శించింది. కాంపాక్ట్ కార్లు, శక్తివంతమైన ఎస్‌యూవీల నుండి చురుకైన మినీ ట్రక్కులు, కఠినమైన హెవీ-డ్యూటీ క్యారియర్‌ల వరకుబీ టాటా మోటార్స్ భద్రతను పెంచడానికి, అసాధారణమైన పనితీరును అందించడానికి, కస్టమర్ అనుభవాన్ని పునర్నిర్వచించడానికి రూపొందించిన దాని తదుపరి తరం, గ్రీన్ మొబిలిటీ సొల్యూషన్‌లను ప్రదర్శించింది. ఈ అద్భుతమైన ప్రదర్శనలు 22 జనవరి 2025 వరకు న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లోని హాల్ నంబర్ 1లో ప్రదర్శించబడతాయి.

ఏఐలో స్థిరత్వాన్ని అభివృద్ధి చేస్తోన్న కేఎల్‌హెచ్ బాచుపల్లి

న్యూఢిల్లీ: నేటి శక్తివంతమైన ప్రొఫెషనల్ ప్రపంచంలో రాణించడానికి అవసరమైన కీలకమైన నైపుణ్యాలు మరియు జ్ఞానంతో విద్యార్థులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా కేఎల్‌హెచ్ బాచుపల్లి క్యాంపస్ ఇటీవల ఆకర్షణీయమైన వర్క్‌షాప్‌లు, నాయకత్వ అభివృద్ధి సెషన్‌ల శ్రేణిని నిర్వహించింది. ఈ కార్యక్రమాలు, అభ్యాస అనుభవాన్ని మెరుగుపరచడం, విద్యార్థులు వారి సంబంధిత రంగాలలో భవిష్యత్ ఆవిష్కర్తలు, నాయకులుగా మారడానికి సిద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం, రోబోట్రానిక్స్ క్లబ్‌తో కలిసి, తరగతి గది సిద్ధాంతం, పరిశ్రమ అభ్యాసం మధ్య అంతరాన్ని తగ్గించడానికి దృష్టి సారించి, డ్రోన్ ప్రోటోటైపింగ్‌పై ఒక లీనమయ్యే వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఈపీఐటీ రీసెర్చ్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, సీఈఓ వడ్లూరి వరుణ్ కీలకోపన్యాసం చేశారు. డ్రోన్ టెక్నాలజీ, పరిశ్రమలలో దాని పెరుగుతున్న అనువర్తనాలు, ఈ రంగంలో పురోగతిపై తన నైపుణ్యాన్ని పంచుకున్నారు.

భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో యమహా ఫ్యూచరిస్టిక్ విజన్

న్యూఢిల్లీ: ఇండియా యమహా మోటార్ (ఐవైఎం) తన ఐకానిక్ వారసత్వాన్ని, భవిష్యత్తు కోసం వినూత్న దృక్పథాన్ని ప్రదర్శిస్తూ నాలుగు దశాబ్దాల శ్రేష్ఠతను గుర్తుచేసుకుంటూ జనవరి 17 నుండి 22 వరకు నిర్వహించబడుతున్న భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో పాల్గొనడం గర్వంగా ఉందని ప్రకటించింది. బ్రాండ్ పెవిలియన్ భారతదేశ ప్రీమియం ద్విచక్ర వాహన విభాగానికి యమహా మార్గదర్శక సహకారాన్ని, మొబిలిటీ ల్యాండ్‌స్కేప్‌ను రూపొందించడంలో దాని నిబద్ధతను నొక్కి చెబుతుంది. పెవిలియన్ థీమ్, 'ఆస్పిరేషన్స్ అన్‌వెయిల్డ్ (ఆకాంక్షల ఆవిష్కరణ)', ఆవిష్కరణల పట్ల యమహా దృఢమైన నిబద్ధతను, తర్వాతి తరం భారతీయ రైడర్‌లను ప్రేరేపించడంలో యమహా అచంచలమైన అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. భవిష్యత్తు-అభివృద్ధి ఆకాంక్షలతో దాని గొప్ప వారసత్వాన్ని మిళితం చేయడంపై దృష్టి సారించడంతో, యమహా డైనమిక్ ఉత్పత్తి లైనప్, జీవనశైలి, పనితీరు, ఆవిష్కరణలను జరుపుకునే లీనమయ్యే అనుభవాల ద్వారా కస్టమర్‌లతో సన్నిహితంగా ఉండటాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.

భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో టయోటా 'హ్యాపీయర్ పాత్స్ టుగెదర్'

న్యూఢిల్లీ: టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) ఆటో ఎక్స్‌పో - ది మోటార్ షో, భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో (బీఎంజీఈ) 2025లో తన ఉత్తేజకరమైన ఉత్పత్తులు, అధునాతన సాంకేతికతలను ప్రదర్శించింది. ఇది 'అందరికీ మాస్ హ్యాపీనెస్' అనే వాగ్దానాన్ని అందిస్తూనే, కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలు. ఆకాంక్షలను తీర్చడానికి రూపొందించబడింది. బహుళ-మార్గ విధానం ద్వారా కార్బన్ న్యూట్రాలిటీని సాధించే ప్రయత్నంలో, టయోటా పెవిలియన్ భారతదేశంలో దాని సమగ్ర వ్యూహాన్ని "హ్యాపీయర్ పాత్ టుగెదర్" బ్యానర్ కింద ప్రదర్శించింది. ఇది స్థిరమైన వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం కంపెనీ ప్రపంచ నిబద్ధతకు అనుగుణంగా ఉంటుంది. బీఎంజీఈ 2025లోని టయోటా పెవిలియన్ నాలుగు ప్రత్యేకమైన జోన్‌ల చుట్టూ రూపొందింది. ప్రతి ఒక్కటి విలక్షణమైన అనుభవాన్ని అందిస్తుంది. టయోటా బహుళ-మార్గ విధానాన్ని ప్రతిబింబిస్తుంది. మల్టీ-పాత్‌వే జోన్ - డ్రైవింగ్ కార్బన్ న్యూట్రాలిటీ జోన్‌లో అధునాతన విద్యుదీకరించబడిన, ప్రత్యామ్నాయ ఇంధన సాంకేతికతలను నొక్కి చెబుతుంది. హైబ్రిడ్ జోన్ - టయోటా నిరూపితమైన హైబ్రిడ్ నాయకత్వం కన్పిస్తుంది.

హ్యుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్ ఆవిష్కరణ

గురుగ్రామ్: హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హెచ్‌ఎంఐఎల్) తాజాగా భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న హ్యుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్‌ను రూ.17.99 పరిచయ ధరతో విడుదల చేసింది. హ్యుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్ తన బోల్డ్ డిజైన్, అత్యాధునిక సాంకేతికత, విద్యుదీకరణ పనితీరు, అన్ని విధాలా భద్రతతో ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ విభాగంలో ఒక నమూనా మార్పును హామీ ఇస్తుంది. తిరుగులేనిది. అల్టిమేట్. ఇప్పుడు ఎలక్ట్రిక్ క్రెటా అనేది భారతీయ వినియోగదారులకు సాంకేతికంగా అధునాతన ఉత్పత్తులను అందించడంలో హెచ్‌ఎంఐఎల్ నిబద్ధతకు నిదర్శనం. హ్యుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్ ప్రారంభోత్సవంలో హెచ్‌ఎంఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్ అన్సూ కిమ్ మాట్లాడుతూ, క్రెటా ఎలక్ట్రిక్ హెచ్‌ఎంఐఎల్ విద్యుదీకరణ ప్రయాణంలో ఒక నిర్ణయాత్మక క్షణాన్ని సూచిస్తుందని, ప్రభుత్వ 'మేక్ ఇన్ ఇండియా' దార్శనికతకు మా నిబద్ధతను ప్రతిబింబిస్తుందని చెప్పారు. ప్రపంచ నైపుణ్యంతో, హ్యుందాయ్ మోటార్ కంపెనీఈవీ ఆవిష్కరణలో అగ్రగామిగా స్థిరపడిందన్నారు.

సామ్‌సంగ్ హెల్త్ యాప్‌లో వ్యక్తిగత ఆరోగ్య రికార్డుల ఫీచర్

గురుగ్రామ్: భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ వినియోగదారులు తమ ఆరోగ్యాన్ని మరింత సమగ్రంగా నిర్వహించడంలో సహాయపడటానికి సామ్ సంగ్ హెల్త్ యాప్‌లో హెల్త్ రికార్డ్స్ ఫీచర్‌ను జోడించినట్లు ప్రకటించింది. వినియోగదారులు తమ ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (ఏబీహెచ్ఏ) ను నేరుగా సామ్‌సంగ్ హెల్త్ మొబైల్ యాప్ ద్వారా సృష్టించి యాక్సెస్ చేయడానికి హెల్త్ రికార్డ్స్ ఫీచర్ వీలు కల్పిస్తుంది. భారతదేశం అంతటా ఆరోగ్య సంరక్షణ సంస్థలు రూపొందించే తమ ఆరోగ్య డేటాను వినియోగదారులు ఇప్పుడు సులభంగా నిర్వహించ వచ్చు. ఇది వ్యక్తులు తమ వ్యక్తిగత ఆరోగ్య రికార్డులను నిర్వహించే విధానాన్ని మారుస్తుంది. దేశ డిజిటల్ హెల్త్ ఎకోసిస్టమ్‌తో సజావైన, సురక్షితమైన ఏకీకరణను అందించడం ద్వారా తన వినియోగదారు లకు సాధికారత కల్పించడానికి సామ్‌సంగ్ చేపట్టిన ఈ కొత్త కార్యక్రమం భారత ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ప్రాజెక్ట్‌తో అనుసంధానించింది.

మారుతి సుజుకి తొలి ఎలక్ట్రిక్ 'ఈ-విటారా' ఆవిష్కరణ

న్యూఢిల్లీ: డీకార్బనైజేషన్, చలనశీలత పట్ల తన నిబద్ధతను ప్రదర్శిస్తూ, మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ (ఎంఎస్ఐఎల్) తాజాగా తన మొదటి బీఈవీ (బ్యాటరీ ఎలక్ట్రిక్ వెహికల్)ఎస్‌యూవీ 'ఈ-విటారా'ను ఆవిష్కరించింది. సమగ్రమైన 'ఈ ఫర్ మీ' నినాదంతో ఎలక్ట్రిక్ ఎకో-సొల్యూషన్స్‌తో పాటు భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ఆవిష్కరించింది. ప్రాథమిక హార్టెక్ట్-ఈ ప్లాట్‌ఫామ్‌పై నిర్మించబడిన ఈ-విటారా, రాజీపడని సౌకర్యం, భద్రతతో అత్యుత్తమ పనితీరు, అద్భుతమైన శ్రేణిని అందిస్తుంది. ప్రీమియం నెక్సా ఛానెల్‌లో ప్రవేశపెట్టబడుతున్న ఈ-విటారా, నెక్సా ఆవిష్కరణ, అధునాతనత, ప్రీమియం కస్టమర్ అనుభవాల ప్రధాన విలువలను కలిగి ఉంటుంది. సుజుకి మోటార్ కార్పొరేషన్ ప్రతినిధి డైరెక్టర్, అధ్యక్షుడు తోషిహిరో సుజుకి మాట్లాడుతూ, మూడు-కోణాల వ్యూహం ద్వారా కస్టమర్లకు బీఈవీలను ఆకర్షణీయంగా మార్చాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. కస్టమర్ల కోసం ఎలక్ట్రిక్ ఎకో-సొల్యూషన్‌లను సృష్టించడం తమ లక్ష్యమన్నారు.

సామ్‌సంగ్ కొత్త 9కేజీ ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషీన్ల ఆవిష్కరణ

గురుగ్రామ్: భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, తాజాగా తమ సరికొత్త 9కేజీ ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషీన్‌లను విడుదల చేసినట్లు ప్రకటించింది. తెలివైన, సమర్థవంతమైన లాండ్రీ సొల్యూషన్స్‌లో కొత్త ప్రమాణాలను నిర్దేశించిన 12కేజీ మోడళ్ల అద్భుతమైన విజయం తర్వాత, కొత్త 9కేజీ వాషింగ్ మెషీన్ల శ్రేణి అదే శక్తివంతమైన పనితీరు, అధునాతన లక్షణాలను మరింత కాంపాక్ట్ పరిమాణంలో అందిస్తుంది. తాజా 9కేజీ ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషీన్లు పెద్ద లోడ్‌లను నిర్వహించడానికి సరైన పరిమాణంలో ఉన్నాయి. బట్టలు, బెడ్‌షీట్లు, తువ్వాళ్లు వంటి రోజువారీ లాండ్రీకి సమర్థవంతమైన పరిష్కారాలను అందిస్తాయి. ఈ శ్రేణి అత్యాధునిక సాంకేతికత, శక్తివంతమైన పనితీరును అందిస్తాయని సామ్‌సంగ్ ఇండియా డిజిటల్ ఉపకరణాల సీనియర్ డైరెక్టర్ ఘుఫ్రాన్ ఆలం అన్నారు.

ఆదివారం
19-1-2025
హైదరాబాద్ ప్రచురణ
సంపుటి : 09, సంచిక : 118
పేజీలు : 8, వెల: రూ.6.00
Simultaneously published from Hyderabad, Vijayawada, Visakapatnam, Tirupathi, Kurnool, Karimnagar, Khammam

www.visalaandhra.com
స్థాపితం : 1952
విశాలాంధ్ర
VISALAANDHRA Regd No.VJ/042/2021-23
అక్షరాక్షరం అభ్యుదయం

కోర్టు మెట్లెక్కిన యూన్ సుక్

సియోల్: అభిశంసనకు గురైన దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ అరెస్ట్ వారెంట్‌పై విచారణ కోసం శనివారం మొదటిసారి కోర్టుకు హాజరయ్యారు. గతేడాది డిసెంబర్ 3న ఏకపక్షంగా జారీ చేసిన మార్షల్ లా డిక్రీపై దర్యాప్తు అధికారులు విచారిస్తున్నందున నిర్బంధాన్ని కొనసాగిస్తారా లేదా అనే దానిపై నిర్ణయం రావాల్సి ఉంది. యూన్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఎట్టకేలకు గురువారం అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. యూన్ కస్టడీ పొడిగించేందుకు దర్యాప్తు అధికారులు శుక్రవారం కొత్త వారెంట్ జారీ చేయాల్సిందిగా అభ్యర్థించారు. ప్రస్తుతం యూన్ కస్టడీలోనే ఉన్నారు. మరోవైపు యూన్ మద్దతుదారులు శనివారం కోర్టు ఎదుట నిరసనకు దిగారు. యూన్‌ను కోర్టుకు తీసుకువస్తున్న వ్యాన్‌ను చుట్టుముట్టేందుకు యత్నించినట్లు స్థానిక మీడియా తెలిపింది.

వికాస్ ఇంజిన్ రీస్టార్ట్ డెమో విజయవంతం

బెంగళూరు: అంతరిక్షరంగంలో ఇస్రో ఎప్పటికప్పుడు సరికొత్త అడుగులు వేస్తూ ముందుకువెళ్తోంది. తాజాగా వికాస్ లిక్విడ్ ఇంజిన్ రీస్టార్ట్ చేసే డెమోను విజయవంతంగా నిర్వహించింది. మహేంద్రగిరిలోని ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో గల టెస్ట్ ఫెసిలిటీలో దీనిని చేపట్టింది. ఈ మేరకు శనివారం ఇస్రో వెల్లడించింది. వివిధ దశల్లో ఇంజిన్ రీస్టార్ట్‌ను ధ్రువీకరించుకోవడానికి ఇస్రో ఈ పరీక్షలు నిర్వహిస్తోంది. తాజాగా

- మిగతా 5 లో

కేజ్రీవాల్ కారుపై దాడి

ఇది బీజేపీ కార్యకర్తల పనే : ఆప్

న్యూఢిల్లీ : దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కారుపై శనివారం రాళ్ల దాడి జరిగింది. ఫిబ్రవరి 5న దిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ఆయన నగరంలో ప్రచారం నిర్వహిస్తున్నారని, ఈ దాడి బీజేపీ కార్యకర్తల పనే అని ఆప్ ఆరోపించింది. దీంతో అధికార పార్టీ, బీజేపీ మధ్య తాజా ఘర్షణకు దారితీసింది. న్యూఢిల్లీ నియోజకవర్గంలో కేజ్రీవాల్‌పై పోటీ చేస్తున్న బీజేపీకి చెందిన పర్వేశ్ వర్మ... మాజీ సీఎం కేజ్రీవాల్ కారు ఇద్దరు బీజేపీ

- మిగతా 5 లో

ఆర్జీకర్ హత్యాచార ఘటన నిందితుడు

సంజయ్‌రాయ్ దోషి

రేపు శిక్ష ఖరారు చేయనున్న సీల్డా కోర్టు

కోల్‌కతా: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో కోల్‌కతా లోని సీల్దా కోర్టు శనివారం తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితుడు పోలీసు వలంటీర్ సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చింది. అతడికి జనవరి 20(సోమవారం)న శిక్ష ఖరారు చేయనుంది. 'నీకు శిక్ష తప్పదు. బాధితురాలిని నీవు చంపిన తీరుకు యావజ్జీవ కారాగార శిక్ష లేక మరణశిక్ష విధించవచ్చు. సోమవారం శిక్షఖరారు చేస్తాం' అని న్యాయమూర్తి అన్నారు. సీబీఐ సమర్పించిన ఆధారాల మేరకు సంజయ్‌ను కోర్టు దోషిగా తేల్చింది. తీర్పు నేపథ్యంలో భారీ భద్రత మధ్య సంజయ్‌ను కోర్టుకు

- మిగతా 5 లో

సహకారానికి సానుకూలం

- సుస్థిరవృద్ధి ప్రణాళికలపై సింగపూర్ ఆసక్తి
- వివిధ ప్రాజెక్టుల్లో కలిసి పనిచేసేందుకు అంగీకారం
- సెమీకండక్టర్ పరిశ్రమలో పెట్టుబడులపై చర్చ
- ఆ దేశ ప్రతినిధులతో రేవంత్ బృందం భేటీ

విశాలాంధ్ర - హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు. భాగస్వామ్యం పంచుకోవాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, సుస్థిరవృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి కనబరిచారు. వివిధ ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు. సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. వివిధ రంగాలలో సింగపూర్ భాగస్వామ్యంపై చర్చలు జరిపారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు. సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. భాగస్వామ్యంతో కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, ఆర్థికాభివృద్ధికి సహాయపడే అవకాశం ఉంది. సెమీకండక్టర్ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడనున్నాయి. హైదరాబాద్ ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడంలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించనుంది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సింగపూర్‌లో సెమీకండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ (ఎస్ఎస్ఐఏ)తో ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశానికి ఎస్ఎస్ఐఏ చైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ చైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సీఎస్.చుహ ప్రతినిధులు హాజరయ్యారు. తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. సెమీకండక్టర్ పరిశ్రమ స్థాపనకు అందుబాటులో ఉన్న అనుకూలమైన పరిస్థితులను మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమ వేగవంతంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తెలంగాణ రాష్ట్రం కీలకమైన కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. ఏడాది చివర్లో సింగపూర్ నుంచి తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శించి, పరిశీలన జరుపుతారని ఆ దేశ ప్రతినిధులు తెలిపారు.

రూ.3,500 కోట్ల పెట్టుబడులతో 'ఎస్టీ టెలీ మీడియా' ఒప్పందం

హైదరాబాద్‌లో రూ.3,500 కోట్ల పెట్టుబడులకు ఎస్టీ టెలీ మీడియా గ్లోబల్

- మిగతా 5 లో

మెట్రో రైల్లో దాత గుండె తరలింపు

హైదరాబాద్: గుండె మార్పిడి సర్జరీ కోసం మెట్రో రైల్లో డోనార్ గుండెను ఎల్‌బీనగర్‌లో ఉన్న కామినేని ఆసుపత్రి నుంచి లక్డీకపూల్‌లో ఉన్న గ్లెనిగేల్స్ గ్లోబల్ ఆస్పత్రికి అత్యంత వేగంగా తరలించారు. ఎటువంటి ఆటంకాలు, ఆలస్య లేకుండా అతివేగంగా దాత గుండెను ట్రాన్స్‌పోర్ట్ చేసింది. గ్రీన్ కారిడార్ ద్వారా సుమారు 13 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 13 నిమిషాల్లోనే చేరుకున్నారు. ఈ మార్గంలో 13 స్టేషన్లు

- మిగతా 5 లో

మావోయిస్టు అగ్ర నేత చొక్కారావు మృతి

విశాలాంధ్ర-చింతూరు : రెండు రోజుల క్రితం చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు తెలంగాణ కమిటీ కార్యదర్శిగా పని చేస్తున్న బడే చొక్కారావు అలియాస్ దామోదర్ మృతి చెందినట్టు మావోయిస్టు పార్టీ శనివారం ప్రకటించింది. దామోదర్‌పై గతంలో రూ.50 లక్షల రివార్డు ఉంది. అతని స్వస్థలం ములుగు జిల్లా కాల్వపల్లి. బీజాపుర్ ఎన్‌కౌంటర్ నేపథ్యంలో మావోయిస్టు పార్టీ జగన్ పేరుతో శనివారం ఒక లేఖ విడుదల చేసింది. ఇటీవల రాష్ట్రంలోని, కేంద్రంలోని ఫాసిస్ట్

- మిగతా 5 లో

ఏపీలో దశలవారీగా స్మార్ట్ మీటర్లు

తొలుత ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు

ఆ తర్వాత గృహాలకు బిగింపు

పంపుసెట్లకు మినహాయింపు

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: రాష్ట్రంలో కోటి 98 లక్షల 55 వేల 726 విద్యుత్ కనెక్షన్లకు (వ్యవసాయేతర కనెక్షన్లకు) స్మార్ట్ మీటర్లను దశలవారీగా బిగించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని కేటగిరీల విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు అదానీ ఎలక్ట్రిసిటీ సొల్యూషన్స్ సంస్థ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. ఇందులో గృహాలతో పాటు పరిశ్రమలు, ఇతర కమర్షియల్ కనెక్షన్లు కూడా ఉన్నాయి. ఇప్పటికే వాణిజ్య సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ కార్యాలయాలకు స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియ మొదలుకాగా... త్వరలోనే గృహాలకు ఆ మీటర్లు బిగించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా గత నెలాఖరులో గుంటూరులో కొన్ని గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించగా, స్థానికుల నుంచి నిరసన వ్యక్తం కావడంతో తాత్కాలికంగా నిలుపుదల చేశారు. అయితే, గృహ వినియోగదారులకు ముందుగా అవగాహన కల్పించి... త్వరలోనే స్మార్ట్ మీటర్లు బిగిస్తామని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను వినియోగదారులందరి ఇళ్లకు అమర్చే విషయమై ఇప్పటికే ఏపీఈఆర్‌సీ(ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్)కి రాష్ట్రంలోని విద్యుత్ పంపిణీ సంస్థలు(డిస్కమ్‌లు) ప్రతిపాదనలు సమర్పించాయి. వార్షిక ఆదాయ నివేదికలోనే ఈ విషయాన్ని ప్రస్తావించాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డిస్కమ్‌లు గతేడాది చివరలోనే ఏఆర్ఆర్‌లు సమర్పించాయి. హయ్యర్ లోడ్ వినియోగదారులతో పాటు ఎల్‌టీ టారిఫ్‌లోని అందరు వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు బిగించనున్నట్లు రాష్ట్రంలోని మూడు డిస్కమ్‌లు (ఏపీఈపీడీసీఎల్, ఎస్‌పీడీసీఎల్, సీపీడీసీఎల్) ఆ ప్రతిపాదనల్లో పేర్కొన్నాయి. అందుకు అనుమతివ్వాలని ఏపీఈఆర్‌సీని డిస్కమ్‌లు

- మిగతా 5 లో

బీఆర్ఎస్... అబద్ధాల పుట్టుక

- భ్రమలు కల్పించి పదేళ్లు బతికింది
- ఆర్థిక విధ్వంసం చేసి మాపై బురదజల్లే యత్నం
- 26 నుంచి రైతుభరోసా: భట్టి

విశాలాంధ్ర-హైదరాబాద్: అబద్ధాల మీద పుట్టిన రాజకీయ పార్టీ బీఆర్ఎస్ అని, పదేళ్లు అధికారంలో ఉండి ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు ప్రజలకు భ్రమలు కల్పించి బతికిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పుడు మళ్లీ అవే అబద్ధాలతో తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. సచివాలయ సమీపంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థలో 92 మంది జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, తెలంగాణ విద్యుత్ సరఫరా సంస్థలో 20 మంది అభ్యర్థులకు శనివారం ఆయన నియామక పత్రాలు అందజేశారు. అనంతరం భట్టి మాట్లాడుతూ గత ప్రభుత్వం... అప్పులతో రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేసిందన్నారు. ప్రతినెల ఉద్యోగులకు 15వ తేదీ తర్వాత జీతాలు ఇచ్చే స్థితిలోకి నెట్టివేస్తే, ఒకటో తేదీనే జీతాలు ఇచ్చే స్థితికి తీసుకువచ్చినట్టు తెలిపారు. అధికారంలోకి రాగానే ఏడాదిలోపు 56 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామని పేర్కొన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడానికి ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన రాజీవ్ ఆరోగ్యశ్రీని బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేయగా తాము అధికారంలోకి రాగానే రూ.ఐదు లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని వివరించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించినట్టు చెప్పారు. రైతు రుణమాఫీ కింద రూ. 22 వేల కోట్లు వారి ఖాతాల్లో జమ చేసిన చరిత్ర ప్రజా ప్రభుత్వానిదన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములు అన్నింటికీ రైతు భరోసా ఇస్తున్నామని, రూ. 8,400 కోట్లతో ప్రాథమిక అంచనా వేసి ఈనెల 26 నుంచి రైతుల ఖాతాల్లో ఈ డబ్బులను జమ చేయబోతున్నామన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద మొదటి విడత బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని పేర్కొన్నారు. సన్న ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తుగా ఆలోచించి 40 శాతం డైట్ చార్జీలు పెంచడంతో పాటు 200శాతం కాస్మొటిక్ ఛార్జీలు పెంచి ఇస్తున్నామన్నారు. విద్యాసంస్థలకు ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నామన్నారు. మూడెకరాలు భూమి ఇస్తామని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని, ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు ఇస్తామని హామీలు ఇచ్చి గత పాలకులు గాలికి వదిలేశారని, కానీ కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి హామీలను నెరవేరుస్తుందని చెప్పారు. లక్ష కోట్లు పెట్టుబడులు తీసుకురావడానికి ముఖ్యమంత్రి

- మిగతా 5 లో

ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం

- 'కొత్తగూడెం'ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- అవధులు లేని అభివృద్ధి ఫలాలే లక్ష్యం: కూనంనేని

విశాలాంధ్ర బ్యూరో - కొత్తగూడెం: కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో బహుముఖ అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రజా సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపడమే ప్రధాన అజెండాగా అనునిత్యం శ్రమిస్తున్నానన్నారు. అవధులు లేని అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించి తన రాజకీయ లక్ష్యాలు నెరవేర్చుకుంటానని ఆశాభావం వ్యక్తం చేశారు. 27వ వార్డు ప్రగతి మైదానంలో రూ.20లక్షలు, రూ.25 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఎంపవర్‌మెంట్ సెంటర్ అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. సభలో కూనంనేని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలకు జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెం పట్టణాన్ని నగరాలకు

- మిగతా 5 లో

ఇదీ లోకం!

ముందు వెళుతోంది చంద్రబాబు టీమ్, వెనకాతల ఖాళీ, వచ్చేటప్పుడు దాన్నిండా పెట్టుబడులు తెస్తారు!

కాల్పుల విరమణకు వేళాయే

ప్రపంచమంతా ఎదురుచూస్తున్న గాజా కాల్పుల విరమణ ఒప్పందానికి సమయం దగ్గరపడింది. ఆదివారం ఉదయం 6:30 గంటలకు ఇజ్రాయిల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి రానుంది. ఈ మేరకు ఖతార్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మీడియాకు వెల్లడించారు.

5లో

ప్రమాదంలో పిల్లల భవిష్యత్

- ఈ ఏడాది 47 కోట్ల మందికి ముప్పు
- యూనిసెఫ్ నివేదిక హెచ్చరిక



వాషింగ్టన్: అనేక సంక్షోభాల కారణంగా ప్రపంచంలో అనేక మంది చిన్నారుల భవిష్యత్తుపై 2025 ప్రభావం ఉంటుందని ఐక్యరాజ్యసమితి బాలల నిధి (యూనిసెఫ్) తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా 47 కోట్ల మంది పిల్లలు అనేక ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఓ నివేదిక వెల్లడించింది. 2025లో పిల్లల భవిష్యత్తు కోసం స్థితిస్థాపక వ్యవస్థలను నిర్మించడం అనే పేరుతో ఓ నివేదికను వెలువరించింది. ఈ క్రమంలో 2023 నాటికి ప్రపంచంలో 473 మిలియన్లకు పైగా పిల్లలు సంఘర్షణ ప్రాంతాల్లో జీవిస్తున్నారని నివేదిక తెలిపింది. ఇది ప్రస్తుత పరిస్థితి ప్రకారం ప్రతి ఆరుగురిలో ఒకరు యుద్ధం, భయంకరమైన పరిస్థితుల నుంచి ప్రభావితమవుతున్నట్లు పేర్కొంది. 1990లతో పోలిస్తే ఈ సంఖ్య రెట్టింపు అయిందని, ఘర్షణ ప్రాంతాలలో పిల్లలు అధికంగా ఆకలి, వ్యాధులు, స్థానభ్రంశం, మానసిక దాడులు ఎదుర్కొంటున్నారని యూనిసెఫ్ నివేదిక స్పష్టం చేసింది. అంతేకాకుండా ప్రపంచంలో 400 మిలియన్ల మంది

- మిగతా 5 లో

సాయుధ పోరాటానికి భూమిక ఆంధ్రమహాసభ

తెలంగాణా ప్రాంత భాషా సంస్కృతులను పునరుద్ధరించడంలో ఆంధ్రమహాసభ కీలక పాత్ర పోషించడంతో పాటు అందులో పనిచేసిన వారు కమ్యూనిస్టులుగా మారడానికి బాగా తోడ్పడింది. అనేక కారణాలవల్ల తెలంగాణా జాతి జన జీవితం అస్తుబిస్తు అయిపోయి తెలంగాణ సంస్కృతిపై కారుమబ్బులు ఆవహించి కునారిల్లుతున్న దశలో ఆంధ్రమహాసభ పునరుజ్జీవనానికి ఉపకరణంగా తయారైంది

ప్రత్యేక వ్యాసం 4వ పేజీలో

సంపాదకీయం

దోస్త్ లేకుండా ట్రంప్ ప్రమాణస్వీకారం

విశ్వ గురువును అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదవీ స్వీకారోత్సవానికి ఆహ్వానించక పోవడంలో రెండు ప్రధానాంశాలున్నాయి. ఒకటి అమెరికా భారత్ పై చాలా గుర్రుగా ఉంది. ఎగుమతి, దిగుమతి సుంకాల విషయంలో భారత్ ఏ మాత్రం విశ్వసించదగిన దేశం కాదని ట్రంప్ స్వయంగా వ్యాఖ్యానించారంటే ఆయన ఆగ్రహానికి ఎంత పెద్ద కారణం అయిందో అర్థం చేసుకోవచ్చు. రెండు: అంతర్జాతీయ రాజకీయాలలో భారత్ కన్నా తక్కువ స్థాయి ఉన్న ఎల్ సాల్వడార్ అధినేతను ఆహ్వానించారు. అర్జెంటీనా, ఇటలీ నేతలనూ తప్ప మోదీని ఆహ్వానించకపోవడం వ్యక్తిగతంగా మోదీకి పెద్ద అవమానమే. అలాగని మన దేశాన్ని ఆహ్వానాల విషయంలో విస్మరించారని కాదు. మన రాయబార కార్యాలయానికి అధికారికంగా ఆహ్వానం వచ్చింది. ఇది లాంఛనమే కనక విదేశాంగ మంత్రి కాకుండా ఏ సీనియర్ దౌత్యవేత్త అయినా వెళ్తే బాగుండేది. మరో విశేషం ఏమిటంటే ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధ వ్యాపార వేత్తలైన ఫేస్ బుక్ (మెటా) అధిపతి జుకర్ బర్గ్‌ను, ట్విట్టర్ (ప్రస్తుతం "ఎక్స్") యజమాని ఎలాన్ మస్క్‌ను, అమెజాన్ అధినేత జెఫ్ బోజెస్‌ను ఆహ్వానించారు. అక్కడితో ఆగకుండా ముకేశ్ అంబానీ, ఆయన భార్య నీతా అంబానీనీ ఆహ్వానించారు. కాని మోదీ సన్నిహిత వ్యాపారవేత్త అయిన గౌతమ్ అదానీనీ ఆహ్వానించలేదు. జుకర్ బర్గ్, బోజెస్‌తో మొన్నటిదాకా ట్రంప్‌కు విభేదాలు ఉండేవి. కానీ అమెరికా ఎన్నికల సందర్భంగా వారు ట్రంప్‌ను సమర్థించారు. ఆయన గెలిచిన తరవాత వారు ట్రంప్‌ను కలుసుకున్నారనీ అంటున్నారు. ఎలాన్ మస్క్‌కూ విభేదాలున్నా ట్రంప్ ఎన్నికల ప్రచారం కోసం భారీగా ఎన్నికల నిధులు సమకూర్చారు. అంటే అమెరికా పెట్టుబడిదారీ వర్గంతో ట్రంప్ సయోధ్య కోరుకుంటున్నారని అర్థం అవుతూనే ఉంది. జెఫ్ బోజెస్ వాషింగ్టన్ పత్రిక యజమాని కూడా. చాలా కాలంగా ట్రంప్‌ను తూర్పారపడుతూ ఆ పత్రికలో చాలా వ్యాసాలు ప్రచురించారు. అమెరికాలో ప్రవాస భారతీయులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వీరిలో చాలా మంది ఎన్నికలలో ట్రంప్‌నే సమర్థించారు. అదానీని ఆహ్వానించకపోవడంలో ఆశ్చర్యం లేదు. ఎందుకంటే అమెరికా కోర్టులలో అదానీ మీద చాలా కేసులున్నాయి. అదానీకి అనేక నోటీసులు కూడా జారీ చేశారు. అమెరికాలోని స్టార్ లింక్ కంపెనీని మన దేశంలోనూ విస్తరించాలనుకుంటున్నారు. దానిని అంబానీ వ్యతిరేకిస్తున్నా ఆయనను సతీ సమేతంగా ఆహ్వానించారు. మోదీ అధికారంలో ఉన్నా లేకపోయినా అంబానీ వ్యాపారాలు ఉంటాయని ట్రంప్ బృందం భావించి ఉండొచ్చు. అదానీ సతీసమేతంగా కుంభమేళాలో గంగా నదిలో పుణ్యస్నానం చేసినా ఆయన పాపాలు కడిగేసుకోలేరు. ఆయనలో గూడుకట్టుకున్న కల్మషం వదిలేదీ కాదు. అందుకే ట్రంప్ ఆహ్వానాలు ప్రధానంగా పెట్టుబడులకు వెసులుబాటు కల్పించే విధానంలో భాగమే. ఆహ్వానాలు మీ ఊహల ప్రకారం ఉండవు. నేను ఏ పారిశ్రామిక వేత్తలను పిలవాలనుకుంటే వారిని పిలుస్తాను అని ట్రంప్ తెగేసి చెప్పారు. నిజానికి అమెరికా అధ్యక్షుడి ప్రమాణ స్వీకారోత్సవానికి ఇతర దేశాల నేతలను ఆహ్వానించే సంప్రదాయం లేదు. కానీ మొదటి సారి ఇతర దేశాధినేతలనూ ఆహ్వానించారు. 2014లో మోదీ మొదటిసారి ప్రధానిగా ప్రమాణం స్వీకరించి నప్పుడూ దక్షిణాసియా దేశాల నాయకులను ఆహ్వానించారు. మోదీకి ఆహ్వానం అందకపోవడం ఆయనను మోస్తున్న గోదీ మీడియాకూ అవమానమే. మోదీ అంధ భక్తులకు దుఃఖ కారణమే. 2016లో మోదీ మొదటిసారి అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేసినప్పుడు ఎన్నికల ప్రచార వేళ అమెరికా వెళ్లిన మోదీ "అబ్కీ బార్ ట్రంప్ సర్కార్" అన్న నినాదం చేసి మన పరువు తీశారు. ఇది విచక్షణా రాహిత్యానికి పరాకాష్ఠ.

మన ప్రధానిని ట్రంప్ ఆహ్వానించకపోవడం మన విదేశాంగ విధానంలోని డొల్లతనాన్ని బయట పెడ్తోంది. పెద్ద దేశాలతోనూ మనం తిన్నగా ఉండలేం. పొరుగు దేశాలతో అయితే నానాటికి దూరమే పెరుగుతోంది. కానీ ఆ దేశాల ప్రజలతో మన ప్రజలకు సంబంధాలు కూడా అంతంత మాత్రమే. ట్రంప్ విజయం మన దృష్టితో కాకుండా చూస్తే అది చాలా గొప్ప విజయం. 2016 లో సాధించిన విజయం కన్నా మహత్తరమైంది. అనేక ప్రతికూల పరిస్థితుల మధ్య, అనేక ఆరోపణలు వచ్చి, విచారణ జరిగిన సమయంలో ఆయనకు అమెరికా ప్రజలు పట్టం కట్టారు. ట్రంప్ జనం ఓట్లు, ఎలెక్టొరల్ కాలేజీలో ఓట్లు మునుపటికన్నా ఎక్కువే సంపాదించారు. అమెరికా పార్లమెంట్ కింది సభలోనూ విజయం సాధించారు. ఎగువ సభలో ఇన్ని అననుకూల పరిస్థితుల్లో పాపం విదేశాంగ మంత్రి జై శంకర్ మోదీకి ఆహ్వానం వచ్చేట్టు చేయడం కోసం అమెరికాలో మకాం వేశారు. కానీ ట్రంప్ నివాసం దరిదాపుల్లోకి కూడా వెళ్లలేక పోయారు. జై శంకర్ పర్యటనలో ఇతర అంశాలు కూడా ఉండొచ్చు. ఇటీవలే ఓ బీజేపీ నాయకుడు జార్జ్ సొరేస్ సహాయంతో అమెరికా భారత్‌ను అస్థిరీకరించాలను కుంటోందని వెనుకా ముందు చూసుకోకుండా తీవ్రమైన వ్యాఖ్య చేశారు. ఈ వ్యాఖ్యలను పట్టించుకోకండి అని ట్రంప్ బృందానికి నచ్చ చెప్పడానికి కూడా జై శంకర్ ఈ పర్యటనను వినియోగించుకుని ఉండొచ్చు. భారత్–అమెరికా సంబంధాలలో ఉన్న లోపాలను సరిచేయడం కూడా ఆయన యాత్రలో ఒక భాగమై ఉండొచ్చు. అమెరికా అధ్యక్షుడు ఎవరైనా అంతర్జాతీయ రాజకీయాలపై అపారమైన ప్రభావం ఉంటుంది. అమెరికాతో సత్సంబంధాలు మనకు చాలా అవసరం. అయితే ట్రంప్ సైద్ధాంతికగా మితవాద విధానాలు అనుసరించే దేశాల నాయకులనే ఆహ్వానించారు. ఆ లెక్కన చూసినా మోదీ అనుసరిస్తున్న సైద్ధాంతిక విధానాలూ మితవాద పక్షానివే. అయినా ఆహ్వానం అందలేదంటే ఇతరేతర కారణాలు ఉండొచ్చు. అది మన విదేశాంగ విధానంలో లోపమైనా కావచ్చు. ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం మాట ఎలా ఉన్నా భవిష్యత్తులో అయినా సంబంధాలు మెరుగు చేసుకోక తప్పదు. అమెరికాతో మంచి సంబంధాలు ఉండడం అక్కడ నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల దృష్టిలోనూ అవసరమే.

సామాజిక సంస్కర్త కృష్ణ మెన్నే

విద్యావేత్త, మంచి రచయిత, సామాజిక సంస్కర్త కామ్రేడ్ కృష్ణ పి మెన్నే జీవితం నేటి తరానికి ఆదర్శం. మహాత్మా ఫూలే సామాజిక సంస్కరణోద్యమం ప్రభావం ఆయనపై తీవ్రంగా ఉంది. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, కమ్యూనిస్టు నాయకుడు అయిన కృష్ణ పి మెన్నే (97) జనవరి 13వ తేదీన బెలగావి (బెల్గాం)లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మహా మేధావి, జర్నలిస్టు, కర్నాటకలో ప్రసిద్ధ కమ్యూనిస్టు. 1928 ఫిబ్రవరి 9వ తేదీన జన్మించిన కృష్ణ పి. మెన్నేకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన పెద్ద కుమారుడు ప్రొఫెసర్ ఆనంద్ కె మెన్నే మన పార్టీ కేంద్ర పాఠశాల ఫ్యాకల్టీ సభ్యుడు.

యుక్తవయస్సులోనే క్విట్ ఇండియా ఉద్యమంలో చేరిన కృష్ణ పి. మెన్నే జైలు జీవితం అనుభవించారు. ఆ తరువాత వార్ధాకు తిరిగి వచ్చి రాష్ట్రీయ సేవాదళ్‌లో చేరారు. 1948లో కమ్యూనిస్టు పార్టీలో చేరి రైతు, కార్మికోద్యమంలో కీలకపాత్ర పోషించారు. కామ్రేడ్స్ ముధోలే, శాంతారాం నాయక్, నారాయణ్ పాలేకర్ ఇతరులతో కలిసి రైతు, కార్మిక హక్కుల కోసం అవిశ్రాంత పోరుసల్పారు. 1961లో సీపీఐ కర్నాటక రాష్ట్ర సమితి సభ్యునిగా, 1976లో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు. 1984లో సీపీఐ జాతీయ సమితి సభ్యునిగా ఎన్నికయ్యారు.

యుఎస్ఎస్ఆర్ ఇతర అనేక దేశాలను సందర్శించారు. భారత్‌లో కూడా అనేక రాష్ట్రాలలో పర్యటించి తన జ్ఞాపకాలను అక్షర రూపంలో నిక్షిప్తంచేశారు. ప్రజాసమస్యలు, వారి పోరాటాలపై అనేక రచనలు చేశారు. ఆయన అనేక పుస్తకాలను రచించారు. ప్రత్యేకించి సంత్ వాంగ్మయ్‌పై ఆయన రాసిన కొన్ని పుస్తకాలను పూణె విశ్వవిద్యాలయం బీఏ, ఎంఏ కోర్సులకు రిఫరెన్స్ మెటీరియల్‌గా సూచించింది. 1969 ఆగస్టు 15వ తేదీన మరాఠీ వార పత్రిక 'సామ్యవాది' ప్రారంభించి ప్రజా, శ్రామికజన సమస్యలు, పోరాటాల స్వరంగా నిలిచారు. గత 56 సంవత్సరాలుగా ఆ పత్రిక నిరాటంకంగా వస్తోంది. ప్రస్తుతం ఆయన కుమారుడు ప్రొఫెసర్ ఆనంద్ మెన్నే పత్రికను నడుపుతున్నారు.

భాష, భౌగోళిక సారూప్యత ఆధారంగా రాష్ట్రాల పునర్వ్యవస్థీ కరణను విజయవంతంగా అమలు చేయడం లక్ష్యంగా పెట్టుకున్న సంయుక్త మహారాష్ట్ర ఉద్యమంలో కామ్రేడ్ కృష్ణ మెన్నే క్రియా శీలపాత్ర వహించారు. భారతదేశాన్ని బహుళ భాషా, బహుళ-సాంస్కృతిక, లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య దేశంగా పరిరక్షించడం, జాతీయ సమైక్యత లక్ష్యంగా సాగిన ఈ ఉద్యమాన్ని మనం తక్కువ అంచనా వేయలేం. గోవా విముక్తి ఉద్యమం 1955లో చివరి దశ సత్యాగ్రహ ఉద్యమంతో ప్రారంభమైంది. సత్యాగ్రహులందరూ ముందుగా బెల్గాం నగరానికే చేరుకున్నారు. అక్కడి నుంచి సత్యాగ్రహంలో పాల్గొనేందుకు వారందరినీ బాందా, ఇతర సరిహద్దు ప్రాంతాలకు దశలవారీగా తీసుకువెళ్లారు. గోవా విమోచన్ సంఘర్ష సమితి (అఖిల పక్ష సంస్థ) ఆధ్వర్యంలో ఈ ఉద్యమ నిర్వహణలో సీపీఐ నాయకునిగా ఆయన క్రియాశీల పాత్ర పోషించారు. ఉద్యమానికి ఎంతో మద్దతు అందించారు. 1955 ఆగస్టులో సత్యాగ్రహం ప్రారంభించిన మొట్టమొదటి రోజున ముగ్గురు సత్యాగ్రహులు అమరులయ్యారు. వారిలో కామ్రేడ్ నిత్యానంద్ సాహ (పశ్చిమ బెంగాల్), కామ్రేడ్ బాబూరావు థొరాట్ (మహారాష్ట్ర) మృతదేహాలను బాందా సరిహద్దు నుంచి బెల్గాం మీదగా పూణె తీసుకువెళ్లే బాధ్యతను కృష్ణ మెన్నేకి అప్పగించారు. ఆ బాధ్యతను ఆయన ఎంతో సమర్థమంతంగా నిర్వర్తించారు.

కాలేజి రోజులలో కామ్రేడ్ కృష్ణ మెన్నే రెజిలింగ్ ఛాంపియన్. రెజిలింగ్‌లో అనేక అవార్డులు పొందారు. విద్య, జర్నలిజం, సహకార ఉద్యమం, సాంఘిక సేవ, సాహిత్యం వంటి రంగాలలో చేసిన కృషికి ఆయనను అనేక అవార్డులు వరించాయి. ఇటీవలే అంటే 2024 డిసెంబరు 4వ తేదీన డాక్టర్ జయసింగ్‌రావు పవార్, డాక్టర్ బాలచంద్ర కాంగో సమక్షంలో బెల్గాంలోని జ్యోతి కాలేజి కృష్ణ మెన్నేని ఘనంగా సత్కరించింది.

కామ్రేడ్ కృష్ణ మెన్నే మృతికి సీపీఐ జాతీయ కార్యదర్శివర్గం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసింది. ఆయన మృతితో కమ్యూనిస్టు ఉద్యమం ఒక మంచి పక్క, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్త, విద్యావేత్తను కోల్పోయిందని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య సమరం, గోవా విమోచనోద్యమంలో ఆయన సేవలు పార్టీ చిరస్మరణీయంగా పేర్కొంది. ఆయన సేవలను పార్టీ ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని రాజా తెలిపారు.

(న్యూఏజ్ సౌజన్యంతో)

మోదీ మణిపూర్ ఎందుకు వెళ్లలేదు?

అంతర్యుద్ధంతో రగిలిన మణిపూర్ సమస్యను పరిష్కరించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ రాష్ట్రంలో ఎందుకు పర్యటించడంలేదో ఎవరికీ అర్థంకాదు. ఆ మర్మమేమిటో ఆయనకే తెలియాలి. బీజేపీ నాయకులందరికీ కూడా ఆయన మనస్సు తెలియడం కష్టమే. విశ్లేషకులు అనేక విధాలుగా వ్యాఖ్యానించారు. మోదీ ఇప్పటికీ ఆ రాష్ట్రాన్ని పర్యటించకపోవడానికి ఆరు కారణాలున్నాయని ఒక విశ్లేషకుడు అంచనావేశారు. 2023 మే3వ తేదీన హింసాయుత ఘర్షణలు ప్రారంభమయ్యాయి. ఆ రాష్ట్ర హైకోర్టు ఉన్నత తరగతి మెయితీలకు ఎస్‌టీ హోదాను ఇవ్వవచ్చుననే తీర్పుతో అదే రోజురాత్రి మంటలు చెలరేగాయి. అనంతరం మెయితీలు, కుకీలు, నాగాల మధ్య భీకరమైన పోరాటమే సాగింది. ఈ దుర్ఘటన జరిగి రెండు సంవత్సరాలకుపైగా గడిచినప్పటికీ రాష్ట్రంలో అప్పుడప్పుడు హింసాయుత ఘర్షణలు సాగుతూనే ఉన్నాయి. ఘర్షణలు జరిగిన సమయంలో మణిపూర్ గవర్నర్‌గా అనసూయా ఉయికె ఉండగా, ప్రస్తుతం గవర్నర్‌గా అజయ్‌కుమార్ భల్లా ఉన్నారు. ఆయన కేంద్ర ప్రభుత్వ హోం శాఖ కార్యదర్శిగా పనిచేశారు. భల్లా నాయకత్వంలో పరిష్కారం ఏమి లభిస్తుందా అని అనేకమంది పరిశీలకులు ఎదురుచూస్తున్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు సైతం మణిపూర్ కల్లోలంపై తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.బిరేన్‌సింగ్ వివిధ జాతుల మధ్య జరిగిన ఘర్షణలను అదుపు చేయడంలో విఫలమయ్యారు. వాస్తవంగా విఫలమైన బిరేన్‌సింగ్‌ను పదవినుంచి తప్పించి ఉండవలసింది. అయితే మోదీ దయాదాక్షిణ్యాలపై పదవిలో కొనసాగారా అన్నది ప్రధాన ప్రశ్న. అటు ముఖ్యమంత్రిని తొలగించక, ఇటుకేంద్రం జోక్యం చేసుకుని పరిష్కరించక సమస్యను ఎలా వదిలిపెట్టారన్న విమర్శలు కేంద్రంలో, రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వాలపై వెల్లువెత్తాయి.

2023 మే 3వ తేదీన, దుర్ఘటన జరిగిన తర్వాత నెలరోజుల్లో ఆనాటి గవర్నర్ అనసూయా ఉయికె నిర్దాక్షిణ్యంగా ముఖ్యమంత్రిని రాష్ట్ర సెక్యూరిటీ యూనిఫైడ్ కమాండ్ చైర్మన్ నుంచి తొలగించారు. జూన్ 17వ తేదీన ఢిల్లీలో మణిపూర్‌పై జరిగిన ఉన్నతస్థాయి భద్రతా సమావేశం నుంచి బిరేన్‌సింగ్‌ను మినహాయించారు. చివరికి గవర్నర్‌గా భల్లా పదవీస్వీకారం తరువాత మొదటి భద్రత సమావేశానికి కూడా బిరేన్‌సింగ్‌ను మినహాయించారు. సమస్య పరిష్కరించలేకపోయిన బిరేన్‌సింగ్‌ను ప్రధాని మోదీ డెస్క్ సమావేశానికి రాకుండా నిలిపివేసింది. అసలైన రాజకీయాలను రూపొందించే మాస్టర్ మోదీ వీటన్నింటికీ కారకుడుగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే మోదీ కావాలని మణిపూర్‌లో పర్యటించలేదనే భావన సరైందికాదని కొంతమంది విశ్లేషిస్తున్నారు. అప్పుడు మోదీ ఆలోచనలను, ఆయన మనస్సును అంత తేలికగా అంచనా వేయలేము. మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఆ తరువాత పాలించిన మన్మోహన్‌సింగ్ కానీ ఎక్కువకాలం పదవుల్లో ఉన్నారు. అయితే ఆ ఇద్దరు ప్రధానులు ఆలోచనలను గుర్తించగలిగినప్పటికీ ప్రధాని మోదీ వ్యవహారంలో సాధ్యంకాదు. ఆయనపార్టీ సభ్యులు కూడా ఆయన మనస్సును కనిపెట్టలేరు. అలా తెలుసుకునేందుకు కొంతమంది మేధావులు కూడా ఊహించడమే.

హైకోర్టు ఇచ్చిన తీర్పును ఉపసంహరించిన తర్వాత కుకీ, జో జాతి ప్రజలు తిరుగుబాటుచేశారు. ఈ గిరిజన జాతి ప్రజలు కొండకోనల్లో నివసిస్తుంటారు. విష్ణువును ఆరాధించే మెయితీలు కొండ దిగువ ప్రాంతాల్లో నివసిస్తూ గిరిజనులకంటే సంపన్నులుగా స్థిమితంగా ఉన్నవారు కూడా ఎస్‌టీ హోదాను కోరడమేమిటని తిరుగుబాటు చేశారు. 2023 మే 3వ తేదీన అత్యంత దారుణంగా కొంతమంది కుకీ మహిళలను నగ్నంగా ఊరేగించారు. రౌడీలే ఈ పనిచేశారన్న ఆరోపణలు గుర్తించారు. అయితే తమ ప్రత్యర్థులు ఈ పనిచేశారని కుకీ, జో, నాగాలు ఆరోపించారు. ఈ దుర్ఘటనపై దేశవ్యాప్తంగా ప్రజలు ఆందోళన వ్యక్తంచేసినా, బీజేపీ ప్రభుత్వంఏమీ పట్టించుకోలేదు. కేంద్ర హోం శాఖ మంత్రి ఒకసారి ఆ రాష్ట్రాన్ని పర్యటించినా బాధితులతో మాట్లాడకుండా కొంతమంది నాయకులతో మాట్లాడి తిరిగి వచ్చేశారు. మెయితీలు ఉన్నత తరగతివారైతే కుకీలు మైనారిటీలుగా జీవిస్తున్నారు. ఈ జాతుల మధ్య అంతర్యుద్ధం 250 మందికిపైగా ప్రాణాలను హరించింది. 60వేల మందికిపైగా ప్రజలు నివాస ప్రాంతాలనుంచి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లిపోయారు. కొన్ని ప్రాంతాలలో శరణార్థ శిబిరాలను ఏర్పాటు చేసినప్పటికీ, అవి ప్రజలకు సంతృప్తికరంగా లేవు. 2024 ఫిబ్రవరిలో దాదాపు 200 మంది మెయితీ మిలిటెంట్లు పోలీసు అదనపు సూపరిండెంటెంట్ నివాసగృహంపై దాడిచేశారు. తమ మనుషులను విడుదల చేయాలని డిమాండ్ చేయడంతో కస్టడీలో ఉన్నవారిని విడుదల చేశారు. అలా విడుదల చేయకపోతే ఆ వచ్చిన మిలిటెంట్లు తమను నరకడమో లేక కాల్చి చంపడమో చేసేవారని అన్నారు. మణిపూర్ నుంచి అనేక వందలు వేల మంది సరిహద్దులుదాటి మైన్మార్ చేరుకున్నారు. మణిపూర్ సమస్య చాలా సంక్లిష్టంగా తయారైంది. సమస్య ఇంత తీవ్రం కావడానికి బీజేపీ

> **దేశానికి స్వాతంత్ర్యం లభించిన నాటి నుంచి ఆర్ఎస్ఎస్ ఈ ప్రాంతంలో పనిచేస్తుంది. 1978లో ఇండియన్ యూనియన్‌లో మణిపూర్ విలీనమైన తర్వాత మొదటి ముఖ్యమంత్రిగా ముస్లిం మహమ్మద్ అలీ ముద్దీన్ పరిపాలించారు. ఈ ప్రాంతాల్లో అక్రమ మద్యం, మత్తుమందులు విక్రయించడం చాలా ఎక్కువగా ఉంటుంది.**

కారణమని ప్రతిపక్షాలు విమర్శించాయి. ఈ గొడవలు జరుగుతున్న సమయంలోనే కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆ రాష్ట్రంలో తిరిగి ప్రజలను కలుసుకుని ఓదార్చి వచ్చారు. అయితే బీజేపీ, కాంగ్రెస్‌లు రాజకీయ విభజన అనుసరించారు. అంతర్యుద్ధం జరుగుతున్న మైన్మార్ నుంచి మిజోరంకి దాదాపు 40వేలమందికిపైగా వెళ్లగొట్టారు. జాతుల మధ్య సంబంధాల మూలంగా మైన్మార్‌కు చేరినవారు తమ గృహాల వద్ద ఉన్నట్లుగానే ఇక్కడకూడా ఉన్నామని చెప్పారు. ఇండియాకి మైన్మార్ సరిహద్దును కూడా మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం ఒక దశలో భావించింది. అయితే మణిపూర్ సమస్యపై మోదీ ఎందుకు జాప్యం చేస్తున్నారనేదే పెద్ద ప్రశ్న. దాదాపు 6విషయాలను ఊహిస్తున్నారు. ప్రస్తుతం మణిపూర్‌లో ప్రభుత్వంలో ఉన్న బీజేపీ సాధారణ పరిస్థితులను తీసుకురావడంపై అంత శ్రద్ధ యోచించడం లేదు. తిరిగి అసెంబ్లీ ఎన్నికలు 2027 ప్రారంభంలో జరగవలసి ఉంది. ఎన్నికలకు ఇంకాసమయం ఉంది. బహుశా అందువల్ల మోదీ శ్రద్ధపెట్టడం లేదు. మణిపూర్‌నుంచి ఇద్దరు సభ్యులు మాత్రమే పార్లమెంటుకు ఎన్నికవుతారు. రెండు సీట్లు మోదీకి అంతపట్టింపుగా లేదని భావిస్తున్నారు. మెయితీలు హిందువులు. వీరే ప్రస్తుతం అధికారంలో ఉన్నారు. ఇతరజాతుల ఎంఎల్ఏలు ఈ ప్రభుత్వాన్ని దించివేయలేరు. నాగాలు, కుకీలు అసెంబ్లీలో తక్కువగా ఉన్నారు.

మెయితీ జనాభా 53శాతం ఉంటే కుకి, జోలు 16శాతం, నాగాలు 20శాతం ఉన్నారు. అన్నిటికీ మించి ఈశాన్యప్రాంతంలో ఆర్ఎస్ఎస్ చాలా కీలకంగా పనిచేస్తుంది. దేశానికి స్వాతంత్ర్యం లభించిన నాటి నుంచి ఆర్ఎస్ఎస్ ఈ ప్రాంతంలో పనిచేస్తుంది. 1978లో ఇండియన్ యూనియన్‌లో మణిపూర్ విలీనమైన తర్వాత మొదటి ముఖ్యమంత్రిగా ముస్లిం మహమ్మద్ అలీ ముద్దీన్ పరిపాలించారు. ఈ ప్రాంతాల్లో అక్రమ మద్యం, మత్తుమందులు విక్రయించడం చాలా ఎక్కువగా ఉంటుంది. బహుశా వీటిపైనే ఆర్థికవ్యవస్థ ఆధారపడిందని భావిస్తున్నారు. బీజేపీ పాలన ప్రారంభించిననాటినుంచి ఆ ప్రాంతంలో సంఘర్షణలు జరగకుండా చర్యలు తీసుకుని ఉండవలసిందని కూడా భావిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు ఎక్కువగా ఉన్నాయనంటే దాని అర్థం ఇండియా, మైన్మార్ సరిహద్దు వద్ద కట్టుదిట్టం చేయవలసిందే. ఫెన్సింగ్ తప్పనిసరి. కుకీలకు స్వయం ప్రతిపత్తి ఇవ్వకుండా దేశంలోని కార్పొరేట్ల అత్యాశ. ఎందుకంటే ఈ ప్రాంతంలోని అడవుల్లో లభించే పంటలు, ఖనిజవనరులు కార్పొరేట్ల కంటపడ్డాయి. ఎలాగైనా వాటిని అదానీ, అంబానీలాంటివారికి కట్టబెట్టే యోచన కేంద్రం చేస్తోంది. బహుశ అందువల్లనే గిరిజనజాతులను వెళ్లగొట్టే ప్రయత్నం సాగుతోందని భావించాలి.

ఎడిట్ పేజి డెస్క్

సాయుధ పోరాటానికి భూమిక ఆంధ్రమహాసభ

ఆర్వీ రామారావ్

తెలంగాణా ప్రాంత భాషా సంస్కృతులను పునరుద్ధరించడంలో ఆంధ్రమహాసభ కీలక పాత్ర పోషించడంతో పాటు అందులో పనిచేసిన వారు కమ్యూనిస్టులుగా మారడానికి బాగా తోడ్పడింది. అనేక కారణాలవల్ల తెలంగాణా జాతి జన జీవితం అస్తుబిస్తు అయిపోయి తెలంగాణ సంస్కృతిపై కారుమబ్బులు ఆవహించి కునారిల్లుతున్న దశలో ఆంధ్రమహాసభ పునరుజ్జీవనానికి ఉపకరణంగా తయారైంది. ఆ దశలో ప్రజల రాజకీయ, సాంస్కృతిక జీవనం అధ్వాన దశకు చేరుకుంది. ఆంధ్రమహాసభ కార్యకలాపాలను నిర్వహించుకోవడానికి కూడా నిజాం ప్రభుత్వం అనేక అడ్డంకులు కల్పించేది. "గస్తీ నిషాన్ తిర్పన్" (జి.ఓ.నెంబర్ 53) సమావేశం పెట్టుకోవాలంటే నేరుగా నిజాం నవాబు అనుమతి తీసుకోవలసి వచ్చేది. పత్రికా స్వాతంత్ర్యం పూజ్యం. ఏ పత్రిక స్థాపించాలన్నా అందులో ఆంధ్ర పదం ఉండకూడదు. అందుకే సురవరం ప్రతాప రెడ్డి నడిపిన పత్రికను "గొలకొండ పత్రిక" అనాల్సి వచ్చింది.

అప్పటికి హైదరాబాద్ సంస్థానంలో అక్షరాస్యులు మూడు శాతమే. మహిళల పరిస్థితి మరీ దయనీయం. చదువుకోవడానికి వీలు లేదు. మహిళలకు చాకలి పద్దులు రాయడందాకా చదువు వస్తే చాలునన్న ధోరణి ఉండేది. మహిళలు చదువుకుంటే లక్ష్మీ, సరస్వతి ఒకే చోట ఉండరని, అందుకని చదువుకోనిచ్చే వారు కాదు. అగ్ర కుల మహిళలు పరదా పద్ధతి పాటించాలి. భర్తతో కూడా స్త్రీలు ఏకాంతంలో తప్ప మాట్లాడకూడదు.

హిందూ, ముస్లిం పండగలు ఒక వేళ ఎప్పుడైనా ఒకే రోజు వస్తే హిందువుల పండగ రద్దు చేసేవారు. వెట్టి చాకిరీ, అస్పృశ్యత, ఆర్థిక, సామాజిక వ్యత్యాసాలు ప్రజల్ని

పీల్చి పిప్పి చేశాయి. ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీ ఈ రుగ్మతలకు వ్యతిరేకంగా ప్రజోద్యమాలు నడిపాయి. తెలుగు బోధనా భాషగా ఉన్న ఒకే ఒక్క పాఠశాలను గుర్తించడానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం నిరాకరిస్తే పూనాలోని కార్వే విశ్వవిద్యాలయంలో పరీక్షలు రాయవలసిన దుస్థితి ఉండేది. "తెలంగీ బేఢంగీ" (ముక్కూ మొహం లేనిది) అని ఎద్దేవా చేసేవారు. 1930లో ఆంధ్రోద్యమం రెండో దశలో ప్రవేశించింది. యువకులు ఉత్సాహవంతులయ్యారు. మహిళల్లోనూ చైతన్యం పురి విప్పింది. ఆంధ్రోద్యమంతో పాటే గ్రంథాలయోద్యమమూ విస్తరించింది. ఆంధ్రమహాసభ కార్యకలాపాలలో రాజకీయాలకు ఆస్కారం లేదు. కానీ రాజకీయాలకు అతీతమైన సమస్య ఏముంటుంది గనక! రాజకీయ ప్రభావం అన్ని రంగాలపై ఉంటుంది కనకే ఆంధ్రోద్యమం కూడా క్రమంగా రాజకీయోద్యమంగా మారడం అనివార్యమైంది. ఆంధ్రమహాసభలలో రాజకీయాంశాలను ప్రవేశపెట్టడంలో కమ్యూనిస్టులకు గొప్ప పాత్ర ఉంది. నిజాం ప్రభుత్వాన్ని ఘర్షణతో తప్ప ఎదుర్కోవడం సాధ్య కాదని గుర్తించారు. రావి నారాయణ రెడ్డి ఆ నాటి యువకుల కార్య విధానం, ఆదర్శం, గమ్యం ఉద్యమాన్ని రాజకీయ మలుపు తిప్పాయి. అయితే తొలి దశ రాజకీయ కార్య విధానాల్లో ఘర్షణకు తావుండేది కాదు. 1930లో జోగీపేటలో జరిగిన మొదటి ఆంధ్రమహాసభ కార్యకలాపాల్లో తీర్మానాలన్నీ విద్య, సంస్కరణకు పరిమితమైనవే. ద్వితీయ ఆంధ్రమహాసభ 1931 ఫిబ్రవరిలో దేవరకొండలో జరిగింది. ప్రభుత్వం అనేక నిబంధనలను విధించింది. రావి నారాయణ రెడ్డి నాయకత్వంలో దాదాపు పాతిక మంది యువకులు హైదరాబాద్ లోని రెడ్డి కాలేజీ వసతి గృహం నుంచి దేవరకొండ దాకా 90 కిలో మీటర్లు పాదయాత్ర చేస్తూ వెళ్లారు. 1937లో నిజామాబాద్ ఆరవ మహాసభ నాటికి నిబంధనలు కొంత మేర సడలిపోయాయి. f935 నాట భారత చట్టం ప్రకారం బ్రిటిష్ ప్రభుత్వం కొన్ని వెసులుబాట్లు కల్పించింది. నిజాం కూడా తానూ మారక తప్పదనుకున్నారు. ఈ మహాసభలో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలని తీర్మానించారు. అంటే

ఆంధ్రమహాసభ రాజకీయ రూపం సంతరించుకునే దిశగా వెళ్లింది. 1940లో ఏడవ మహాసభ నాటికి హైదరాబాద్ స్టేట్ లో ప్రథమ సత్యాగ్రహం జరిగింది. రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మందుముల రామ చంద్రరావు సత్యాగ్రహం చేశారు. 1941లో చిలుకూరులో జరిగిన ఎనిమిదో సభకు రావి నారాయణ రెడ్డి అధ్యక్షులు. ఈ సభలోనే మొదటిసారి అభ్యుదయ భావాలు, నూతనాదర్శాలు రూపు కట్టాయి. రావి నారాయణ రెడ్డి అధ్యక్షోపన్యాసంలో ప్రపంచ యుద్ధాలు, అంతర్జాతీయ పరిస్థితులు, మహిళా స్వాతంత్ర్యం, ఆర్థిక స్వావలంబన లాంటి వాటివి అభ్యుదయ దృక్పథంలో పరిశీలనకు వచ్చాయి. కొత్త నిరసన పద్ధతులు అనుసరించడం మొదలైంది. పదవ ఆంధ్ర మహాసభ హైదరాబాద్‌లో జరిగింది. పట్టణ వాతావరణంలో జరిగిన సభ ఇదొక్కటే. 1944లో భువన గిరిలో జరిగిన పదకొండవ మహాసభ రావి నారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. కొత్త మార్గాన్ని అనుసరించింది. అధ్యక్షోపన్యాసంలో అంతర్జాతీయ సమస్యలను కూడా ప్రస్తావించారు. బెజవాడ నుంచి వంద మంది కమ్యూనిస్టు కార్యకర్తలు చంద్ర రాజేశ్వరరావు నాయకత్వంలో హాజరయ్యారు. పూర్తిగా వామపక్ష వాతావరణంలో బలీయమైన ప్రజా ఉద్యమ రూపం సంతరించుకుంది. 1945లో రావి నారాయణ రెడ్డి అధ్యక్షతన ఖమ్మం మహాసభ నాటికి ప్రజల్లో సామ్రాజ్యవాద వ్యతిరేకత బలపడింది. ప్రజాస్వామ్య వాంఛ బలీయమైంది. రాజకీయ చైతన్యమూ ఇనుమడించింది. ప్రజా పోరాటమే సమస్యల పరిష్కారానికి మార్గం అని గ్రహించారు. ఈ మహాసభకు 40,000 మంది హాజరు కావడమే పెద్ద మార్పు. మహాసభ తరవాత తెలంగాణా అంతటా రాజకీయ పోరాటాలు మొదలైనాయి. అంతిమంగా ఈ మహాసభ తరవాతే ఆంధ్రమహాసభకు చెందిన వారు సాయుధ పోరాటానికి సమాయత్తమయ్యారు.

కాల్పుల విరమణకు వేళాయె

బందీల విడుదలపై సందేహాలు

జెరుసలేం: ప్రపంచమంతా ఎదురుచూస్తున్న గాజా కాల్పుల విరమణ ఒప్పందానికి సమయం దగ్గరపడింది. ఆదివారం ఉదయం 6:30 గంటలకు ఇజ్రాయిల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి రానుంది. ఈ మేరకు ఖతార్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మీడియాకు వెల్లడించారు. ఈ రెండు వర్గాల కాల్పుల విరమణపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ గురువారం అధికారిక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. తొలివిడతగా ఆరు వారాల్లో బందీల మార్పిడి ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఒప్పందంతో గాజాలో మళ్లీ శాంతి వీచికలు వీస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ శాంతి ఒప్పందంతో బందీలుగా ఉన్న వందలాది మంది తమ కుటుంబ సభ్యులను కలుసుకునేందుకు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఇజ్రాయిల్ జైళ్లలో బందీలుగా ఉన్నవారిలో తొలి విడతగా 737 మందిని విడుదల చేయాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు న్యాయశాఖ ధ్రువీకరించింది. వీరిలో పురుషులు, మహిళలు సహా కొంతమంది చిన్నారులు ఉన్నారు. అయితే, ఖతార్ మంత్రి చెప్పినట్లుగా ఉదయం 6.30 గంటలకు బందీల విడుదల ప్రారంభం కాకపోవచ్చని, సాయంత్రం 4 గంటల వరకు ఈ విషయంపై ముందుకు వెళ్లబోమని ఇజ్రాయిల్ న్యాయశాఖ చెబుతోంది. బందీల మార్పిడిపై కచ్చితమైన స్పష్టత వచ్చిన తర్వాతే ముందడుగు వేస్తామని తెలిపింది.

కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినా జకారియా జుబేదీకి ప్రయోజనం కనిపించడం లేదు. పలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ ఆర్మీ విభాగానికి ఆయన నేతృత్వం వహిస్తున్నాడు. పలస్తీనియన్ల దృష్టిలో అతడు నిజమైన హీరో. అయితే, ఇజ్రాయిల్ విడుదల చేయబోతున్న జాబితాలో జకారియా పేరు లేదు. వామపక్ష నేత, లిబరేషన్ ఆఫ్ పలస్తీనా పార్టీ సభ్యుడు ఖలీఫా జరార్ మాత్రం విడుదలకానున్నారు. ఈ పార్టీని ఇజ్రాయిల్ సహా అమెరికా, ఈయూ కూడా ఉగ్రవాద గ్రూపులో చేర్చాయి. అయినప్పటికీ జరార్ విడుదలకు ఇజ్రాయిల్ సుముఖత చూపింది. జాబితా ప్రకారం 737 మందిని విడుదల చేయాలని ఇజ్రాయిల్ నిర్ణయించినప్పటికీ హమాస్ చెర నుంచి తమ దేశపౌరులు ఎంతమంది విడుదలవుతారన్న దానిపై తమ నిర్ణయం ఆధారపడి ఉంటుందని ఇజ్రాయిల్ అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు. అక్టోబరు 7,

2023న సరిహద్దులు దాటి ఇజ్రాయిల్‌లోకి ప్రవేశించి 1200 మంది ఇజ్రాయిల్ పౌరులను హతమార్చి... దాదాపు 251 మందిని హమాస్ బందీలుగా తీసుకెళ్లిపోయింది. అందులో 34 మంది మరణించినట్లు ఇజ్రాయిల్ అంచనా వేస్తోంది. హమాస్‌పై జరిపిన ఎదురుదాడిలో కొంతమందిని ఇజ్రాయిల్ విముక్తుల్ని చేసింది. ప్రస్తుతం 94 మంది గాజాలో ఉన్నారు. వారిలో తొలి విడతగా 33 మందిని హమాస్ విడుదల చేసే అవకాశం ఉంది. అక్టోబరు 7 దాడి తర్వాత పశ్చిమాసియాలో పరిస్థితులు ఒక్కసారిగా వేడెక్కాయి. హమాస్‌పై ఇజ్రాయిల్ ప్రతీకార దాడికి దిగింది. హమాస్‌కు మద్దతుగా హెజ్బొల్లా, హౌతీ ఉగ్రవాదులు ఇజ్రాయిల్‌పై బాంబులతో విరుచుకుపడ్డారు. ఇరాన్, ఇజ్రాయిల్ పరస్పర క్షిపణి దాడులకు పాల్పడ్డాయి. 46 వేల మంది పలస్తీనియన్లు ఇజ్రాయిల్ దాడుల్లో మృతి చెందారు. ఈ యుద్ధాన్ని నివారించడానికి ప్రపంచ దేశాలు తీవ్ర ప్రయత్నాలు చేశాయి. కాల్పుల విరమణ కోసం ఈజిప్టు, ఖతార్ రెండు పక్షాలతో చర్చలు జరిపాయి. ఈ ఒప్పందానికి అమెరికా మొదటినుంచి మద్దతుగా ఉంది. ప్రస్తుతం జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఖతార్ మధ్యవర్తిత్వం వహించింది. కాల్పుల విరమణకు రెండు వర్గాలు అంగీకరించడంతో ఆదివారం నుంచి అమల్లోకి రానుంది. ఒప్పందం సక్రమంగా అమలైతే పశ్చిమాసియాలో మళ్లీ శాంతి వీచికలు వీయనున్నాయి.

ప్రమాదంలో పిల్లల భవిష్యత్

(మూడోపేజీ తరువాయి)

పిల్లలు రుణాల బాధిత దేశాలలో నివసిస్తున్నారు. ఈ దేశాలలో శ్రేయస్సు కోసం అత్యవసర అంశాలైన విద్య, ఆరోగ్య సంరక్షణ, సామాజిక సేవలపై కేటాయింపులు తగ్గాయి. దీంతో15 ఆఫ్రికన్ దేశాలలో రుణ చెల్లింపులు విద్యకు కేటాయించిన నిధులను మించి ఉన్నాయి. ప్రపంచ బ్యాంకు అంచనా ప్రకారం రుణ చెల్లింపులు విద్యపై ఖర్చును 12.8 బిలియన్లు తగ్గించగలవు. దీంతో 1.8 బిలియన్ల మంది పిల్లలు ఆర్థిక నష్టాలకు గురవుతున్నారు. ప్రపంచ వాతావరణ మార్పుల కారణంగా పిల్లలకు సంబంధించిన సేవలు బలహీనపడుతున్నాయి. పిల్లల ఆరోగ్య సంరక్షణ, విద్య, మానసిక శ్రేయస్సుకు మద్దతు ఉండాలి. కానీ ప్రస్తుతం ప్రపంచ వాతావరణం ప్రకారం పిల్లలు ప్రతిస్పందించే చొరవలకు కేవలం 2.4 శాతం మాత్రమే కేటాయిస్తున్నారు. దీంతో పిల్లలకు అవసరమైన సేవలకు ప్రాధాన్యత లేకుండా పోతుంది. అదేసమయంలో డిజిటల్ అసమానత ప్రపంచంలో పెరుగుతోంది. ముఖ్యంగా తక్కువ ఆదాయ దేశాలలో 15-24 ఏళ్ల వయస్సు గల యువతకు అధిక ఆదాయ దేశాలలో ఇంటర్నెట్ సదుపాయం ఉంది. కానీ ఆఫ్రికాలో 53 శాతం మాత్రమే ఇంటర్నెట్ ఉపయోగిస్తున్నారు. అలాగే బాలికలు, వైకల్యాలున్న పిల్లలు ఈ డిజిటల్ అసమానతను మరింత అనుభవిస్తున్నారు. ఈ నివేదిక ప్రపంచానికి, ప్రభుత్వాలకు సూచన లాటిందిగా భావించవచ్చు. బలమైన సామాజిక వ్యవస్థలను నిర్మించడం, పిల్లల హక్కులను గౌరవిస్తూ, సమగ్ర, జవాబుదారీ విధానాలు తీసుకోవాలని ఆయా ప్రభుత్వాలకు నివేదిక సూచించింది. దీంతో పాటుగా డిజిటల్ సేవల్లో పిల్లల హక్కులను మరింత పటిష్టంగా అమలు చేయాలని కోరింది. భారతదేశంలో వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా ఉంది. 163 దేశాలలో భారతదేశం 26వ స్థానంలో ఉంది. అంటే తీవ్ర వేడి, వరదలు, వాయు కాలుష్యం వంటి ప్రమాదాలను పిల్లలు ఎదుర్కొంటున్నారు. 2000 తర్వాత వేడి గాలులకు గురైన పిల్లల సంఖ్య ఎనిమిది రెట్లు పెరిగింది. బాల కార్మికుల సమస్య కూడా అనేక ప్రాంతాలలో పెరుగుతోంది. భారతదేశంలో 259.6 మిలియన్ల మంది పిల్లలు ఉన్నారు. వీరిలో 10.1 మిలియన్ల మంది చిన్న పరిశ్రమలు, వ్యవసాయం, ఇతర పనులలో కార్మికులుగా పనిచేస్తున్నారు.

ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి కేపిటల్ దాడి నిందితులు

వాషింగ్టన్: డొనాల్డ్ ట్రంప్ రెండు రోజుల్లో అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో అమెరికా కేపిటల్‌పై దాడి చేసిన ఆయన మద్దతుదారులు పాల్గొననున్నారు. జనవరి 20న వాషింగ్టన్ డీసీలో జరిగే ఈ వేడుకకు హాజరయ్యేందుకు వారు కోర్టు నుంచి అనుమతి తీసుకున్నారని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. 2020లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ పరాజయం పాలయ్యారు. తర్వాత 2021 జనవరి 6న అమెరికా అధ్యక్షుడిగా బైడెన్ విజయాన్ని ధ్రువీకరించేందుకు వాషింగ్టన్

కేపిటల్ భవనంలో కాంగ్రెస్ సమావేశమైంది. ఆ సమావేశం జరగడానికి కొన్ని గంటల ముందు ట్రంప్ తన మద్దతుదారులను ఉద్దేశిస్తూ ప్రసంగించారు. అనంతరం ట్రంప్ మద్దతుదారులు వేలాదిగా కేపిటల్ భవనంలోకి చొచ్చుకెళ్లి విధ్వంసం సృష్టించారు. ఆ ఘటన ప్రపంచం మొత్తాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. అధ్యక్ష ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారని, బైడెన్ విజయాన్ని ధ్రువీకరించకుండా కాంగ్రెస్‌ను ఆపేందుకే కేపిటల్ భవనంపై ట్రంప్ మద్దతుదారులు దాడికి పాల్పడ్డారని వాషింగ్టన్ ఫెడరల్ కోర్టులో అభియోగాలు నమోదయ్యాయి. ఆ చార్జ్‌షీట్‌లో ట్రంప్ పేరు కూడా ఉంది. ట్రంప్ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరయ్యేందుకు అనుమతివ్వాలంటూ సుమారు 20 మంది ముద్దాయిలు కోర్టును ఆశ్రయించగా... వారిలో కొంతమందికి అనుమతి లభించిందని ఆ కథనాలు పేర్కొన్నాయి.

ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం

(మూడోపేజీ తరువాయి)

ధీటుగా అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. ప్రాధాన్యతాక్రమంలో మౌలిక వసతులు కల్పిస్తానన్నారు. క్రీడారగంపై దృష్టిసారించానన్నారు. క్రీడామైదానాలను, జిమ్ములను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కొత్తగూడెంలో విమానాశ్రయ నిర్మాణం, హరిత హోటల్, అభివృద్ధికి కొత్తగూడెం కార్పొరేషన్ అనివార్యమన్నారు. ప్రసాద్ బాబు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్ పాష, చైర్‌పర్సన్ సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, కమిషనర్ శేషాంజన్ స్వామి, డీఈ రవీందర్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, ధర్మరాజు, విజయ్ కుమార్, రూక్మెందర్ బండారు, అంబుల వేణు, లక్ష్మణ్, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, యండి. యూసుఫ్, నెరేళ్ల శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, లింగేష్, జోసెఫ్ పాల్గొన్నారు.

మెట్రో రైల్లో దాత గుండె తరలింపు

(మూడోపేజీ తరువాయి)

దాటేశారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ మరీ ఎక్కువగా ఉంటుంది గనుక గుండె తరలింపులో ఆలస్యం కావొద్దు అన్న ఉద్దేశంతో మెట్రో రైలులో దాన్ని పంపింపారు. శుక్రవారం రాత్రి 9.30 గంటల సమయంలో మెట్రో రైలు ద్వారా డోనార్ గుండెను తరలించారు. సునిశితమైన ప్లానింగ్, మెట్రో రైలు, వైద్యులు, ఆసుపత్రి వర్గాల సహకారంతో ఇది సఫలమైనట్లు తెలుస్తోంది. దీని కోసం హైదరాబాద్ మెట్రో సంస్థ ప్రత్యేక గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటు చేసింది.

వికాస్ ఇంజిన్ రీస్టార్ట్ డెమో విజయవంతం

(మూడోపేజీ తరువాయి)

60 సెకన్ల పాటు ఇంజిన్‌ను మండించి... 120 సెకన్ల పాటు షట్ ఆఫ్ చేసింది. తర్వాత రీస్టార్ట్ చేసి... ఏడు సెకన్ల పాటు మండించింది. ఈ ప్రక్రియలో ఇంజిన్‌లోని అన్ని పారామీటర్లు సాధారణంగా, ఊహించిన విధంగానే ఉన్నాయని ఇస్రో ప్రకటించింది. అంతరిక్షంలో ఉపగ్రహాలను ప్రయోగించిన వాహక నౌకలను మళ్లీ వినియోగించేందుకు చేస్తోన్న పరీక్షల్లో ఇదొక సానుకూల పరిణామం. రాకెట్‌లో ద్రవ ఇంధన దశలో వికాస్ ఇంజిన్ ఉంటుంది.

చిరుద్యోగులకు కష్టాలు దురదృష్టకరం

తక్షణమే వేతనాలు చెల్లించండి: హరీశ్‌రావు

విశాలాంధ్ర - హైదరాబాద్: ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు... చిరు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం దురదృష్టకరమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు శనివారం ఓ ప్రకటనలో విమర్శించారు. నెలలు గడుస్తున్నా వేతనాలు చెల్లించక పోవడటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేశామని ఢిల్లీ వెళ్లి అబద్ధాలు ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి... వేతనాలు అందక ఉద్యోగులు రోడ్డెక్కుతున్న దుస్థితి మీకు తెలియదా అని నిలదీశారు. పంచాయతీ కార్మికులు, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ ఉద్యోగులు, మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులు వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓలు... ఇలా వేలాదిమంది చిరు ఉద్యోగులు జీతాలు ఇవ్వాలని ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకున్న దయనీయ పరిస్థితి ఏర్పడిందన్నారు. అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గపు చర్య అన్నారు. కుటుంబ పోషణ భారమై, అప్పుల పాలవుతున్నారని పేర్కొన్నారు. కుర్చీ కాపాడుకోవడం కోసం ఢిల్లీకి చక్కర్లు కొట్టడం, విదేశాలకు వెళ్లి వేల కోట్ల పెట్టుబడులు తెస్తున్నామనే డబ్బా ప్రచారం చేసుకోవడం మానేసి, పాలనపై దృష్టి సారించాలని సూచించారు. చిరుద్యోగులందరికీ సకాలంలో వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆర్జీకర్ హత్యాచార ఘటన నిందితుడు

సంజయ్‌రాయ్ దోషి

(మూడోపేజీ తరువాయి)

తీసుకువచ్చారు. తాను ఏ తప్పు చేయలేదని, తనను తప్పుడు కేసులో ఇరికించారని జడ్జికి సంజయ్ తెలిపాడు. అతనికి సోమవారం మాట్లాడే అవకాశం ఇస్తామని న్యాయమూర్తి వెల్లడించారు. ఈ తీర్పును తాను గౌరవిస్తున్నానని మృతురాలి తండ్రి కోర్టులో కన్నీటిపర్యంతమయ్యారు. గతఏడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీకర్ ఆసుపత్రి సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన తీవ్ర నిరసనలకు దారితీసింది. పశ్చిమ బెంగాల్ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును కోల్‌కతా పోలీసుల నుంచి సీబీఐ స్వీకరించి, విచారించింది. దీనిలో భాగంగా ప్రత్యేక కోర్టుకు అభియోగాలు సమర్పించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పేరును మాత్రమే చార్జ్‌షీట్‌లో చేర్చింది. సామూహిక అత్యాచారం విషయాన్ని అభియోగ పత్రంలో ప్రస్తావించలేదు. ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, తాలా పోలీస్ స్టేషన్ మాజీ ఆఫీసర్ ఇంచార్జి అభిజిత్ మండల్‌ను అరెస్టు చేసింది. సాక్ష్యాలు తారుమారుచేశారన్న ఆరోపణలపై వారు అరెస్టు కాగా... తర్వాత వారికి ప్రత్యేక న్యాయస్థానంలో బెయిల్ లభించింది. వారు అరెస్టయిన దగ్గరినుంచి 90 రోజుల్లో అనుబంధ చార్జ్‌షీట్ దాఖలు చేయకపోవడంతో బెయిల్ లభించింది. తీర్పు నేపథ్యంలో కోర్టు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

సీబీఐ పిలవలేదు: వైద్యురాలి తండ్రి

పశ్చిమ బెంగాల్‌లోని ఆర్జీకర్ ప్రభుత్వ ఆసుపత్రిలో హత్యాచార ఘటనపై స్థానిక సీల్దా కోర్టు తీర్పు వెలువరించడానికి ముందు మృతురాలి తండ్రి కీలక వ్యాఖ్యలు చేశారు. కోర్టులో జరుగుతున్న విచారణకు సీబీఐ తమని పిలవలేదని చెప్పారు. తమ న్యాయవాది కూడా కోర్టుకు వెళ్లొద్దని చెప్పారన్నారు. దర్యాప్తు చేపట్టిన నాటినుంచి సీబీఐ అధికారులు ఒకటి, రెండుసార్లు మాత్రమే తమ ఇంటికి వచ్చారన్నారు. విచారణ ఎంతవరకు వచ్చిందని ప్రశ్నిస్తే... జరుగుతోందని మాత్రమే చెబుతున్నారని, వివరాలు తమకు తెలియజేయట్లేదని ఆవేదన వ్యక్తంచేశారు.

తమ కూతురి గొంతుపై గాయాలున్నా స్వాబ్ సేకరించలేదని, కేసు ఛేదించడానికి సీబీఐ ఎక్కువగా ప్రయత్నించడం లేదని ఆరోపించారు. ఈ ఘటనలో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నట్లుగా డీఎన్ఏ నివేదికలో వెల్లడైందని అధికారులు చెప్పారన్నారు.

ఏపీలో దశలవారీగా స్మార్ట్ మీటర్లు

(మూడోపేజీ తరువాయి)

కోరాయి. వ్యవసాయ పంపు సెట్లకు మినహా మిగిలిన వినియోగదారులందరికీ సమర్థవంతంగా వినియోగించడానికి ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయినట్లు డిస్కమ్‌లు తెలిపాయి. స్మార్ట్ మీటర్ల వినియోగానికి సంబంధించి గత ఏడాది జనవరి 10న, మే 7న... అప్పటి వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ప్రతిపాదనలు సమర్పించినట్లు తాజాగా ఈఆర్‌సీకి అందజేసిన నివేదికలో డిస్కమ్‌లు తెలిపాయి. అయితే, ఈ ప్రతిపాదనలను అప్పట్లో టీడీపీ వ్యతిరేకించింది. కానీ, టీడీపీ - జనసేన - బీజేపీ కూటమి ప్రభుత్వం తాజాగా అవే ప్రతిపాదనలను మళ్లీ సమర్పించింది. దీనిని వినియోగదారులందరికీ వర్తింపజేయడంతో పాటు డిమాండ్‌ను బట్టి టారిఫ్ మార్చేందుకు ఈఆర్‌సీ అనుమతి కోరింది. కేంద్రం ఆదేశాల మేరకు ఎల్‌టీ వినియోగదారులకు కూడా స్మార్ట్‌మీటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఏఆర్ఆర్‌లో పేర్కొంది. కేంద్ర విద్యుత్ శాఖ ప్రతిపాదిత ఆర్‌డీఎస్ఎస్‌లో భాగంగా 2025 మార్చి నాటికి దేశమంతటా అన్ని రాష్ట్రాలూ స్మార్ట్ విద్యుత్ మీటర్లు వినియోగించాలని ఇచ్చిన ఆదేశాల మేరకే తాము డిస్కమ్‌లకు మార్గదర్శకాలు ఇచ్చామని వైసీపీ ప్రభుత్వం అప్పట్లో ప్రకటించింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని 18.58 లక్షల వ్యవసాయ సర్వీసులకు స్మార్ట్ మీటర్లను అమర్చాలని గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్ల బిగింపును, గృహ వినియోగానికి ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల బిగింపును తొలి నుంచి వామపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కొంత వెనక్కు తగ్గింది. వ్యవసాయం కోసం వినియోగించే మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రసక్తే లేదని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం తెచ్చిన ప్రతిపాదనలను ఎత్తివేస్తున్నామని నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనే ఆయన ప్రకటించారు. దీంతో తొలిదశగా రాష్ట్రంలోని మూడు డిస్కంల పరిధిలోని అన్ని జిల్లాల్లో పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలోనూ స్మార్ట్ మీటర్లు అమరుస్తోంది. మూడు నెలల నుంచి ఈ ప్రక్రియ కొనసాగుతోంది. తాజాగా గ్రామీణ ప్రాంతాల్లోనూ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. తాగునీటి పథకాలు, వీధి దీపాలు, స్థానిక సంస్థలు, పంచాయతీ కార్యాలయాలకు కూడా వీటిని బిగిస్తున్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో బిల్లులు రెట్టింపవుతాయన్న ఆందోళన అవసరం లేదని, గతంలో మాదిరిగానే విద్యుత్ బిల్లులు వస్తాయని, ప్రీ పెయిడ్ విధానం ఉండదని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. అయితే పనిచేస్తున్న విద్యుత్ మీటర్లను తొలగించి వాటి స్థానంలో కొత్తగా స్మార్ట్ మీటర్ల బిగింపు ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొత్త టెక్నాలజీకి అనుగుణంగా అడ్వాన్స్‌డ్ ఫీచర్లు ఉన్న మీటర్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల ఉపయోగం ఏమిటంటే... ఆ మీటర్లు బిగించిన తర్వాత సిబ్బంది ప్రతినెలా వచ్చి రీడింగ్ తీయాల్సిన అవసరం ఉండదు. ఆన్‌లైన్ ద్వారా మానీటరింగ్ కేంద్రానికి మీటర్ రీడింగ్ చేరుతుంది. ఎన్ని యూనిట్లు వాడారు? ఎంత బిల్లు చెల్లించాలి? అన్న వివరాలు సంబంధిత వినియోగదారుడి మొబైల్ ఫోన్‌కు సందేశం అందుతుంది. గడువులోగా బిల్లు చెల్లించకపోతే మానీటరింగ్ కేంద్రం నుంచే స్మార్ట్ మీటర్ ద్వారా విద్యుత్ సరఫరా నిలిపివేసే అవకాశం అధికారులకు ఉంటుంది. లైన్‌మెన్‌లు ఇళ్లకు వచ్చి ఫ్యూజులు తీసుకెళ్లాల్సిన పని ఉండదు. అంతేకాకుండా విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఎక్కడ, ఎందుకు నిలిచిపోయిందో స్మార్ట్ మీటర్ ద్వారా వెంటనే మానీటరింగ్ కేంద్రానికి సంకేతాలు వెళతాయి. దీంతో సిబ్బంది నేరుగా అక్కడకు వెళ్లి సమస్యను పరిష్కరిస్తారని డిస్కంల అధికారులు చెబుతున్నారు.

కేజ్రీవాల్ కారుపై దాడి

(మూడోపేజీ తరువాయి)

కార్యకర్తలను ఢీకొట్టిందని ఆరోపించారు. దీనిపై ఆప్ 'ఎక్స్' ఖాతాలో స్పందిస్తూ, 'ఓటమి భయంతోనే బీజేపీ అరవింద్ కేజ్రీవాల్‌పై దాడి చేయడానికి తన గూండాలను రప్పించింది' అని పేర్కొన్నారు. 'ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు, బీజేపీ అభ్యర్థి పర్వేశ్ వర్మ గూండాలు అరవింద్ కేజ్రీవాల్ లక్ష్యంగా దాడి చేయడానికి గూండాలను రప్పించారు. ఆయన ప్రచారం చేయకుండా అడ్డుకున్నారు. కేజ్రీవాల్‌పై మీ పిరికి దాడి కారణంగా వెనక్కి తగ్గడం లేదు. ఢిల్లీ ప్రజలు మీకు తగిన సమాధానం ఇస్తారు' అని పేర్కొంది. కేజ్రీవాల్ పార్టీ సహచరుడు మనీశ్ సిసోడియా ఈ దాడిని ఖండించారు. 'అరవింద్ కేజ్రీవాల్ పనికి వ్యతిరేకంగా పోరాడటానికి మీకు ధైర్యం లేకపోవడంతో మీరు మీ గూండాలతో అతనిపై దాడి చేయించారు. బీజేపీ చేస్తున్న చౌకబారు, నీచమైన రాజకీయాలు మరొకటి ఉండవు. దీనికి ప్రజలు మీకు తగిన సమాధానం ఇస్తారని బీజేపీ అర్థం చేసుకోవాలి' అని సిసోడియా అన్నారు.

ఒక వీడియోలో, నల్లటి ఎస్‌యూవీలో రెండు వైపులా భద్రతా సిబ్బంది చుట్టుముట్టబడి ఉండగా, కొంతమంది నిరసనకారులు కారును అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఒక చివర నుంచి ఒక పెద్ద రాయి కేజ్రీవాల్ కూర్చున్న కారుపై పడింది. ఇదిలాఉండగా, బుధవారం ఖలిస్తాన్ అనుకూల గ్రూపు కేజ్రీవాల్‌పై దాడికి కుట్ర పన్నుతున్నట్లు నిఘా నివేదికల మధ్య... మూడు సార్లు ముఖ్యమంత్రి అయిన కేజ్రీవాల్ మాట్లాడుతూ 'దేవుడు నన్ను రక్షిస్తాడు' అని అన్నారు. జడ్-ప్లస్ రక్షణ కింద కేజ్రీవాల్... పైలట్, ఎస్కార్ట్ బృందాలు, శోధన, వేగిర విభాగాలతో సహా 63 మంది సిబ్బందితో కూడిన సమగ్ర రక్షణ వివరాలను కలిగి ఉన్నారు. అదనంగా, కేంద్ర సాయుధ పోలీసు దళాలు (సీఏపీఎఫ్‌లు) నుంచి 15 మంది యూనిఫాం సిబ్బందిని ఆయన రక్షణ కోసం నియమించారు.

బీఆర్ఎస్... అబద్ధాల పుట్టుక

(మూడోపేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు... దావోస్ వెళ్లారని, గతంలో రూ.46 వేల కోట్లు పెట్టుబడులు తెచ్చారని గుర్తు చేశారు. సంపద సృష్టించి ప్రతి ఒక్కరికి పంచడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. సవాళ్లను అధిగమించి నిరంతరం నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామన్నారు. గత మార్చి 8న 15,623 మెగావాట్ల పీక్ డిమాండ్ ను తట్టుకొని సరఫరా చేశామన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి, ఫ్యూచర్ సిటీ ఏర్పాటు, కొత్త పరిశ్రమల విద్యుత్ డిమాండ్ ను పరిగణలోకి తీసుకొని 2029-30 నాటికి 22,448 మెగావాట్లు, 2034-35 నాటికి 31,809 మెగావాట్ల విద్యుత్ సరఫరాకు కసరత్తు చేపట్టామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం న్యూ ఎనర్జీ పాలసీని గాలికి వదిలేసిందన్నారు. న్యూ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చి 2035 నాటికి రాష్ట్రంలో 40 వేల మెగావాట్ల క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. 28 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు ఉచితంగా విద్యుత్తును అందజేస్తున్నాం. దీనికి సంబంధించి రూ.8,729 కోట్లు ఆర్థిక శాఖ నుంచి రైతుల పక్షాన డిస్కమ్‌లకు చెల్లిస్తున్నట్లు వివరించారు. గృహ జ్యోతి పథకానికి ప్రతినెల రూ.148.5 కోట్లు చొప్పున ఇప్పటివరకు విద్యుత్ శాఖకు రూ.1,485 కోట్లు చెల్లించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో 25 గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి సోలార్ గ్రామాలుగా మార్చబోతున్నామని, వ్యవసాయ పంపు సెట్లకు, గృహాలకు రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు. విద్యుత్ శాఖ ఉద్యోగులకు పెండింగ్ డీఏ విడుదలకు ఉత్తర్వులు జారీ చేశారు.

సహకారానికి సానుకూలం

(మూడోపేజీ తరువాయి)

డేటా సెంటర్ ముందుకు వచ్చింది. ముచ్చర్ల సమీపంలోని మీరాన్ పేటలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ క్యాంపస్‌ను స్థాపించేందుకు ఈ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. సీఎం, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు... అక్కడి ఎస్టీటీ గ్లోబల్ డేటా సెంటర్ కార్యాలయాన్ని సందర్శించి కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ముఖ్యమంత్రి సమక్షంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ఎస్‌టీటీ గ్రూప్ సీఈవో బ్రూనో లోపెజ్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. 100 మెగావాట్ల సామర్థ్యంతో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రెడీ డేటా కేంద్రాన్ని ఈ కంపెనీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పనుంది. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే హైదరాబాద్ డేటా సెంటర్లకు రాజధానిగా అవతరిస్తుందని అన్నారు. తెలంగాణతో కలిసి పని చేయటం గౌరవంగా ఉందని ఎస్టీటీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ ప్రెసిడెంట్, గ్రూప్ సీఈవో బ్రూనో లోపెజ్ అన్నారు. ప్రపంచానికి హైదరాబాద్ డేట్ హబ్‌గా మారుతుందని మంత్రి శ్రీధర్‌బాబు ధీమా వ్యక్తం చేశారు. కాగా, ముఖ్యమంత్రి సారథ్యంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం రెండో రోజైన శనివారం సింగపూర్ పర్యటన విజయవంతమైంది.

మనకు ఎన్టీఆర్ స్ఫూర్తి

విశాలాంధ్ర- మైదుకూరు: తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా ఉంటారని, తెలుగువారి ఆత్మగౌరవం కోసం అనుక్షణం తపించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొనియాడారు. ఎన్టీఆర్ అంటే తెలుగు ఆత్మగౌరవం, పేదల గుండెల్లో చెరగని జ్ఞాపకం, బడుగువర్గాల ధైర్యమని చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజాన్ని సాధిస్తామని చెప్పారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కడప జిల్లా మైదుకూరులో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళి అర్పించారు. చంద్రబాబు మాట్లాడుతూ రాజకీయాలకు ఎన్టీఆర్ కొత్త నిర్వచనం చెప్పారని, రాజకీయం అంటే పెత్తందారీ విధానం కాదని నిరూపించారన్నారు. 9 నెలల్లోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడం ప్రపంచంలో ఒక్క ఎన్టీఆర్‌కే సాధ్యమైందన్నారు. ప్రజా సంక్షేమానికి కొత్త అర్థం చెప్పారన్నారు. సంస్కరణలకు నాంది పలికారన్నారు. ఆహార భద్రత గురించి ఇప్పుడు దేశమంతా మాట్లాడుతోందని, కానీ ఎన్టీఆర్ పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చి...ఆదుకున్నారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో తమ ప్రభుత్వం రూ.4 వేల పింఛను ఇస్తోందన్నారు. బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించారని తెలిపారు. రైతు కుటుంబంలో పుట్టిన ఎన్టీఆర్ సినీ వినీలాకాశంలో వెలుగొందారని గుర్తుచేశారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లకు పునాది వేశారన్నారు. పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలనేది ఎన్టీఆర్ కల అని, పేదరికం లేని సమాజం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు.

నాడు ఎన్టీఆర్ రాయలసీమ ప్రజల దాహార్తిని తీర్చేందుకు, సాగు నీరందించేందుకు తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు నగరి వంటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారన్నారు. కడప జిల్లాలో గండికోట ఎన్టీఆర్ చలవేనని చంద్రబాబు గుర్తు చేశారు. వైసీపీ నేతలకు తెలిసింది కథలు చెప్పడమేనన్నారు. నీటి పారుదల ప్రాజెక్టులు టీడీపీ నిర్మించిందని, భవిష్యత్‌లో కడప జిల్లా హార్టికల్చర్ హబ్‌గా తయారవుతుందని చంద్రబాబు తెలిపారు. రాయలసీమలో ప్రత్యేకించి కడపలో ఫ్యాక్షన్ రాజకీయాలను తెలుగుదేశం పార్టీ అణచివేసిందన్నారు. ప్రపంచంలోనే అందమైన ప్రదేశాల్లో గండికోట ఒకటని, దీనిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ముఖ్యమంత్రి చెప్పారు. ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గండికోటకు కేంద్రం ఇప్పటికే రూ.80 కోట్లు మంజూరు చేసిందన్నారు. సీమ రైతాంగం మీసం తిప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. 'ఏపీ జీవనాడి పోలవరం. 4 వేల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలోకి వృథాగా పోతోంది. నేను ముందస్తు జాగ్రత్తలు తీసుకొని రాయలసీమలో ప్రాజెక్టులను నీటితో నింపాను. పోలవరం నుంచి 300 టీఎంసీల నీరు సీమకు వస్తే ఇక్కడ ప్రగతి పరుగులు పెడుతుంది. గత ప్రభుత్వం పోలవరాన్ని గోదావరిలో ముంచేసింది. రూ.12,157 కోట్ల కేంద్రం నిధులతో మొదటిదశ డయాఫ్రం వాల్ ప్రారంభించాం. రెండేళ్లలో పోలవరం పూర్తిచేస్తాం. ఇప్పటికే పోలవరాన్ని కృష్ణాకు అనుసంధానం చేశామన్నారు.

మావోయిస్టు అగ్ర నేత చొక్కారావు మృతి

(మూడోపేజీ తరువాయి)

ప్రభుత్వాలు, భద్రతా దళాలు బీజాపూర్ జిల్లాలోని పూజారి కంకేర్ ప్రాంతంలో 'ఆపరేషన్' పేరుతో క్రూరమైన, అమానవీయ అణచివేత ప్రచారాన్ని నిర్వహించాయని లేఖలో వివరించింది. పెట్టుబడిదారీ రాజ్యాధికారం ఆదేశానుసారం బస్తర్ సహజ వనరులను దోచుకోవడం, వారి భూములు, అడవుల నుంచి గిరిజనులను నిర్మూలించడం ఈ ప్రచారం నిజమైన లక్ష్యమని పేర్కొంది. ఈ ఆపరేషన్‌లో తమ సంస్థకు 18 మందిని కోల్పోయామని, వీరు తమ చివరి శ్వాస వరకు పెట్టుబడిదారీ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారని, ముఖ్యంగా దామోదర్ ధైర్యసాహసాలను ప్రదర్శించి, పోరాడుతూ అమరుడయ్యాడని వివరించింది. ఈ 'ఆపరేషన్' లో దంతెవాడ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ కమ్లోషన్ కశ్యప్, బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ నేతృత్వంలో 5 వేల మందికి పైగా హిందూత్వ ఫాసిస్ట్ సైనికులు అత్యాధునిక ఆయుధాలతో తమ సహచరులకు వ్యతిరేకంగా వచ్చారని పేర్కొంది. ఈ 'మావోయిస్టు నిర్మూలన' ప్రచారం కింద గిరిజన సంఘాలు ఎక్కువగా లక్ష్యమవుతున్నాయని, జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ఈ అమానవీయ దురాగతాలను బహిర్గతం చేయాలని అభ్యుదయ మేధావులు, పాత్రికేయులు, మానవ హక్కుల కార్యకర్తలు, ప్రజా సంఘాలందరికీ విజ్ఞప్తి చేసింది.

విశాలాంధ్ర హైదరాబాద్

ప్రభుత్వ పథకాలను పేదలకు చేరవేయడంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రధానపాత్ర వహించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

విశాలాంధ్ర - హైదరాబాద్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రధాన పాత్ర వహించాలని హైద్రాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం హైదరాబాద్ జిల్లా గజిటెడ్ ఉద్యోగుల సంఘం 2025 సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగ పడే సంక్షేమ పథకాలు అమలు చేయడంలో గెజిటెడ్ ఉద్యోగులు తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో చేపట్టిన కుల గణనకు ఎలాంటి ఇబ్బంధులు లేకుండా భాధ్యతతో సమర్ధవంతంగా పూర్తి చేశారన్నారు. గత సంవత్సరం కంటే సంవత్సరం ఉద్యోగులు ఆరోగ్య పరంగా, బాగుండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో 42 వేల మంది గెజిటెడ్ అధికారులు ఉన్నారని వారు ప్రభుత్వ ఉద్యుగులకు దిక్సూచిక నిలవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన టిజిఓ ఉద్యోగుల సంఘం 2025 డైరీని ఆవిష్కరించారు. టిజిఓస్ సెంట్రల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, బి.శ్యాంజగన్ మోహన్ రావు, పరమేశ్వర్‌రెడ్డి, సుజాత హైదరాబాద్ కార్యదర్శి ఖాదర్, ఆశన్న, డాక్టర్ ఎన్.సురేందర్, కోటాజి, ఎన్జీలరెడ్డి, వెంకటరమణారెడ్డి, శ్రవణ్ కుమార్, శ్రీరాములు, డాక్టర్ రమేష్, డాక్టర్ సందీప్, పసుపులేటి శ్రీనివాస్, ప్రభాకర్, డాక్టర్ సునీత జోషి, టీఎన్జీవో జిల్లా నాయకుడు విక్రమ్, వివిధ విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు జిల్లాలో ఉన్న గజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

మిషన్ మోడ్‌లో ఫైల్స్‌ను పరిష్కరించాలి : కలెక్టర్

కలెక్టర్ కార్యాలయంలో వివిధ సెక్షన్‌లలో పెండింగ్‌లో ఉన్న ఫైల్స్‌ను మిషన్ మోడ్‌లో పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సెక్షన్ సూపరిం టెండెంట్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం కలెక్టరేట్‌లోని అన్ని సెక్షన్స్‌లతో సెక్షన్‌ల వారీగా సమీక్షించారు. ఒక్కొక్క సెక్షన్‌ను సమీక్షిస్తూ ఎన్ని ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఫైల్స్‌ను సమయానికి సమర్ధవంతంగా పరిష్కారం చేయాలనిసూచించారు. పెండింగ్ ఫైల్స్‌ను ట్రాక్ చేసి చర్యలు తీసుకోవాలని, ఫైల్స్‌ను ఎక్సెల్ షీట్‌లో నమోదు చేసి ఏ ఫైల్స్ పెండింగ్ ఉన్నాయి. వాటి పరిష్కారం కోసం ప్రతివారం సంబంధిత సెక్షన్ సిబ్బందితో సూపరింటెండెంట్‌లు సమీక్షించి ఫైల్‌లు క్లోజ్ అయ్యే వరకు ఫాలో అప్ చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి ఈ. వెంకటచారి, సెక్షన్ సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో వారసత్వ శిలలకు ప్రత్యేక స్థానం

విశాలాంధ్ర - హైదరాబాద్ : గతానికి వర్తమానానికి అనుసంధానం చరిత్ర అని, చరిత్రలో వారసత్వ శిలలకు ప్రత్యేక స్థానం ఉందని, వాటిని రక్షించుకునే బాధ్యత పౌర సమాజంపై ఉందని తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు అన్నారు. ప్రకృతి, చరిత్రను పరిరక్షించుకునే భాగంగా తెలుగు విశ్వవిద్యాలయం చరిత్ర, సంస్కృతి, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రాంగణంలో గల విభిన్న ఆకృతులున్న రాతి శిలల సమీపంలో ప్రాకృతిక శిలలను కాపాడుకుందాం అనే కార్యక్రమంలో పాల్గొన్న వర్సిటీ వి.సి.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకొనే విధంగా చరిత్ర గ్రంథాల సూచికలను తయారు చేయాలని అవి భవిష్యత్ చరిత్రకారులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని హితవు పలికారు. దేశ వారసత్వ సంపదను విచ్ఛిన్నం చేయరాదని అది ప్రకృతిలో అంతర్భాగమని ప్రముఖ చరిత్రకారులు తెలుగు వర్సిటీ చరిత్ర, సంస్కృతి పర్యాటక శాఖ ఆచార్యులు డా.శ్రీనివాసన్ అన్నారు. విశిష్ఠ అతిథిగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా రిటైర్డ్ డైరెక్టర్ డా.మహేందర్ రెడ్డి, హిస్టరీ శాఖ శాఖాధిపతి డా. వనజా ఉదయ్, డా.వెంకటేశం పాల్గొన్నారు.

చిత్తరమ్మ జాతరకు ఎంపీ ఈటెలకు ఆహ్వానం

విశాలాంధ్ర - కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి 125 డివిజన్ గాజుల రామారం చిత్తరమ్మ జాతర వేడుకల సందర్భంగా శుక్ర వారం, స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఎంపీ ఈటెల రాజేందర్ ను ఆయన నివాస కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని కోరుతూ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు శంకర్‌రెడ్డి, ప్రకాష్, బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రచ్చ చక్రధర్, నాయక్ పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు లయన్స్ క్లబ్ చేయూత

విశాలాంధ్ర - శేరిలింగంపల్లి : అనారో గ్యంతో బాధపడుతున్న మహిళకు లయన్స్‌క్లబ్ ఆఫ్ హోప్ చేయూతనందిం చింది. చందానగర్ హుడా కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో అల్మాస్‌గూడకు చెందిన ఉమాదేవి అనారోగ్యంతో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న క్లబ్ ఫౌండర్ అధ్యక్షుడు కొండ విజయ్, కోఆర్డినేటర్ రమణ చేతుల మీదుగా బాధితురాలకు రూ.10 వేల రూపాయలను అందచేశారు. తమ క్లబ్ ద్వారా రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ హెహాప్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ట్రెజరర్ రెడ్డి ప్రవీణ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బర్కా మల్లేష్ యాదవ్, సింగిదారి రాజశేఖర్, మారం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

8వ డివిజన్‌లో పర్యటించిన మేయర్ అమర్ సింగ్

విశాలాంధ్ర - మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్‌లో మేయర్ అమర్‌సింగ్ పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమీషనర్ త్రిలేశ్వర్‌రావు, డిఈ సాయి నాథ్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

26న నాలుగు ప్రతిష్టాత్మక పథకాలు ప్రారంభం

మంత్రి సీతక్క

విశాలాంధ్ర - హైదరాబాద్ : వచ్చే గణతంత్ర దినోత్సవం నుంచి నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను ప్రభుత్వం ప్రారంభించబోతోందని మంత్రి సీతక్క చెప్పారు. మొదటగా సొంత భూమిలేని ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక చేయుత అందించబోతు న్నామని పేర్కొన్నారు. శనివారం ఎర్రమంజిల్లోని మిషన్ భగీరథ కార్యాలయంలో డిఆర్డిఓలతో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు పై జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో ఇటువంటి పథకం లేదని పేర్కొన్నారు. వ్యవసాయ కూలీల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా నగదు బదిలీ చేస్తున్నామని, కుటుంబంలో ఉండే ఉపాధి హామీ మహిళా కూలీ బ్యాంకు ఖాతాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని జమ చేస్తామని వివరించారు. రాష్ట్రంలో మహిళా పక్షపాతి ప్రభుత్వం ఉందని అందుకే మహిళల ఖాతాల్లోకి ఈ నగదు బదిలీ చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి పథకాన్ని తీసుకురావడం పేద కుటుంబం నుంచి వచ్చిన నాకు ఎంతో సంతోషం కలిగించిందన్నారు. నేను ప్రాతినిధ్యం వహిస్తున్న పంచాయతీరాజ్ శాఖ చేతుల మీదుగా కూలీలకు ఆర్థిక చేత అందించడం సంతోషంగా ఉందని అన్నారు. చిన్న పొరపాటు జరిగిన లబ్ధిదారులకు నష్టం వాటిల్లుతోందని కావున జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. చారిత్రాత్మక ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను విజయవంతం చేయాలని, గ్రామ సభ వేదికగానే అర్హుల గుర్తింపు, లబ్ధిదారుల ఎంపిక జరగాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో గ్రామ సభలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, గ్రామసభ నిర్ణయమే తుది నిర్ణయం అన్నారు. మానవీయ దృక్పథంతో, సామాజిక స్పృహతో అధికారులు వ్యవహరించాలని, సాంకేతిక కారణాలతో పేదలకు నష్టం వాటిల్ల లేకుండా చూడాలన్నారు. పేదలకు లబ్ధి చేకూర్చేలా, ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా అధికారులు పనిచేయాలని తెలిపారు. రైతులకు కూలీలకు పంచాయతీ పెట్టేలా టిఆర్ఎస్ వ్యవహరిస్తోందని, అర ఎకరం ఉన్న రైతు కన్నా, ఏ భూమి లేని కూలికే అధిక లబ్ధి చేకూరుతుందని కూలీలను అవమానపరిచేలా టిఆర్ఎస్ మాట్లాడుతోందని విమర్శించారు. రైతులకు రైతు భరోసా, పంట బోనస్ ద్వారా కౌలు రైతులకు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా కూలీలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం నిరంతర ప్రక్రియ, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమల్లో తలెత్తే లోటుపాట్లను సవరిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరా ఆత్మీయ భరోసా అందిస్తామన్నారు. కూలీ భరోసాను విఫలం చేసే కుట్రకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. గ్రామ సభల్లో కవ్వింపు చర్యలకు పాల్పడే అవకాశాలున్నాయని కావున ఈ విషయంలో కూలీలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా సామరస్య పూర్వక వాతావరణంలో గ్రామసభలు జరిపించాలన్నారు.

నూతన బస్ డిపోలు, బస్టాండ్లకు బోర్డు అనుమతి

మంత్రి పొన్నం

విశాలాంధ్ర - హైదరాబాద్ : రాష్ట్రంలో పలు కొత్త బస్ డిపోలు, బస్ స్టేషన్ల నిర్మాణం, బస్ స్టేషన్ల విస్తరణకు ఆర్టీసీ బోర్డు అనుమతి లభించింది. హైదరాబాద్ బస్ భవన్‌లో శనివారం ఆర్టీసీ బోర్డు సమావేశమైన నేపథ్యంలో కొత్త డిపోలు, బస్ స్టేషన్‌లకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా, పెద్దపల్లిలో కొత్త బస్ డిపో కోసం నిర్మాణం కోసం రూ.11.70 కోట్లు కేటాయిస్తూ అనుమతివ్వగా, ములుగు జిల్లా ఏటూరు నాగారంలో కొత్త బస్ డిపో నిర్మాణం కోసం రూ.6.28 కోట్లు కేటాయిస్తూ అనుమతిచ్చారు. అదేవిధంగా ములుగు జిల్లా ములుగులో కొత్త బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ. 5.11 కోట్లు, సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో కొత్త బస్ స్టేషన్ కోసం రూ. 3.75 కోట్లు, ఖమ్మం జిల్లా మధిరలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ.10.00 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అలాగే ములుగు జిల్లా మంగపేట లో కొత్త బస్‌స్టేషన్ నిర్మాణానికి రూ.51.00 లక్షలు, పెద్దపల్లి జిల్లా మంథని బస్ స్టేషన్ విస్తరణ కోసం రూ.95.00 లక్షలు, సూర్యాపేట జిల్లా కోదాడ్ వద్ద ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ. 17.95 కోట్లను కేటాయించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రాబోయే "సరస్వతి పుష్కరాల" దృష్ట్యా ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 3.95 కోట్లు కేటాయిస్తూ ఆర్టీసీ బోర్డు అనుమతులు ఇచ్చింది. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడు తూ రాష్ట్రంలో కొత్త డిపోల ఏర్పాటుతో పాటు ప్రస్తుతమున్న 97 డిపోలు, బస్‌స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగిందని, అందుకు అనుగుణంగా కొత్త బస్ స్టేషన్ల నిర్మాణంతో పాటు ఉన్నవాటిని విస్తరిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఒకవైపు కొత్త బస్సులను కొనుగోలు చేస్తూనే మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. బోర్డు అనుమతి లభించిన నూతన డిపోలు, బస్ స్టేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్టీసీ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

పోరాడి విజయం సాధించిన విశాఖ స్టీల్ కార్మికులకు జేజేలు

విశాలాంధ్ర - హైదరాబాద్ : విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటుపరం చేయటానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలను భగ్నం చేస్తూ సంవత్సరాల తరబడి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడి విశాఖ స్టీల్ కార్మికులు విజయం సాధించారని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.యస్.బోస్ అన్నారు. ఈ స్టీల్ ప్లాంటును సొంతం చేసుకోవటానికి పథకం రచించిన ఆదానీ ఆశలు కార్మికవర్గం అడియాశలు చేసిందని అన్నారు. గత వైఎస్సార్‌సిపి ప్రభుత్వం ఓడిపోయి ప్రస్తుత ప్రభుత్వం గెలిచిన తర్వాత కూడా విశాఖ స్టీల్ ప్లాంట్ అంశం డోలాయమానంలో ఉంది. ప్రస్తుత స్టీల్ కేంద్ర మంత్రి కుమార్ స్వామి 2024 చివరలో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించి పోరాటం చేస్తున్న కార్మికులకు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగబోదని ప్రకటించిన తర్వాతే కార్మికులకు కొత్త ఆశలు కలగటం జరిగిందన్నారు. ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయమని మంత్రివర్గంలో నిర్ణయం చేసి 11వేల కోట్లు ప్యాకేజీ ప్రకటించిన తర్వాత కార్మికుల్లో ఆనందం వెల్లువెరిసిందని ఆయన తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కార్మికులు కష్టపడి పనిచేస్తూ అత్యధిక ఉత్పత్తి చేస్తున్నప్పటికి కూడా లాభాలు రాకపోవటానికి ప్రధాన కారణం విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేంద్ర ప్రభుత్వం కేటాయించకపోవటం ఒక కారణమైతే వేల ఎకరాలు కలిగి ఉన్న స్టీల్ ప్లాంటును ఏదో రకంగా చాటుమాటు ప్రయత్నాలతో సొంతం చేసుకోవాలని ప్రయత్నం చేస్తున్న కుటిల కార్పొరేట్ సంస్థలు మరో కారణంగా పరిస్థితులు తెలియజేస్తున్నాయి. కార్పొరేట్ సంస్థల కుటిల నీతిని ఓడిరచాలన్నా, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను శాశ్వతంగా ప్రభుత్వరంగ సంస్థగా కొనసాగించాలన్నా విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయటమే మార్గమని అనేక మంది మేధావులు ప్రకటించటంలో వాస్తవాన్ని కేంద్ర ప్రభుత్వం గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు.

భగవంతుని సేవలో తరించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - హైదరాబాద్ : భగవం తుని సేవలో తరించాలి అని నూతనంగా ఎంపికైన మన్యం కొండ దేవస్థానం పాలక మండలి సభ్యులతో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని మన్యం కొండ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి పాలకమండలి నూతన సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని సేవ లభించడం ఇది పూర్వ జన్మ సుకృతం అని, భగవంతునికి చేరువగా చేరి సేవ చేసుకొనే అవకాశం చాలా అరుదుగా మాత్రమే లభిస్తుంద న్నారు. మన్యం కొండ దేవస్థానాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకుందామని, ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈ దేవాలయ విశిష్టత తెలుసునని, అందుకే దేవాలయ అభివృద్ధికై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. అంతకుముందు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక నిర్వహించారు. వేదపండితులు ఎమ్మెల్యేకి వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అలహరి మధుసూదన్ చారి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లు అనిల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, మన్యంకొండ దేవస్థానం పాలకమండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టోలిచౌకిలో మలబార్ గోల్డ్, డైమండ్స్ షోరూమ్ ప్రారంభం

విశాలాంధ్ర-బషీర్ బాగ్: ప్రఖ్యాత మలబార్ గోల్డ్, డైమండ్స్ తమ నూతన షోరూంను టోలిచౌకిలో జూబిలీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్, కార్వాన్ శాసనసభ్యులు కౌసర్ మొహియుద్దీన్, షేక్ పేట్ కార్పొరేటర్ మొహమ్మద్ రషీద్ ఫరాజుద్దీన్‌ల చేతుల మీదుగా ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా మలబార్ బ్రాండ్ విస్తరణలో భాగంగా, హైదరాబాద్ నగరంలో ఇది 15వ షోరూమ్ అని 10,800 చదరపు అడుగుల విస్తీర్ణంలో టోలిచౌకి ప్రజలకు అసమానమైన ఆభరణాల షాపింగ్ అనుభూతిని అందిస్తుందని మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ 15వ ఏర్పాటు చేసినందుకు ఎంతో సంతోషిస్తున్నామని అన్నారు. కస్టమర్లకు సాంప్రదాయ ఆభరణాల నుండి,సమకాలీన శైలి ఆభరణాల వరకు అత్యుత్తమ నైపుణ్యంతో కూడిన డిజైన్లను విస్తృత శ్రేణిలో అందిస్తున్నామని వెల్లడించారు.

కేటీఆర్‌వి ఓర్వలేని మాటలు : కాంగ్రెస్

విశాలాంధ్ర - హైదరాబాద్ : రాష్ట్రంలో రైతులకు జరుగుతున్న మేలు చూసి ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ మండిపడింది. శనివారం నాడు గాంధీ భవన్‌లో శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఆర్యవైశ్య చైర్మన్ కల్వ సుజాతల విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేటీఆర్ ఓర్వలేక మాట్లాడుతున్నారనే విషయం ఆయన మాటలో అర్థం అవుతుందన్నారు. ఏడాది కాలంలో ఎన్నికల సందర్భంగా తమ పార్టీ ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే 26 జనవరి తరవాత మిగిలిన హామీలు నెరవేరతాయన్నారు. జానమ్మ అనే మహిళ ఋణమాఫీకి అర్హత కాదని, ఆమె కొడుకుల పేరు మీద భూమి ఉండడంతో వాళ్ళకు ఋణమాఫీ అయిందన్నారు. అన్ని జిల్లాలలో రివ్యూ మీటింగ్ పెట్టి లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. పరిగిగిలో ఏ మండలానికి ఎన్ని కోట్లు ఇచ్చామో గ్రామాల వారీగా చర్చకు కేటీఆర్ సిద్ధమా అని సవాల్ విసిరారు. రూ.21వేల కోట్ల రైతు ఋణమాఫి చేసింది నిజం కాదా అని నిలదీశారు. మీరు 10 వేలు రైతు బంధు ఇస్తే మేము 12వేలు రైతు భరోసా ఇస్తున్నామని, ఉపాధి హామీ చేసే రైతు కూలీలకు మీరు ఒక్క రూపాయ ఇవ్వలేదు కానీ మేము ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేలు ఇస్తున్నామని వెల్లడించారు. అలాగే సన్న వడ్లకు 500ల బోనస్, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని చెపుకొచ్చారు. గ్రామ సభలు పెట్టి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టామని, ఎస్సి ఎస్టీ ఉంటే 6లక్షలు,బీసీలకు 5లక్షలు ఇస్తున్నట్లు చెప్పారు. సోనియాగాంధీ ఆరు గ్యారంటీలు హామీ ఇచ్చిందని ఆమె హామీ ఇస్తే అది శిలా శాసనమన్నారు. కేటీఆర్, హరీష్ రావులు ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి: మేయర్

విశాలాంధ్ర - హైదరాబాద్ : నగరంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు విశేష కృషి చేస్తున్నట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. శనివారం మేయర్ వెంకటేశ్వర నగర్ కాలనీ, షేక్ పేట్ డివిజన్‌లోని పలు కాలనీలలో కార్పొరేటర్లు కల్పన రెడ్డి, మహమ్మద్ రషీద్‌లతో కలిసి వెంకటేశ్వర కాలనీ డివిజన్‌లో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ సింగిడి కుంట ప్రాంతంలో టి.ఆర్.ఎస్ భవన్ నుండి బంజారా లేక్ వరకు గల నాలా 2.5 కిలోమీటర్ల నాలాపై సుమారు 30 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన బాక్స్ డ్రెయిన్ పనులు పరిశీలించారు. డ్రెయిన్ నాలా పనులతో పాటుగా త్రాగు నీటి పైప్‌లైన్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మేయర్ వాటర్ వర్క్స్ శాఖ అధికారులను ఆదేశించారు. డ్రైన్ పూర్తైన తర్వాత వాటర్ పైప్‌లైన్ కోసం తిరిగి తవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పనులు చేపట్టే సందర్భంలో ప్రజలు సహకరించాలని ఆమె ప్రజలను కోరారు. బాక్స్ డ్రైన్ నిర్మాణంలో రోడ్డు చిన్నగా ఉన్న నేపథ్యంలో నిర్మాణ సమయంలో కాలనీ వాసులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. ఎవ్వరి ఇళ్లను కూడా ముట్టుకోరని ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే దానం నాగేందర్ కాలనీ వాసులను కోరారు. అదే వార్డులో గల ప్రతాప్ నగర్‌లో ప్రతిపాదించిన మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. మేయర్, తాను, అధికారులు కలిసి మరొక సారి క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. అదే కాలనీలో అంతర్గత రోడ్లు వాటర్ పైప్‌లైన్ వేసే సందర్భంలో తవ్వి మరమ్మత్తులు చేయకుండా వదిలి పెట్టారని అందుకు సి.సి రోడ్లు వేయాలని కాలనీ వాసులు విన్నవించారు. ఈ సందర్భంగా మన్నె కవిత రెడ్డి మాట్లాడుతూ నిధులు మంజూరు అయిన నేపథ్యంలో ఎమ్మెల్యేచే వచ్చే సోమవారం శంకుస్థాపన చేయనున్నట్లు కార్పొరేటర్ వివరించారు. ప్రతాప్ నగర్ కాలనీలో ఖాళీ స్థలంలో చెత్తతో పాటుగా ద్విచక్ర వాహనాలు పడవేసి ఉండటంతో వెంటనే చెత్త తొలగించి ఫోటో పెట్టాలని ఏ ఎం అండ్ హెచ్

వ్యవసాయ కార్మికులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

విశాలాంధ్ర - హైదరాబాద్ : అర్హత కలిగిన వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం ఎలాంటి షరతులు, కొర్రీలు లేకుండా అమలు చేయాలన్నారు. ఈ పథకం అమలు కోసం కూలీలు ఎంతో నమ్మకంతో ఎదురు చూస్తున్నాన్నారు. గ్రామాలలో సరైన పనులు లేక కొందరు పట్టణాలకు వలస వెళ్లి ప్రైవేటు సంస్థలలో చాలీచాలని జీతాలతో పని చేస్తున్నారని వారికి అన్యాయం జరగరాదన్నారు. అనేకమంది కార్మికులకు రేషన్ కార్డులు, ఉపాధి హామీ కార్డులు లేవని, క్షేత్రస్థాయిలో గ్రామ, వార్డు సభలలో పరిశీలన చేసి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోస మంజూరు చేయాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ హక్కు కోల్పోయిన కూలీలు పట్టణ ఉపాధి హామీ పనులు లేక వ్యవసాయ, వ్యవసాయేతర కూలీ పనులకు వెళ్తున్నారని వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేసి రెక్కాడితే కానీ డొక్కాడని శ్రమ జీవులైన ప్రతికుటుంబానికి రూ.12 వేలు అందించాలన్నారు. ప్రభుత్వం ఈనెల 26 నుండి ప్రారంభించనున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలు అర్హత కలిగిన నిజమైన లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని లేనిచో ప్రజా ఆందోళనలు చేపడతామని వెంకట్రాములు హెచ్చరించారు.

కాలువలు తవ్వమంటే గతాన్ని తవ్వడమేంటి

విశాలాంధ్ర - హైదరాబాద్ : కాంగ్రెస్ నేతలను కాలువలు తవ్వమంటే గతాన్ని తవ్వుతున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ తెలంగాణకు సాగునీటి రంగం విషయంలో చేసిన పాపాలు తవ్వితే పుట్టల నుంచి పాములు వచ్చినట్టు వస్తాయని చెప్పారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, పట్నం మహేందర్ తో కలిసి మాట్లాడారు. బ్రిజేష్ ట్రిబ్యునల్ తాజా మధ్యంతర ఉత్తర్వులు ముమ్మాటికీ కేసీఆర్ ఘనతే అన్నారు. విభజన చట్టం సెక్షన్ 89 కాంగ్రెస్ తెచ్చింది కాదా దాని ప్రకారం కృష్ణా జలాల పంపిణీకి కేసీఆర్ ఒప్పుకుంటే బ్రిజేష్ ట్రిబ్యునల్ తాజా ఉత్తర్వులు వచ్చేవా అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోపే సెక్షన్ 3 ప్రకారం నీళ్ల పంపిణీ జరగాలని కేంద్రానికి లేఖ రాశారన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని, కేసీఆర్ ను ఇంకా విమర్శిస్తూ ఉంటే ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు.

మైసిగండి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

విశాలాంధ్ర - అమనగల్లు : తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధి చెందిన మైసిగండి మైసమ్మ ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. కడ్తాల్ మండల పరిధి లోని మైసిగండి మైసమ్మ దేవాలయా న్ని శనివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి దర్శించుకు న్నారు. శనివారం ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా దేవాలయంలో మైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి బిక్య నాయక్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా, ఆమనగల్లు మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షులు బిచ్య నాయక్, నాయకులు జక్కు అనంతరెడ్డి, హీరాసింగ్, ఇమ్రాన్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

విశాలాంధ్ర - హైదరాబాద్ : ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్టు తెలిపారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో అవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అవార్డుల కోసం లోగోతో సహా విధివిధానాలు, నియమ, నిబంధనలపై కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవనున్నట్టు తెలిపారు. ఫీచర్ ఫిల్ములు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డులలో నగదు పురస్కారంతో పాటు ప్రశంసాపత్రం కూడా అందచేస్తారు. గద్దర్ అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్ హరీశ్, ఈడీ కిషోర్‌బాబు, కమిటీ చైర్మన్ బీ నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు జయసుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు పాల్గొన్నారు.

బ్యాంకులు భద్రతా ఏర్పాట్లను మెరుగుపరుచుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో, మేడ్చల్-మల్కాజిగిరి : రాయపర్తి, బీదర్, మంగళూరులో ఇటీవల జరిగిన బ్యాంక్ దోపిడీ సంఘటనల నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో ముందస్తు నేరనివారణ చర్యలలో భాగంగా బ్యాంకులకు తగిన విధంగా భద్రత కల్పించడానికి బ్యాంకుల పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టడానికి బ్యాంకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతాపరమైన ఏర్పాట్ల గురించి శనివారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో సిపి సుధీర్ బాబు రాచకొండ పరిధిలోని అన్ని రకాల బ్యాంకుల ప్రధాన అధికారులు, ఇతర సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ

సమావేశంలో కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ...

బ్యాంకింగ్ రంగం అనేది సొసైటీ మనుగడకు పలు రకాల వ్యాపార వాణిజ్య కార్యకలాపాల గమనానికి మూలస్తంభం వంటిదని పేర్కొన్నారు. ప్రజలు తమ కష్టార్జితాన్ని ఎంతో నమ్మకంతో బ్యాంకులో దాచుకుంటారని, వ్యాపార వాణిజ్య కార్యకలాపాల ద్వారా తమ ఎదుగుదల కోసం బ్యాంకులపైనే ఆధారపడతారని తెలిపారు. అటువంటి బ్యాంకులకు తమ వంతు బాధ్యతగా తగిన రక్షణ కల్పించడానికి పోలీసుశాఖ చేస్తున్న దైనందిన పెట్రోలింగ్ గస్తీ విధులలో భాగంగా బ్యాంకుల పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం జరుగుతోందని పేర్కొన్నారు. అయితే రాయపర్తి, బీదర్, మంగళూరులో ఇటీవల జరిగిన బ్యాంక్ దోపిడీ సంఘటనలు బ్యాంకుల భద్రత బలహీనతలను బయటపెట్టాయని, పోలీసు శాఖ ఎన్ని భద్రతాపరమైన చర్యలు చేపడుతున్నప్పటికీ, తమవంతుగా గస్తీ విధులు నిర్వహిస్తున్నప్పటికీ బ్యాంకులు పాటిస్తున్న పాతకాలపు లోపభూయిష్టమైన భద్రతాపరమైన ఏర్పాట్లు, అజాగ్రత్త చర్యల మూలంగా కొన్ని బ్యాంకు దోపిడీల వంటి నేరాలు పునరావృతం అవుతున్నాయని కమిషనర్ తెలిపారు. నాణ్యత లేని బ్యాంకు భవనాలు, బలహీనమైన భద్రతా ఏర్పాట్లు, లాకింగ్ వ్యవస్థ, సెక్యూరిటీ గార్డులు అప్రమత్తంగా లేకపోవడం లేదా అసలు నియమించుకోకపోవడం, పాత కాలం నాటి అలారం వ్యవస్థ, సీసీటీవీలు లేకపోవడం, డేటా ఫుటేజ్ సింగిల్ బ్యాకప్ మాత్రమే ఉండడం వంటి లోపాలు కలిగిన బ్యాంకులను గుర్తించి, తీసుకోవలసిన చర్యలను కమిషనర్ బ్యాంకుల ప్రతినిధుల దృష్టికి తెచ్చారు.

బీసీలకు రిజర్వేషన్ల సాధనకై సైకిల్ యాత్ర

విశాలాంధ్ర-బషీర్ బాగ్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో 'సైకిల్ యాత్ర' నిర్వహిస్తున్నామని ఓబీసీ జాయింట్ యాక్షన్ కమిటీ తెలిపింది. ఈ సైకిల్ యాత్ర ఈనెల 19న జనగాం జిల్లాలోని కిలాసాపూర్ నుంచి ప్రారంభమైన వివిధ జిల్లాల్లో 14 రోజుల పాటు 400 కిలోమీటర్లు కొనసాగుతుందని ఓబీసీ జేఏసీ నేతలు తెలిపారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో బీసీ హిందూ మహాసభ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్, ఓబీసీ జాక్ చైర్మన్ డా.అవ్వారు వేణుకుమార్, బొమ్మ రఘురాం నేత, చారిలు మాట్లాడుతూ సైకిల్ యాత్రకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆమరణ నిరాహారదీక్ష చేపడతామని హెచ్చరించారు. జేఏసీ నాయకులు కొంగర నరహరి, మహేష్ గౌడ్, పర్వత సతీష్, విజయ్ కుమార్, అరుణ, సంపత్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే దర్గా అభివృద్ధి

విశాలాంధ్ర- కొత్తూరు: గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే ఎల్లనమోని అంజయ్య యాదవ్ కోరిక మేరకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దర్గా అభివృద్ధి కోసం రూ.50 కోట్లు మంజూరు చేసిందే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని మాజీ హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన హజ్రత్ జహంగీర్ పీర్ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగ శనివారం ఆయన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ వర్ఫ్ బోర్డ్ చైర్మన్ మసీఉల్లాఖాన్‌తో కలిసి జేపీ దర్గాను దర్శించుకుని పూలు, చాదర్‌లను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పదేళ్లలోనే బిఆర్ఎస్ ప్రభుత్వం 60 ఏళ్ల అభివృద్ధి చేసిందని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన జేపీ దర్గా అభివృద్ధి కోసం కృషిచేసిన ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన ఈ దర్గాకు ముస్లింలే కాకుండా హిందువులు కూడా అధిక సంఖ్యలో వచ్చి తమ మొక్కుబడులను చెల్లించుకుంటారని చెప్పుకొచ్చారు. దర్గా పరిసరాల్లో చిరు వ్యాపారులకు నష్టం జరుగుతుందని వారికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి ఎవరికీ నష్టం జరగకుండా అభివృద్ధి పనులు చేపట్టేందుకు బిఆర్ఎస్ నాయకులు పలుమార్లు సందర్శించడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 13 నెలలు గడుస్తున్న దర్గా అభివృద్ధిలో ఎలాంటి దృష్టి సాధించలేదని ఆరోపించారు. గతంలో దర్గాకు మిషన్ భగీరథ నీళ్లు అందించిన ఘనత బిఆర్ఎస్‌దే అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మండే కృష్ణ యాదవ్ శాదా సీనియర్ నాయకురాలు ఉమారాణి, నాయకులు వి. నారాయణరెడ్డి, ఆజం అలీ, నియాజీ, రాంబాల్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెస్ సత్యనారాయణ, యాదగిరి, మిట్టు నాయక్, దేవేందర్ యాదవ్, తస్లీమ్, జహంగీర్, అజయ్ నాయక్, గోపాల్ నాయక్, శ్రీరాములు యాదవ్, శివాచారి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌టీఆర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - హైదరాబాద్ : ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పార్టీ కార్యాలయంలోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా పొలిట్ బ్యూరో సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ ఇంచార్జ్ అరవింద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆనాటికి ఈనాటికి తెలుగుదేశం పార్టీ పేదల పక్షాన అధికారంలో ఉన్నాలేకున్నా బడుగు బలహీన వర్గాల ప్రజలతో మమేకమై ప్రజల పార్టీగా ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతోందన్నారు. పార్లమెంటు అధ్యక్షులు పి.సాయిబాబా మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ఎన్టీఆర్ ఆదర్శాల కోసం అందరూ కృషి చేస్తామని తెలియజేస్తూ, ఈ సందర్భంగా తెలంగాణాలో రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ప్రభావం ఏ విధంగా ఉంటుందో చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి పి.బాలరాజ్ గౌడ్, పెద్దోజు రవీంద్రాచారి, ఎస్.ప్రకాష్, కట్ట రాములు, వెంకటేష్ చౌదరి, బి.రాజు, శ్యామ్ సుందర్, భవాని శ్రీనివాస్, జయరాజ్ యాదవ్, సత్యనారాయణ, భాను ప్రకాష్, వినోద్, కిరణ్, సలీమ్, విఠల్, యాదగిరి, చంద్ర మోహన్, శక్తిప్రేమ్, అన్వర్ హుస్సేన్, జగదీష్ గౌడ్, ధన్‌రాజ్, సుక్రవేది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - మల్కాజిగిరిలో : తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రఖ్యాత నటుడు, స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకుని మల్కాజిగిరి సర్కిల్ గౌతంనగర్ డివిజన్‌లో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చింతల నరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలుగు జాతి అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని, ఆయన చేసిన సంక్షేమ కార్యక్రమాలు పేద, బడుగు, బలహీన వర్గాల గుండెల్లో చెరగని ముద్రవేసినవని తెలిపారు. డివిజన్ అధ్యక్షులు పితాని సత్యనారాయణ, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి పలకల ప్రణయ్ చంద్ర, బతిని నరసింహులు గౌడ్, అనూష, శైలజ, ఇతర పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సఫిల్‌గూడ చౌరస్తాలో...

స్వర్గీయ ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు కట్టుబడి తెలుగు జాతి అభ్యున్నతికి కృషి చేయాలని టిడిపి శ్రేణులంతా ప్రతిజ్ఞ చేశారు. ఎన్‌టిఆర్ 29 వర్ధంతిని పురస్కరించుకుని సఫిల్‌గూడ చౌరస్తాలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో కరణం గోపి, ఒగ్గు చంద్రశేఖర రావు, పిట్ల రామకృష్ణ ముదిరాజ్, బిగ్గుల శ్రీనివాస్, బిక్షపతి గౌడ్, గుంటి భీమ్రాజ్, ఎస్.రమేష్, సూరి, నర్సింగ్ రావు, నాగమణి, నరసమ్మ, విజయలక్ష్మి, సుధాకర్, సుమన్ బాబు, సుందర్ కృష్ణంరాజు, లక్ష్మణ్, వెంకటేష్, సుబ్రహ్మణ్యం, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - జూబ్లీహిల్స్‌లో : స్వర్గీయ నందమూరి తారక రామారావు, స్వర్గీయ బసవతారకం విగ్రహాలకు పుష్పాంజలి ఘటించిన నందమూరి బాలకృష్ణ. విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్‌లో శనివారం నందమూరి బాలకృష్ణ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ, చైర్మన్, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చి ఇన్స్టిట్యూట్, మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు నట విశ్వవిద్యాలయం అని అంటూ సామాన్య రైతు కుటుంబంలో పుట్టి సినిమా రంగం మహరాజులా పెరిగారు. తాను సినిమా రంగంలో రాణిస్తూనే పలు సామాజిక కార్యక్రమాలు చెపట్టారని, తెలుగు రాష్ట్రాలు ఎదుర్కొన్న ఎన్నో సంక్షోభాలలో తన వంతు పాత్ర పోషించారని చెప్పారు. మా తల్లి క్యాన్సర్ తో భాదపడి మరణించిన పిదప, పేదవారందరికీ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్యాన్సర్ వైద్యం అందించాలనే సంకల్పంతో స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆశలకు రూపమే ప్రస్తుతం మనం చూస్తున్న బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి సెంటర్ అని బాలకృష్ణ అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందుబాటు లోనికి తీసుకొని వస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు.

విశాలాంధ్ర - కాప్రాలో : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లిలో తెలుగుదేశం పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి రుద్రగోని రామచందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అని చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. కీసర ప్రేమ్ గౌడ్, రాగిరి నాదం గౌడ్, తైదల బీరప్ప, గడ్డం కృష్ణ, ఉత్తేష్ప, పి.శ్రీనివాస్ కుమార్, కడియాల ఆటో గిరి అశోక్ గౌడ్, ఆదినారాయణ, ఆనంద్‌రావు, శ్రీను, రాజేష్, ధర్మారావు, కృష్ణ, బార్కి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- శేరిలింగంపల్లిలో : శేరిలింగంపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మాదాపూర్ డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో గల ఎన్టీఆర్ విగ్రహానికి ఘనమైన నివాళులు అరపించిన తరువాత చేవెళ్ల కన్వీనర్ కట్ట వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ దృఢమైనా సంకల్పంతో పార్టీని స్థాపిచ్చి కుడు, గూడు, నీడ అనే నినాదంతో మొట్టమొదట వృద్ధాప్య పెన్షన్ 38 రూపాయలతో ప్రవేశపెట్టిన విషయం గుర్తు చేశారు. చేవెళ్ల నియోజకవర్గం వికారాబాద్ నియోజకవర్గంలో నందమూరి తారక రామారావుకి నివాళులర్పించారు. కార్యక్రమంలో విజయ్ కృష్ణ కోటేశ్వరరావు అట్లూరి చిట్టిబాబు, శివ గౌడ్ శ్రీహరి యాదవ్ వై సాంబశివ గౌడ గౌతమ్, గుడిపాటి ఆనంద్, ధర్మయ్య, శ్రవణ్ నాని, వినోద్ చంద్రశేఖర్, ఎంఆర్‌కె.చౌదరి నరేష్ లక్ష్మణ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - మేడిపల్లిలో: తెలుగువాడి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత నందమూరి తారక రామారావు అని మల్కాజ్గిరి పార్లమెంట్ కార్యదర్శి వాసునూరి సన్నీ, బోడుప్పల్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు రామోల శ్రవణ్ కుమార్ అన్నారు. శనివారం ఉదయం బోడుప్పల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టిడిపి మల్కాజ్గిరి పార్లమెంటు కార్యదర్శి వసునూరి సన్ని మరియు బోడుప్పల్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు రామోల శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు జాతికి వన్నె తెచ్చి జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. రెండు రూపాయలకె కిలో బియ్యం, గృహంలేని పేద ప్రజలకు పక్క గృహ నిర్మాణాలు కదునిరు పేదలకు సంక్షేమ పథకాలు కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయినఆ మహనీయుడు తెలుగుజాతికి గర్వకారణం అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ కి భారతరత్న ఇవ్వాలని వారి వర్ధంతి సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరుగుతుంది. సీనియర్ నాయకులు గాలయ్య యాదవ్, వీరమల్ల వెంకటేష్, శాస్త్రి, శ్రీకాంత్, అరుణ్, సాయి, వినయ్, అభిమానులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి మియపూర్ డివిజన్ పరిధిలో: టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని ని మియపూర్ మెట్రో డిపో రోడ్డులోని త్రివేణి సర్కిల్ హుడా మయూరి నగర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, టిడిపి పొలిటీబ్యూరో సభ్యులు, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టిడి జనార్ధన్, నర్సింహ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కూన సత్యం గౌడ్, బలింగ్ యాదగిరి గౌడ్, ఉరిటి వెంకట్ రావు, మన్నెపల్లి సాంబశివరావు,కావూరి ప్రసాద్, నాగేశ్వరరావు, కనకమామిడి నరేందర్ గౌడ్, కొడాలి శ్రీధర్, రాజేష్, నల్లమల రమేష్, వేమూరి సాంబశివరావు, యాలమంచి ఉదయ్, రవి కుమార్ గౌడ్, తలారి రమేష్, ఎస్ఆరకె చౌదరి, కావూరి వినయ్, శశికాంత్, శివ, స్వరూప్, కావూరి మధు సురేష్, ఆనంద రావు, రాము, వాసు, నర్సింహ రావు, వంశీ, ప్రభాకర్ రావు, భరత్, శివనంద్ రెడ్డి, సురేష్, వెంకటేష్, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-దుండిగల్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదురుపల్లి చౌరస్తాలో కమ్మ సేవ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్, అన్నదాన కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమ్మ సేవ సంఘం సభ్యులు బొడ్డు రవిశంకర్, మాజీ కౌన్సిలర్ రంగారావు, వీరబాబు, సురేష్, వేను, అమోగ నరేంద్ర, సురేంద్ర, శివరామ్ ప్రసాద్, సురేష్ బాబు, సాయి తులసి, ఝూన్సీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, హరి కిరణ్ పటేల్, శ్యామ్, నర్సింహా రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, రాజుచారి, కరణ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

నూతన రేషన్‌కార్డుల సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కొత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ తప్పకుండా అందజేస్తామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం ఆయన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల లభిదారుల ఎంపికపై అధికారులతో కలిసి నందిగామ మండలంలోని అప్పరెడ్డిగూడ, వీర్లపల్లి, మొదళ్ల గూడ, మామిడిపల్లి గ్రామలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుండి 23 తేదీలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి నిజమైన లబ్ధిదారులకు ఎంపిక చేసి వారికి సంక్షేమ పథకాలను అందజేయడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత పదేళ్ళలో ప్రజలకు సరైన సంక్షేమ పథకాలు ఎక్కడ అందలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతుల ప్రభుత్వమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, ఎంపీడీవో సుమతి నందిగామ మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రామిరెడ్డి, నందిగామ మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి, మాజీ డిప్యూటీ సర్పంచ్ సీతారాం, అప్పారెడ్డి గూడ గ్రామ కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ గౌడ్, అన్వర్, మల్లేష్, ప్రభాకర్, వెంకటేష్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వెంకట్ చారి, ప్రతాప్ పాల్గొన్నారు.

ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసిన రాంపల్లి

విశాలాంధ్ర - మేడిపల్లి: బీజేపీ పార్టీ వెస్ట్ పీర్జాది గూడ అధ్యక్షులుగా ఎన్నికైన రాంపల్లి యాదగిరి గౌడ్ శనివారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను జిల్లా అధ్యక్షులు పటోళ్ల విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ భారీగా తరలివచ్చిన బీజేపీ శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు కంజుల సుగుణ రెడ్డి, రాష్ట్ర యువమోర్చా ఉపాధ్యక్షులు చిత్తరంజన్ రెడ్డి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ పార్టీ మాజీ అధ్యక్షులు నమలికొండ అనిల్ రెడ్డి, బీజేపీ పార్టీ శ్రేణులు ఉన్నారు.

భవిష్యత్తు అంతా డిజిటల్ మీడియా పైనే ఆధారం

విశాలాంధ్ర-బషీర్ బాగ్: భవిష్యత్తు అంతా డిజిటల్ మీడియాపైనే ఆధారపడి ఉంటుందని, ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఫిరోజ్ ఖాన్ అన్నారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'ది ఎల్లో పిల్లో' ఆధ్వర్యంలో భారత్ డిజిటల్ చాంప్ వెబ్‌సైట్‌ను ఫిరోజ్ ఖాన్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ భారతదేశ యువతకు డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యాలతో సాధికారత కల్పించడం లక్ష్యంగా భారత్ డిజిటల్ చాంప్ పెట్టుకుందని పేర్కొన్నారు. భారత్ డిజిటల్ చాంప్ ద్వారా విద్యార్థులను శక్తివంతంగా చేయడం పైన దృష్టి సారించామని అన్నారు. ఈ కార్యక్రమంలో 'ది ఎల్లో పిల్లో' ప్రిన్సిపల్ పార్ట్నర్ అభిజిత్ కపురియ, వికాస్‌లు పాల్గొని మాట్లాడారు.

దాశరథి శతజయంతిని ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - హైదరాబాద్ : తెలంగాణ సాయుధ పోరాటానికి జవసత్వాలు నింపిన ప్రజాకవి, పీడనపై అగ్నిధారను కురిపించిన కలం యోధుడు దాశరథి కృష్ణమాచార్యులు శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర సాంస్కృతిక, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేఖ రాశారు. హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ కూడలిలో దాశరథి విగ్రహాన్ని ఏర్పాటు చేసి గౌరవించుకోవాలని కోరారు. దాశరథి జన్మించిన మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు గ్రామంలో స్మృతి వనం ఏర్పాటు చేయడంతో పాటు గ్రామస్థులు ఏర్పాటు చేసుకున్న దాశరథి గ్రంథాలయానికి ప్రభుత్వం నూతన భవనం నిర్మించాలని ప్రతిపాదించారు. దాశరథి సమగ్ర సాహిత్యాన్ని ప్రభుత్వమే ముద్రించి లైబ్రేరీలలో ఉంచడంతో పాటు అందరికీ అందుబాటులోకి తేవాలని సూచించారు. మహాకవి దాశరథి స్ఫూర్తిని కొనసాగించేందుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రికే చంద్రశేఖర్ రావు నేతృత్వంలోని తెలంగాణ తొలి ప్రభుత్వం 2015 నుంచి దాశరథి జయంతిని అధికారికంగా నిర్వహిస్తూ వచ్చిందని గుర్తు చేశారు. దాంతో పాటు "దాశరథి సాహితీ పురస్కారం"ను ఏర్పాటు చేసి రవీంద్ర భారతి వేదికగా సన్మానించి రూ.1,01,116 నగదును అందిస్తూ రావడం జరిగిందని చెప్పారు. అలాగే మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలోని ఆడిటోరియంకు దాశరథి ఆడిటోరియంగా పేరు పెట్టడంతో పాటు ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు వారి కుమారుడికి గత తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వడం జరిగిందని వివరించారు. కవిత్వం, నాటికలు, కథలు, యాత్రా చరిత్ర వంటి ప్రక్రియలతో తెలుగు సాహిత్యాన్ని పరిపుష్టం చేసిన మహాకవి దాశరథి అని కొనియాడారు. అద్భుతమైన సినిమా పాటల రచయితగా తెలంగాణ బిడ్డ దాశరథి కృష్ణమాచార్య అని, ఆయన శత జయంతి తెలంగాణ ప్రజలందరికీ పెద్ద పండుగ. ఈ శత జయంతి సంవత్సరాన్ని ఘనంగా నిర్వహించడం ప్రభుత్వ ధర్మమని ఎమ్మెల్సీ కవిత గుర్తు చేశారు.

అర్హులను ఎంపిక చేయడమే లక్ష్యం

విశాలాంధ్ర - మొయినాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, నూతన రేషన్‌కార్డుల జారీల విషయంలో లబ్దిదారులను పక్కాగా అమలు చేయాలని, ఈ విషయంలో క్షేత్రస్థాయి ఇబ్బంది ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్కుమార్ సూబ్బందికి సూచించారు. శనివారం ఆయన మండలంలోని చిన్నమంగళారం, కుత్బుద్దీన్గూడ గ్రామాల్లో వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా పర్యటించి భూములను పరిశీలించారు. ప్రభుత్వం ఉద్దేశం నిజంగా వ్యవసాయం చేసుకునే వారికే రైతుభరోసా అందించాలనే సంకల్పంతో క్షేత్రస్థాయిలో సాగు పంటలను, ఇతర భూములను సర్వే చేయాలని ప్రభుత్వం స్పష్టమైన అదేశాలున్నాయని అందుకు అనుగుణంగా సిబ్బంది ఎటువంటి నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. అదే విధంగా నిజమైన అర్హులకు రేషన్ కార్డులను అందించేందుకు పక్బందీగా పనిచేయాలని అధికారులకు సూచించారు. పూర్తి వివరాలను నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సి ఉంటుందని అనంతరమే నూతన రేషన్‌కార్డుల లబ్దిదారులను ఎంపిక చేయాల్సి ఉంటుందని దీనిని సిబ్బంది దృష్టిలో పెటుకోని సక్రమంగా పనిచేయాలని సూచిం చారు. ఆస్ఐలు రోజు, అజీత్రెడ్డి, రెవెన్యూ, వ్యవసాయశాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

మోదీ, అమిత్‌షాతో ప్రజాస్వామ్యం ఖూనీ

ముప్పాళ్ల నాగేశ్వరరావు విమర్శ

విశాలాంధ్ర-మంగళగిరి: దేశ రాజకీయాలను, రాష్ట్ర రాజకీయాలను, పార్లమెంటును, ప్రజాస్వామ్యాన్ని నరేంద్ర మోదీ, అమిత్ షా ఖూనీ చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు విమర్శించారు. మంగళగిరి పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది. ముప్పాళ్ల, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ హాజరయ్యారు. ముప్పాళ్ల మాట్లాడుతూ మణిపూర్‌లో మతోన్మాదులు ప్రజల మధ్య విద్వేషాలు రగిలించి... స్త్రీలను నగ్నంగా చేసి అవమానపరుస్తూ... మారణ హోమం సృష్టిస్తుంటే ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం విదేశాలు చుట్టి రావడం తన బాధ్యతగా భావిస్తున్నారని ఎద్దేవా చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని 32 మంది బలిదానంతోనే సాధించుకున్నామని, అంతేకాకుండా సీపీఐకి చెందిన 57 మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం తమ పదవులకు రాజీనామా చేశారని గుర్తుచేశారు. చరిత్ర చెరిపితే చెరిగేది కాదని ఆయన అన్నారు. ప్రస్తుతానికి మోదీ ప్రభుత్వ దుర్మార్గ నిర్ణయాన్ని వెనక్కి నెట్టకలిగామని అన్నారు. దీంతో సంతృప్తి చెందకుండా పోరాటం కొనసాగించాల్సి ఉందని ముప్పాళ్ల అన్నారు. పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్ల ఇంటి స్థలాల కోసం సీపీఐ పోరాటం చేసిందని, రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారుల ద్వారా అర్జీలను సచివాలయాలలో, జిల్లా కలెక్టర్లకు, తహసీల్దారు కార్యాలయాలలో అందజేశామన్నారు. అర్జీలు ఇచ్చే కార్యక్రమం వచ్చే నెల పదో తారీకు వరకు కొనసాగుతుందని తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంలో నిరంతరం ప్రజల పక్షాన ఎంతో కృషిచేసి కార్యదర్శిగా, రైతు నాయకుడిగా, చేనేతల కోసం, ప్రజా సంక్షేమం కోసం పోరాటం చేసి అమరుడైన రావుల శివారెడ్డి విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన అన్నారు. సీపీఐ సభ్యులు, సానుభూతిపరులే కాకుండా ఆయన ఉద్యమ సహచరులుగా ఉన్న వారందరూ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ అమిత్ షా విజయవాడ రానున్న నేపథ్యంలో 'అమిత్ షా గో బ్యాక్' నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు చేయాలని పిలుపునిచ్చారు. మోదీ, అమిత్ షా ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని ప్రజలపై రుద్దటానికి, మనువాద రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టడం కోసం జరుగుతున్న కుట్రలో భాగంగానే పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవహేళన చేస్తూ మాట్లాడారని అన్నారు. అమిత్ షా మాట్లాడిన తీరు మనువాద వైఖరికి అద్దం పడుతుందని ఆయన అన్నారు. నేడు వామపక్ష పార్టీలు, ప్రతిపక్ష పార్టీలు నిరసన వ్యక్తం చేస్తూ ఉంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న చంద్రబాబు, పవన్ బాబు, వైసీపీ నేత జగన్ బాబు నోరు మెదపకుండా అమిత్ షాకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారని విమర్శించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ పేదలకు పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్ల చొప్పున ఇంటి స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. పేదలకు నివాసయోగ్యమైన ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నియోజకవర్గంలో ఎన్నో ఏళ్ల నుంచి ఇల్లు నిర్మించుకొని ఉన్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మండల కార్యదర్శి జాలాది జాన్‌బాబు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, నాయకులు జవ్వాది సాంబశివరావు, తుడిమెళ్ల వెంకటయ్య, బత్తూరి మోహనరావు, గుంటక సాంబిరెడ్డి, ఉడతా శ్రీనివాసరావు, కటారి జేసుదాస్, గోహర్ జానీ, ఉయ్యాల సత్యనారాయణ, జాన్ సైదా, పంతగాని మరియదాసు, ఇంటూరి గోపిరాజు, కాకర్ల నరసింహారావు, వి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కడపలోనే రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు

చంద్రబాబుకు రామకృష్ణ వినతి... సీఎం సానుకూలత



విశాలాంధ్ర బ్యూరో- అమరావతి: రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం కడప నగరంలోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు చంద్రబాబును కలిసి... స్వయంగా వినతిపత్రం అందజేశారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించేలా అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల చట్టం (1976) ప్రకారం మన రాష్ట్రంలో ఏర్పాటు అయిన గ్రామీణ బ్యాంకులలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ కూడా ఒకటి. 1976లో ప్రారంభించిన రాయలసీమ గ్రామీణ బ్యాంక్, 1978లో ప్రారంభించిన శ్రీ అనంత గ్రామీణ బ్యాంక్, 1981లో పినాకినీ గ్రామీణ బ్యాంక్ అనే మూడు బ్యాంకుల విలీనం ఫలితంగా 2006లో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఏర్పడింది. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు అనంతపురం, కడప, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం ఉమ్మడి జిల్లాలలోని 552 శాఖల ద్వారా బ్యాంకింగ్ సేవలు అందిస్తూ ఈ ప్రాంత వ్యవసాయ అభివృద్ధికి, గ్రామీణ అభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడుతున్నది. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు గ్రామీణ బ్యాంకులలో అగ్రగామిగా నిలిచి మొత్తం వ్యాపారంలోనూ నికర ద్రవ్య విలువలలోనూ ప్రథమ స్థానంలో ఉందని రామకృష్ణ తన వినతిపత్రంలో వివరించారు. 2006లో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయాన్ని కడప నుంచి మార్చే ప్రయత్నాలు జరిగినప్పటికీ... కొందరి చొరవ వలన బ్యాంక్ ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం సౌలభ్యం కోసం నూతనంగా ఏర్పడబోయే రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని మరోచోటికి తరలించాలనే యోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమలో నెలకొల్పిన ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయాన్ని రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయంగా కడపలోనే కొనసాగించినట్లయితే... సీమ ఆర్థిక, సామాజిక వికాసానికి దోహదపడుతుంది. అనేక మంది నిరుద్యోగ యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశముంటుంది. ఈ ప్రాధాన్యతను గుర్తించి బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలో కొనసాగించేందుకు తగు చర్యలు చేపట్టాలని రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

రైతు సాధికార సంస్థ ఈడీగా రిటైర్డ్ ఐఏఎస్ రామారావు

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: విశ్రాంత ఐఏఎస్ అధికారి బి.రామారావు రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పదవిలో ఆయన రెండేళ్ల పాటు కొనసాగనున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రామారావు రైతు సాధికార సంస్థ సీఇఓగానూ బాధ్యతలు నిర్వహించారు.

ఒక్క ఇంటి పట్టా రద్దు చేసినా ఊరుకోం

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: వైసీపీ ప్రభుత్వంలో పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల పట్టాలను రద్దు చేసే హక్కు సీఎం చంద్రబాబుకు లేదని, ఒకవేళ చంద్రబాబు మూర్ఖంగా ముందుకు వెళితే వేల సంఖ్యలో కోర్టు కేసులు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు హెచ్చరించారు. రద్దు చేసిన ఇళ్ల పట్టాలను టీడీపీ కార్యకర్తలకు ఇచ్చే కుట్ర జరుగుతోందని, దాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోబోమని ఆయన తేల్చి చెప్పారు. లబ్ధిదారుల పక్షాన వైసీపీ నిలబడి పోరాడుతుందన్నారు. శనివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మంత్రివర్గ సమావేశం జరుగుతుందంటే ప్రభుత్వం మనకేదైనా మంచి చేసే కార్యక్రమానికి సంబంధించి నిర్ణయం తీసుకుంటుందని ప్రజలు ఎదురుచూస్తారని, క ఆనీ కూటమి ప్రభుత్వం ఇళ్ల పట్టాల రద్దు రూపంలో పేదవారిపై మరో పిడుగుపాటు లాంటి నిర్ణయం తీసుకుందన్నారు. వైఎస్ జగన్ హయాంలో చేసిన మంచి కార్యక్రమాలను అడ్డుకుంటే రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

ఎన్టీఆర్ అంటే ప్రభంజనం

భారతరత్న కోసం ప్రయత్నిస్తున్నాం... వస్తుంది

ఎన్టీఆర్ ఘాట్‌లో ఏపీ మంత్రి లోకేశ్ ఘన నివాళి

విశాలాంధ్ర-హైదరాబాద్: ఎన్టీఆర్ అంటే కేవలం మూడు అక్షరాలు కాదు... తెలుగుజాతి చరిత్రలో ఓ ప్రభంజనమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్‌లో తల్లి భువనేశ్వరితో కలిసి మంత్రి లోకేశ్ నివాళులర్పించారు. అనంతరం ఘాట్ వద్ద సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు తలెత్తుకు తిరిగేలా చేశారని, మన గళాన్ని దిల్లీలో వినిపించారని చెప్పారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ ఉందని, దీనిపై కేంద్రంతో మాట్లాడుతున్నామని, తప్పనిసరిగా ఇస్తారని ఆశిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం అందరం కలిసి కట్టుగా పని చేస్తామని అన్నారు. ఏడు నెలల నుంచి చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి తిరిగి గాడిలో పడిందని, నిర్మాణాత్మకంగా, అర్థవంతంగా అభివృద్ధిని ముందుకు తీసుకువెళతామని చెప్పారు. అటు ఏపీ, ఇటు తెలంగాణ రాష్ట్రాలు తెలుగుజాతి కోసం కలసికట్టుగా పని చేయాలని కోరుకుంటున్నామన్నారు. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు విశాఖ ఉక్కు నిర్వహణ కష్టంగా మారితే నాడు చంద్రబాబు, ఎర్రన్నాయుడు ఆ పరిశ్రమను కాపాడుకున్నారని చెప్పారు. నేడు విశాఖ ఉక్కును కాపాడుకోవడానికి చంద్రబాబు, ప్రధాని నరేంద్ర మోదీ, నిర్మలా సీతారామన్, కుమారస్వామి ఉమ్మడిగా చర్చించి పునరుద్ధరణ ప్యాకేజీ ప్రకటించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్, నీటి సబ్సిడీ ఇచ్చి విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు అన్ని విధాలా సహాయ, సహకారాలను అందిస్తోందని లోకేశ్ తెలిపారు. ఎన్టీఆర్ పక్కాగృహ నిర్మాణం, జనతావస్త్రాల పథకాలను తెచ్చారని, వాటిని తాము ముందుకు తీసుకువెళుతున్నామన్నారు. మారిన అవసరాలను పరిగణనలోకి తీసుకొని కొత్త పథకాలను ఏపీలో అమలు చేస్తున్నట్లు చెప్పారు. అన్ కండీషనల్‌గా తాము ఎన్డీఏలో చేరామన్నారు. తెలంగాణాలో పార్టీ పునరుజ్జీవనానికి త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని లోకేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తెలంగాణా సీనియర్ నేతలు బక్కని నరసింహులు, అరవిందకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా పక్షుల పండుగ

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం పక్షుల పండుగ (ఫ్లెమింగో ఫెస్టివల్-25)ను టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేశ్, స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ప్రారంభించారు. తడ దొరవారి సత్రం మండలం నేలపట్టు పక్షుల సంతతి కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వం పక్షుల పండగను అనధికారికంగా నిర్వహిస్తుందని మంత్రి తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ఫ్లెమింగో ఉత్సవాలను నిర్వహించడం రాష్ట్రంలో అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తోందని అన్నారు. ఫ్లెమింగో ఫెస్టివల్ ను ఐదేళ్ల తరువాత మన ప్రాంతంలో జరుపుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే విజయశ్రీ తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఏర్పాటు తర్వాత మొట్టమొదటిసారిగా పక్షుల పండుగ నిర్వహించుకుంటున్నామన్నారు. పర్యాటకులకు అన్నీ రకాల మౌలిక సదుపాయాలు కల్పించినట్టు తెలిపారు. పిల్లలకి స్పోర్ట్స్, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తొలుత జిల్లా కలెక్టర్, జేసీ శుభం బన్సల్ వాలీబాల్ క్రీడలలో పాల్గొని అందరినీ ఉత్తేజ పరిచారు. మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు నెలవల సుబ్రమణ్యం, మాజీ మంత్రి పరసా రత్నం, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణ రెడ్డి, ఆర్. డి. వో కిరణ్మయి, ఆర్డి టూరిజం రమణ ప్రసాద్, జిల్లా టూరిజం అధికారి జనార్దన్ రెడ్డి, అటవీ శాఖ అధికారి సూళ్లూరుపేట హారిక పాల్గొన్నారు.

వైసీపీకి రవిచంద్రారెడ్డి రాజీనామా... బీజేపీలో చేరిక

విశాలాంధ్ర బ్యూరో - అమరావతి: వైసీపీ అధికార ప్రతినిధి కే రవిచంద్రా రెడ్డి శనివారం పార్టీకి, పదవికి రాజీనామా చేశారు. ఆ వెంటనే బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు లేఖ రాశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గానికి చెందిన రవిచంద్రారెడ్డికి మంచి వక్తగా పేరుంది. అధికార ప్రతినిధిగా తరచూ మీడియా డిబేట్‌లలో పాల్గొంటుంటారు. వైసీపీ హయాంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా వ్యవహరించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి లోకసభ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ సమక్షంలో కాషాయ కండువాను కప్పుకొన్నారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వ కార్డును పురందేశ్వరి అందజేశారు.

వేగంగా డయాఫ్రం వాల్

పోలవరంలో పనులు ప్రారంభించిన అధికారులు

విశాలాంధ్ర-పోలవరం: పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ పనులను వేగంగా చేపడతామని ఇరిగేషన్ సీఈ నరసింహమూర్తి తెలిపారు. ఇరిగేషన్ అధికారులు శనివారం పోలవరం ప్రాజెక్టులో భూమి పూజ చేసి పనులు మొదలు పెట్టారు. ఈ సందర్భంగా సీఈ మాట్లాడుతూ అంతర్భాగంలో ప్లాస్టిక్ కాంక్రీట్ నదీ గర్భంలో మూడు వందల మీటర్ల మేర దిగువకు కాంక్రీట్ పడేందుకు సరిపడే రెండు సెట్లు సిద్ధం చేశామని, అలాగే ఏకకాలంలో 600 మీటర్ల పనులకు సరిపడే పైపులు, తగినంత మెటీరియల్ ప్రాజెక్టు ప్రాంతంలో సిద్ధంగా ఉందని తెలిపారు. ప్లాస్టిక్ కాంక్రీట్ మిక్సింగ్ ప్లాంట్లు దిగువ కాపర్ డ్యామ్‌కి సమీపంలో రామయ్యపేట ప్రాంతంలో రెండు చోట్ల రెండేసి చొప్పున నాలుగు ప్లాంట్లు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయన్నారు. మరో ప్లాంటు పనులు జరుగుతున్నాయని, ఇందులో డయాఫ్రం వాల్ నిర్మాణానికి ఉపయోగించే ప్లాస్టిక్ కాంక్రీట్ మిక్సింగ్ జరుగుతుందని వివరించారు. ఒక్కో ప్లాంటు ద్వారా 240 క్యూబిక్ మీటర్ల ప్లాస్టిక్ కాంక్రీట్ సరఫరా అవుతుందని, నాలుగు ప్లాంట్ల ద్వారా 960 క్యూబిక్ మీటర్ల ప్లాస్టిక్ కాంక్రీట్ మిక్సింగ్ సిద్ధం చేశామన్నారు. ప్రస్తుతం ఈ ప్లాంట్లలో ట్రెంచ్ కటింగ్ కోసం అవసరమయ్యే బెంటోనైట్ ద్రవం మిక్సింగ్ చేసే ట్రెంచ్ కట్టర్ జర్మనీ నుంచి దిగుమతి చేసిన భారీ యంత్రం ద్వారా నదీ గర్భంలో రాతిపొరలు తగిలే వరకూ డయాఫ్రం వాల్‌ను నిర్మాణం చేసే ప్రాంతంలో నిర్మించిన కాంక్రీట్ గైడ్ వాల్ మధ్య తవ్వకాలు చేస్తామని చెప్పారు. ఈ యంత్రానికి అడుగు భాగాన ఉన్న భారీ కట్టర్లు భూమి అంతర్భాగంలోకి వేగవంతంగా చొచ్చుకుపోయేలా పని చేస్తాయని, ట్రెంచ్ కట్టర్లకు అమర్చిన భారీ పైపుల ద్వారా బెంటోనేట్ పొడరు కలిపిన జలాలను ట్రెంచ్ కట్టర్ పైపుల ద్వారా నదీ గర్భంలో ఉన్న మట్టి ఇసుక తవ్వకాల ప్రాంతంలో నిరంతర ప్రవహింప చేస్తామన్నారు. దీంతో భూమి పొరల్లో ఇసుక ప్రాంతంలో తవ్వకాలు జరిపిన క్రమంలో ఇసుక పొరలు నలు వైపుల నుంచి తవ్వకాలలోకి జారకుండా బెంటోనైట్ గట్టిపరుస్తుందన్నారు. తద్వారా తవ్వకం పనులు సులభతరమవుతాయని చెప్పారు. ట్రెంచ్ కట్టర్‌లకు మరో వైపున ఉన్న పైపుల ద్వారా తవ్వకాలు జరిగిన మట్టి, ఇసుక, రాతి శకలాలు బెంటోనైట్ ద్రవంతో పాటు డీశాండింగ్ యంత్రంలోకి వెళ్లి అక్కడ ఇసుక రాయి తొలగింపబడి ఆ బెంటోనైట్ ద్రవం ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బెంటోనైట్ కొలను (పాండ్) లలోకి, అక్కడి నుంచి ట్రెంచ్ కట్టర్ యంత్రాలకు చేరుతుందని తెలిపారు. రాతి శకలాలు వచ్చిన ప్రాంతాలను గుర్తించి అక్కడ పైపులు దింపి ప్లాస్టిక్ కాంక్రీట్ నింపుతామన్నారు. డయాఫ్రం వాల్ నిర్మాణంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా తవ్వకాలు జరుగుతాయన్నారు. గరిష్ఠంగా 30 మీటర్ల నుంచి కనిష్ఠంగా 40 మీటర్ల వరకూ ట్రెంచ్ కట్టర్ ద్వారా తవ్వకాలు జరుగుతాయని ఆయన చెప్పారు. క్వాలిటీ ఈఈ వెంకటేశ్వరరావు, బావర్ కంపెనీ ఇంజనీర్ హసన్, మెగా ఇంజనీరింగ్ కంపెనీ జీఎం అంగర సతీశ్, సీజీఎంలు పాల్గొన్నారు.

'రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత'

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): రాజ్యాంగానికి, ఫెడరల్ స్ఫూర్తికి, లౌకికతత్వానికి భంగం కలిగిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెబుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాలని వక్తలు పిలుపునిచ్చారు. కాట్రగడ్డ వెంకటేశ్వర్లు వర్ధంతిని పురస్కరించుకుని హనుమాన్ పేటలోని ఆలపాటి రామారావు ఫంక్షన్ హాల్‌లో "రాజ్యాంగానికి ప్రమాదం కాపాడుకోవాలి ప్రజలందరం" అనే అంశంపై శనివారం చర్చ గోష్టి జరిగింది. ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సభలో ప్రధాన వక్తగా విచ్చేసిన ఏఐఎల్‌యూ జాతీయ ఉపాధ్యక్షుడు సుంకర రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... దేశంలో రాజ్యాంగాన్ని కాపాడే వాళ్లే పాలకులుగా ఉండాలన్నారు. రాజ్యాంగ హక్కులను నిర్వీర్యం చేసేవారిని పారద్రోలాలన్నారు. ప్రమాదకరంలో ఉన్న రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. దేశ సంపద, రైతుల హక్కులకు ప్రమాదం ఏర్పడిందన్నారు. రైతు నాయకులు, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల ప్రకారం సంపద కొద్దిమంది దగ్గర మాత్రమే ఉంటుందని, కార్పొరేటర్ దగ్గర పోగుపడ్డ సంపద వివిధ పన్నుల ద్వారా సేకరించి జాతీయ సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని, ఈ సొమ్ముతో శ్రమజీవులు అందరికీ హక్కుగా నివాసం,ఆహార భద్రత, విద్య, వైద్య సదుపాయాలు, కనీస ఆదాయం, పంటలకు మద్దతు ధరలు, నిరుద్యోగానికి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే యజమానులు, పాలకులు సేవకులు మాత్రమే అన్నారు. కులమత విద్వేషాలను వ్యతిరేకిద్దాం, కార్పొరేట్ల దగ్గర ఉన్న సొమ్మును ప్రజల సంక్షేమానికి ఉపయోగించే విధంగా ఉద్యమిద్దాం అని పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ ఒక శాతం ఉన్న కార్పొరేట్లు, బిలియనీర్ల దగ్గర 46 శాతం దేశ సంపద ఉందని, కార్పొరేట్ సంస్థలకు కేంద్రం రూ.20 లక్షల కోట్ల మేర రుణమాఫీ చేసిందని, 60 శాతంగా ఉన్న సామాన్య ప్రజల దగ్గర కేవలం ఐదు శాతం సంపద మాత్రమే ఉందని, దీంతో దేశంలో ఆర్థిక న్యాయం అర్థరహితంగా మారిందన్నారు. సమాజంలో మహిళలు, మైనారిటీల పట్ల వివక్షత కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక చట్టాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. తొలుత వడ్డే శోభనాద్రీశ్వరరావు రచించిన "దేశం ఎటు పోతుంది... రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు ఏనాటికీ అభివృద్ధి అయ్యేను" అనే పుస్తకాన్ని అవిష్కరించారు. ఏఐకేఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్, సహాయ కార్యదర్శి డి.హరనాథ్, సీఐటీయూ నాయకులు వి.ఉమామహేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్. బాబురావు, చుండూరి రంగారావు, కొల్లా రాజమోహనరావు, వై.వి.రావు, డి.మనోరమ, సి.భాస్కరరావు పాల్గొన్నారు.

జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం

హైదరాబాద్: జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా అధ్వర్యంలో హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా ఐదు రోజులపాటు నిర్వహించనున్న మొదటి జేకేఏ ఇండియా ఇన్విటేషనల్ ఇంటర్నేషనల్ కరాటే టోర్నమెంట్-2025 పోటీలు శనివారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జేకేఏ ప్రధాన కార్యాలయం ఇన్‌స్ట్రక్టర్ 8వ డాన్ ఇమురా షిహాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 18 నుంచి 22 వరకు ఐదు రోజులపాటు జరిగే ఈ పోటీలలో మొదటి మూడు రోజులు జాతీయస్థాయి క్రీడాకారులకు, మిగిలిన రెండు రోజులు అంతర్జాతీయస్థాయి క్రీడాకారులకు పోటీలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ పోటీలలో ఎనిమిది సంవత్సరాల నుండి 72 సంవత్సరాల వయసుగల కరాటే క్రీడాకారులు పాల్గొంటున్నారని, న్యూజిలాండ్, అమెరికా, శ్రీలంక, రష్యాతోపాటు కజకిస్తాన్‌కు చెందిన కరాటే క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. భారతదేశంలో అత్యంత ప్రాచుర్యం పొందిన మార్షల్ ఆర్ట్స్‌లో కరాటే ఒకటని, కరాటే సాధన ఫిట్‌నెస్, బలం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం వంటి ప్రయోజనాలు అందిస్తుందని తెలిపారు. కరాటే సమర్థవంతమైన స్వీయ రక్షణ టెక్నిక్ కావడంతో చాలామంది అమ్మాయిలను కూడా ఆకర్షిస్తుందని చెప్పారు. తమ అసోసియేషన్‌లో కొంతమంది అభ్యాసకులు జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారన్నారు. ఈ పోటీలలో 25 రాష్ట్రాలకు చెందిన యువత పాల్గొనడం కరాటేకు పెరుగుతున్న ప్రజాదరణకు నిదర్శనమని తెలిపారు. జేకేఏ ప్రారంభించి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో పాల్గొనేందుకు ప్రపంచం నలుమూలల నుండి 1200 మంది హాజరు కాగా వారిలో 125 మంది విదేశీయులు, 400 మంది తెలంగాణ రాష్ట్రానికి చెందినవారు ఉన్నారు. ప్రారంభ కార్యక్రమంలో జేకేఏ ప్రధాన కార్యాలయం 7వ డాన్‌లు తానియామా షిహాన్, హిరయామా షిహాన్, ఆనంద్ రత్న షిహాన్, జేకేఏ ఇండియా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్, 4వ డాన్ హీరోస్ సెన్సి పాల్గొన్నారు.

అవన్నీ అసత్య ఆరోపణలు

సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - అమరావతి: తనపై వచ్చిన అసత్య కథనాలు, ఆరోపణలను ఖండిస్తున్నానని సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ అన్నారు. ఇటీవల ఉప సభాపతి రఘురామ కృష్ణరాజు ఆయనపై ఆరోపణలు చేస్తూ ఏసీబీ డీజీకి లేఖ రాశారు. దీనిపై ఎక్స్ వేదికగా పీవీ సునీల్ కుమార్ స్పందించారు. అగ్రిగోల్డ్ బాధితులకు సహాయం అనేది పూర్తిగా హైకోర్టు తీర్పునకు కట్టుబడి, వారు సూచించిన విధి విధానాలను అనుసరించి చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియలో సీఐడీ పాత్ర పరిమితమన్నారు. జిల్లా న్యాయ సహాయ సంస్థ అధ్వర్యంలో, రెవెన్యూ , పోలీసు శాఖల జిల్లా అధికారులు భాగస్వాములుగా ఏర్పడిన కమిటీలు స్క్రూటినీ చేసి ఆమోదించిన వారికి ఫైనాన్స్ శాఖ నేరుగా చెల్లింపులు చేసిందన్నారు. కట్టుకథలు అల్లే వారు నిజానిజాలు తెలుసుకోవాలన్నారు. వార్త కథనాల్లో ప్రస్తావించబడిన కాంట్రాక్టర్ అనే వ్యక్తి తనను ఎప్పుడూ కలవలేదని, కనీసం ఫోన్‌లో కూడా మాట్లాడలేదన్నారు. తనను కలిసినట్లు, కనీసం కాల్ చేసినట్లు ఒక్క ఆధారం చూపినా అతడు చెప్పేది నమ్మవచ్చునని అన్నారు. కాని వక్షంలో తాను తీసుకోబోయే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తనపై అసత్య ఆరోపణలు చేసిన అందరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పీవీ సునీల్ కుమార్ హెచ్చరించారు.

Printed & published by Edupuganti Nageswara Rao on behalf of Visalaandhra Vignana Samithi, Printed at Visalaandhra Press, Chandram Buildings, Machavaram, Vijayawada, Andhra Pradesh. Published at Visalaandhra Vignana Samithi, 33-22-2, Visalaandhra Road, Chuttugunta, Vijayawada - 520004, Andhra Pradesh. EDITOR : R.V. RAMARAO. RNI No.148108 (TEL TEL/2017/75553), Phones : Editorial :2430220, Manager : 2431301, Fax No. 0866 2431780, E-Mail : ap.visalaandhra@gmail.com.